# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,159 | పేజీలు -12 | మంగళవారం - 07 - ఏప్రిల్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## సీఎం విజయన్ ఏమైనా దైవాంశ సంభూతుడా?

### ఆయన పాలనలో అహంకారం కనిపిస్తోంది

- కేరళలో బీజేపీ, వామపక్షాల (ఎల్డీఎఫ్) మధ్య రహస్య అవగాహన ఉంది
- ప్రధాని నరేంద్ర మోదీని విమర్శించినందుకు తనపై కేంద్ర ఏజెన్సీలు చర్యలు తీసుకున్నాయి
- సీఎం విజయన్‌ను గానీ, ఆయన కుటుంబాన్ని గానీ ఎందుకు ప్రశ్నించడం లేదు



ఢిల్లీ: కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. విజయన్ ఏమీ దైవాంశ సంభూతుడు కాదని, ఆయన పాలనలో అహంకారం కనిపిస్తోందని అన్నారు. త్రిసూర్‌లో జరిగిన ఎన్నికల మిగతా.. 2లో

# త్వరలోనే ఆదిలాబాద్‌కు విమానాశ్రయం

### వీలైతే జూన్ 2వ తేదీన దీనికి శిలాఫలకం వేస్తాం

- ★ వేలాది ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పారిశ్రామికవాడను ఇక్కడ ఏర్పాటు చేయబోతున్నాం
- ★ 'ప్రజాపాలన'లో ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కూడా వేదికలపై మాట్లాడే అవకాశం కల్పిస్తున్నాం
- ★ ఇక్కడి ప్రజలు ఇచ్చిన ధైర్యంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది
- ★ ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిపై ఆయన వరాల జల్లు



హైదరాబాద్: ఎన్నికలకు ముందు పీపుల్స్ మార్చ్ పేరుతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర పిప్రి నుంచే మొదలయిందని... ఇక్కడి ప్రజలు ఇచ్చిన ధైర్యంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాదయాత్రకు మూడేళ్లు పూర్తయిన మిగతా.. 2లో



## జలవనరుల సంరక్షణకు ఏపీ ప్రభుత్వం 100 రోజుల యాక్షన్ ప్లాన్

- నేటి నుంచి జులై 14వ తేదీ వరకు జలవనరుల సంరక్షణ చర్యలు
- నీటి భద్రతలో ప్రజలు, రైతులను భాగస్వాములను చేసేలా రూపకల్పన చేయనున్నారు
- జల సంరక్షణకు 60 వేలమంది సాగునీటి సంఘాల సభ్యుల ద్వారా చర్యలు
- భూగర్భ జలమట్టాలను పెంచేందుకు మిషన్ మోడ్‌లో ప్రభుత్వం ముందుకు సాగుతోంది
- వేసవిలో 6 మీటర్లు, వర్షాకాలం తర్వాత 3 మీటర్ల మేర భూగర్భ జలాలు ఉండేలా కార్యాచరణ



## బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం ప్రధాని మోదీ నాయకత్వాన్ని కొనియాడిన చంద్రబాబు!

- జాతీయవాదం, సమగ్ర అభివృద్ధి పట్ల బీజేపీకి ఉన్న నిబద్ధతను ఆయన కొనియాడారు
- బీజేపీ నేతలు, కార్యకర్తలు, మద్దతుదారులందరికీ చంద్రబాబు శుభాకాంక్షలు
- భారతీయ సంస్కృతిని, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడంలో, సేవారంగంలో బీజేపీ నిరంతరం కృషి చేస్తోంది
- బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ సారథ్యంలో పార్టీ మరిన్ని విజయాలు సాధించాలి

## ప్రతిపక్షం పాకిస్థాన్‌తో సంబంధాలు నెరపుతోంది

### భారత ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు

ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా కాంగ్రెస్ పాకిస్థాన్ పాటనే పాడింది

పాక్ సోషల్ మీడియా సమాచారంతోనే కాంగ్రెస్ నేతల ప్రెస్‌మీట్లు: ప్రధాని మోదీ, అసోం సీఎం హిమంత



దేశ భద్రతపై ప్రతిపక్షం వ్యవహరిస్తున్న తీరుకు ఇప్పటికే పలుమార్లు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది

ఢిల్లీ: కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాకిస్థాన్ సోషల్ మీడియా సమాచారం ఆధారంగా ప్రెస్ కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ భారత ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మిగతా.. 2లో

## ఇరాన్‌తో యుద్ధం.. ఆ దేశంలోని కుర్దులు మోసం చేశారంటూ ట్రంప్ ఆగ్రహం



ఇరాన్‌లో నిరసనకారులకు చేరవేసేందుకు తాము రహస్యంగా ఆయుధాలు పంపిస్తే, అవి వారికి చేరలేదు

గత ఏడాది డిసెంబర్‌లో ఇరాన్‌లో ఆందోళనలు చెలరేగిన విషయం తెలిసిందే

# టెహ్రాన్‌పై భీకర దాడులు.. 13 మంది మృతి!

- టెహ్రాన్‌లోని కీలక ప్రభుత్వ భవనాలు, మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని ఈ వైమానిక దాడులు
- ప్రఖ్యాత షరీఫ్ యూనివర్సిటీ భవనంతో పాటు సమీపంలోని గ్యాస్ పైప్‌లైన్ కూడా ధ్వంసమైంది
- యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో దేశంలోని విద్యా సంస్థలన్నీ ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించాలని ఇరాన్ ప్రభుత్వం ఆదేశాలు జారీ
- హార్మూజ్ జలసంధిని తెరవకపోతే ఇరాన్‌లోని విద్యుత్ ప్లాంట్లు, వంతెనలను నామరూపాల్లేకుండా చేస్తామని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక



ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరుకున్నాయి. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా క్షిపణుల దాడులకు పాల్పడ్డాయి. సోమవారం తెల్లవారుజామున జరిగిన ఈ దాడుల్లో 13 మంది మరణించగా, మిగతా.. 2లో

## ఇరాన్‌కు మరో భారీ ఎదురుదెబ్బ... ఐఆర్‌జీసీ ఇంటెలిజెన్స్ చీఫ్ మజీద్ ఖదేమీ మృతి



- ఈ ఘటనపై ఐఆర్‌జీసీ ఒక ప్రకటన విడుదల
- ఇది నేరపూరిత ఉగ్రవాద దాడి అని, ఈ దాడిలో ఖదేమీ 'షహీద్' (అమరుడు) అయ్యారు
- దాడి ఎక్కడ జరిగిందనే ప్రదేశాన్ని మాత్రం ఐఆర్‌జీసీ వెల్లడించలేదు



## ప్రభుత్వాలు రైతుల కోసం పనిచేయాలి తప్ప దళారుల కోసం కాదు

- ఆర్ఎస్ హయాంలో మార్కెట్ భూసేకరణలో భాగంగా రూ.10 కోట్లు రైతులకు ఇప్పించాం
- సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం
- హైదరాబాద్ శివారులోని కోహెడ పండ్ల మార్కెట్ భూములపై ముఖ్యమంత్రి కన్నుపడింది
- ఎక్కడైనా భూములు కనిపిస్తే చాలు వాటిని అమ్మివేయడమే పనిగా పెట్టుకున్నారు



## బాసరకు మహర్దశ...

- రూ.225 కోట్లతో జ్ఞాన సరస్వతి ఆలయ పునరుద్ధరణ
- బృహత్తర ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ
- శృంగేరి పీఠం మార్గదర్శకత్వంలో పనులు
- మూడు రెట్లు పెరగనున్న ఆలయ విస్తీర్ణం
- శిలామయంగా... సకల సౌకర్యాలతో...
- పుష్కరాల నాటికి భక్తులకు సౌకర్యాలు

# రాయలసీమను ప్రపంచ హార్టికల్చర్ హబ్ చేస్తాం

### 'మావిగన్' అనడం ఆయన పిచ్చికి నిదర్శనం

- నదుల అనుసంధానంతో కరవుకు చెక్
- యాడికి సభలో సీఎం చంద్రబాబు
- ఒకే రాజధాని అమరావతి.. మూడు ముక్కలాట వద్దు
- అధికారుల పనితీరుపై సీఎం సమీక్ష.. అక్కడికక్కడే క్లాస్
- జల భద్రతే లక్ష్యం.. భూగర్భ జలాలే సంపద
- అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం



యాడికి : దశాబ్దాలుగా కరవుతో అల్లాడుతున్న అనంతపురం జిల్లాలో శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నీటి భద్రత కల్పించడం ద్వారా రాయలసీమ రూపురేఖలు మార్చడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన ప్రకటించారు. సోమవారం అనంతపురం జిల్లా యాడికిలో నిర్వహించిన మిగతా.. 2లో

## క్రూడాయిల్ ధరలను భారీగా పెంచిన సౌదీ అరేబియా




- పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో, చమురు ధరలకు రెక్కలు
- మే నెలకు గాను బెంచ్ మార్క్ ధర కంటే 19.50 డాలర్ల అధిక ధరకు ఆసియా రిఫైనరీలకు విక్రయిస్తోంది

# క్రూడాయిల్ ధరలను భారీగా పెంచిన సౌదీ అరేబియా

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో, చమురు ధరలకు రెక్కలు వస్తున్నాయి. తాజాగా సౌదీ అరేబియా క్రూడాయిల్ ధరలను పెంచింది. మే నెలకు గాను బెంచ్ మార్క్ ధర కంటే 19.50 డాలర్ల అధిక ధరకు ఆసియా రిఫైనరీలకు విక్రయిస్తోంది. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం నేపథ్యంలో హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. దీనితో అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు 50 శాతం కంటే ఎక్కువగా పెరిగాయి. పరిణామాలను ఎప్పటికప్పుడు గమనిస్తున్న సౌదీ అరేబియా, ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులు కొనసాగే అవకాశాలు ఉండటంతో క్రూడ్ ధరలను పెంచింది. ఆసియా కొనుగోలుదారులకు సౌదీ ఆరామ్‌కో అధిక ధరకు విక్రయిస్తోందని బ్లూమ్‌బర్గ్ వార్తా కథనం పేర్కొంది. మే నెలలో చమురు ఉత్పత్తి కోటాను రోజుకు 2,06,000 బ్యారెళ్ల మేర పెంచడానికి చమురు ఎగుమతి దేశాల సమాఖ్య ఒపెక్-ప్లస్ దేశాలు అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత యుద్ధ పరిస్థితుల్లో ఒపెక్ కీలక సభ్య దేశాలు చమురు ఉత్పత్తిని పెంచే పరిస్థితుల్లో లేవు. ఒపెక్ సభ్యదేశాలైన సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, ఇరాక్ నుంచి చమురు ఎగుమతులు నిలిచిపోయాయి. క్షిపణి, డ్రోన్ దాడుల వల్ల గల్ఫ్ ప్రాంతాల్లో కూడా మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

# ఇరాన్‌కు మరో భారీ ఎదురుదెబ్బ... ఐఆర్‌జీసీ ఇంటెలిజెన్స్ చీఫ్ మజీద్ ఖదేమీ మృతి

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఇరాన్‌కు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా, ఇజ్రాయెల్ దళాలు సంయుక్తంగా జరిపిన వైమానిక దాడిలో ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ఇంటెలిజెన్స్ చీఫ్, మేజర్ జనరల్ సయ్యద్ మజీద్ ఖదేమీ మరణించారు. ఈ దాడి జరిగినట్లు ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ ఘటనపై ఐఆర్‌జీసీ ఒక ప్రకటన విడుదల చేసింది. ఇది నేరపూరిత ఉగ్రవాద దాడి అని, ఈ దాడిలో ఖదేమీ 'షహీద్' (అమరుడు) అయ్యారని పేర్కొంది. అయితే, దాడి ఎక్కడ జరిగిందనే ప్రదేశాన్ని మాత్రం ఐఆర్‌జీసీ వెల్లడించలేదు. ఇరాన్ భద్రతా వ్యవస్థలో అత్యంత శక్తివంతమైన నిఘా విభాగానికి ఖదేమీ నాయకత్వం వహిస్తున్నారు. ఫిబ్రవరి 28 నుంచి ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్న విషయం తెలిసిందే. అప్పటి నుంచి జరుగుతున్న దాడుల్లో ఇరాన్ అనేక మంది ఉన్నతాధికారులను కోల్పోయింది. గత నెలలోనే ఇరాన్ సెక్యూరిటీ చీఫ్ అలీ లారిజానీ, ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మాయిల్ ఖతీబ్‌లను ఇజ్రాయెల్ దళాలు హతమార్చాయి. అంతకుముందు ఐఆర్‌జీసీ చీఫ్ మహమ్మద్ పక్‌పూర్, బసీజ్ ఫోర్స్ చీఫ్ ఘోలామ్‌రెజా సొలైమానీ వంటి కీలక నేతలు కూడా ఈ దాడుల్లో మరణించారు. ఫిబ్రవరి 28న జరిగిన తొలి దాడిలోనే ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీ మరణించడం తెలిసిందే. ప్రస్తుతం ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీ కొత్త సుప్రీం లీడర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన్ను కూడా లక్ష్యంగా చేసుకుంటామని అమెరికా, ఇజ్రాయెల్ హెచ్చరించింది.

# ఇరాన్‌తో యుద్ధం.. ఆ దేశంలోని కుర్దులు మోసం చేశారంటూ ట్రంప్ ఆగ్రహం

అమెరికా: ఇరాన్‌లోని కుర్దులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్‌లో నిరసనకారులకు చేరవేసేందుకు తాము రహస్యంగా ఆయుధాలు పంపిస్తే, అవి వారికి చేరలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన తన ట్రూత్ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్‌లో నిరసనకారులకు ఆయుధాలు చేరవేయాలనే ఉద్దేశంతో కుర్దుల ద్వారా వాటిని పంపించామని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున తుపాకులు పంపించినట్లు తెలిపారు. కానీ ఈ ఆయుధాలు నిరసనకారులకు చేరలేదని అనుకుంటున్నానని, వాటిని కుర్దులు తమ వద్దనే ఉంచుకున్నట్లుగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. గత ఏడాది డిసెంబర్‌లో ఇరాన్‌లో ఆందోళనలు చెలరేగిన విషయం తెలిసిందే. ఇక్కడి ప్రభుత్వాన్ని పడగొట్టాలనే ఉద్దేశంతో అమెరికా ఆయుధాలను పంపించే ప్రయత్నం చేసింది. ఇరాన్ ఇస్లామిక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న కుర్దుల ద్వారా నిరసనకారులకు ఆయుధాలను చేరవేయాలనుకుంది. కానీ ఈ ఆయుధాలు నిరసనకారులకు చేరకుండా కుర్దులు తమ వద్దనే ఉంచుకున్నారని తాజాగా ట్రంప్ ఆరోపించడం గమనార్హం.

# బాసరకు మహర్దశ...

●రూ.225 కోట్లతో జ్ఞాన సరస్వతి ఆలయ పునరుద్ధరణ

హైదరాబాద్ : దక్షిణ భారతదేశంలో ఏకైక జ్ఞాన సరస్వతి ఆలయంగా ప్రసిద్ధి చెందిన బాసర క్షేత్రం కొత్త శోభను సంతరించుకోనుంది. వేల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ పుణ్యక్షేత్రం పునఃనిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ.225 కోట్లు కేటాయించింది. ఈ బృహత్తర ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నాడు భూమి పూజ చేసి పనులను లాంఛనంగా ప్రారంభించనున్నారు. శృంగేరి పీఠాధిపతుల మార్గదర్శకత్వంలో, ఆగమశాస్త్ర నియమాలకు అనుగుణంగా ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టనున్నారు.

శృంగేరి పీఠం మార్గదర్శకత్వంలో పనులు

వేదవ్యాస మహర్షి స్వయంగా ఇసుకతో సరస్వతి, లక్ష్మి, కాళి అమ్మవార్ల మూర్తులను ప్రతిష్ఠించారని స్థలపురాణం చెబుతోంది. ఇంతటి ప్రాశస్త్యం ఉన్న ఆలయ అభివృద్ధి పనులను అత్యంత శ్రద్ధతో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. పునఃనిర్మాణ మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు ముందు అధికారులు శృంగేరి వెళ్లి పీఠాధిపతుల ఆశీస్సులు, అనుమతులు తీసుకున్నారు. గర్భాలయం, రాజగోపురం, మాడ వీధులు, కోనేరు వంటి నిర్మాణాలపై వారి సూచనలను స్వీకరించి, వాటికి అనుగుణంగా ప్రణాళికను ఖరారు చేశారు. సంప్రదాయాలకు, భక్తుల విశ్వాసాలకు ఎలాంటి భంగం కలగకుండా పనులు జరగాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

మూడు రెట్లు పెరగనున్న ఆలయ విస్తీర్ణం

ఏటా లక్షలాది మంది చిన్నారులకు అక్షరాభ్యాసం జరిగే ఈ క్షేత్రానికి భక్తుల రద్దీ పెరుగుతోంది. ప్రస్తుత ఆలయం ఇరుకుగా ఉండటంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆలయాన్ని భారీగా విస్తరించనున్నారు. ప్రస్తుతం 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆలయ ప్రాంగణాన్ని ఏకంగా 62 వేల చదరపు అడుగులకు పెంచనున్నారు. అంటే ఆలయం మూడు రెట్లు విశాలం కానుంది. ఇందులో భాగంగా 2 వేల చదరపు అడుగుల గర్భాలయం, అర్ధమండపాన్ని 5 వేల చదరపు అడుగులకు విస్తరిస్తారు.

శిలామయంగా... సకల సౌకర్యాలతో... పునఃనిర్మాణంలో భాగంగా ఆలయంలోని ప్రతి నిర్మాణం శాశ్వతంగా ఉండేలా శిలలతో చేపట్టనున్నారు. ఉత్తర దిక్కున 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అంతస్తుల గోపురాలు నిర్మిస్తారు. ఆలయం చుట్టూ 33 అడుగుల వెడల్పుతో మాడ వీధులు ఏర్పాటు చేస్తారు. ఈశాన్య దిక్కున పవిత్ర కోనేరు, తూర్పున ఆధ్యాత్మిక శోభతో తోరణాలు నిర్మిస్తారు. దాదాపు 6 వేల మంది భక్తులు వేచి ఉండేలా 70 వేల చదరపు అడుగులలో క్యూ కాంప్లెక్సులు, 200 మంది ఏకకాలంలో ధ్యానం చేసుకునేందుకు ధ్యాన మందిరం, విశాలమైన వంట, భోజనశాలలు, ప్రసాద వితరణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.

పుష్కరాల నాటికి భక్తులకు సౌకర్యాలు.. వచ్చే ఏడాది జూన్‌లో గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. ఆ సమయంలో లక్షలాది మంది భక్తులు పుణ్యస్నానాల కోసం బాసరకు తరలివస్తారు. వారిని దృష్టిలో ఉంచుకొని ఈ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. భక్తుల సౌకర్యార్థం దేవాలయం నుంచి మరోవైపు వెళ్లేందుకు అండర్‌పాస్, సోలార్ రూఫ్‌టాప్‌తో కూడిన వాహనాల పార్కింగ్, ఆలయ ప్రాంగణంలో పుష్పవనం, హెల్త్ సెంటర్ వంటివి కూడా ఈ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ఉన్నాయి. ఈ పనులతో బాసర క్షేత్రం దేశంలోనే ఒక అద్భుతమైన పుణ్యక్షేత్రంగా రూపుదిద్దుకోనుంది.

# జలవనరుల సంరక్షణకు ఏపీ ప్రభుత్వం 100 రోజుల యాక్షన్ ప్లాన్

అమరావతి: జలవనరుల సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను యాడికి నుంచి ప్రారంభించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెల్లడించారు. అనంతపురం జిల్లా, తాడిపత్రి నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటిస్తున్నారు. 'నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రైతులు, సాగునీటి సంఘాలతో సమావేశమవుతారు. నేటి నుంచి జులై 14వ తేదీ వరకు జలవనరుల సంరక్షణ చర్యలు ప్రభుత్వం చేపట్టనుంది. నీటి భద్రతలో ప్రజలు, రైతులను భాగస్వాములను చేసేలా రూపకల్పన చేయనున్నారు. జల సంరక్షణకు 60 వేలమంది సాగునీటి సంఘాల సభ్యుల ద్వారా చర్యలు చేపట్టనున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే అన్నమయ్య జిల్లాలో ప్రభుత్వం ఉత్తమ ఫలితాలను రాబట్టింది. భూగర్భ జలమట్టాలను పెంచేందుకు మిషన్ మోడ్‌లో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. వేసవిలో 6 మీటర్లు, వర్షాకాలం తర్వాత 3 మీటర్ల మేర భూగర్భ జలాలు ఉండేలా కార్యాచరణ చేపట్టారు. సమగ్ర నీటి వినియోగంతో పాటు వీలైనంత ఎక్కువ వర్షపు నీటిని ఒడిసిపట్టేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. భవిష్యత్తులో నీటి అవసరాలు పెరగనున్న నేపథ్యంలో ముందుగానే ప్రభుత్వం సిద్ధమవుతోంది. నీటి వనరులను రియల్ టైమ్‌లో మానిటరింగ్ చేసేందుకు ఇప్పటికే అవేర్ 2.0ను ప్రభుత్వం తీసుకువచ్చింది.

# బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం

## ప్రధాని మోదీ నాయకత్వాన్ని కొనియాడిన చంద్రబాబు!

అమరావతి: భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయవాదం, సమగ్ర అభివృద్ధి పట్ల బీజేపీకి ఉన్న నిబద్ధతను ఆయన కొనియాడారు. బీజేపీ నేతలు, కార్యకర్తలు, మద్దతుదారులందరికీ చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతిని, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడంలో, సేవారంగంలో బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. పార్టీ వ్యవస్థాపక నేతల నుంచి అందరి కృషిని గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో నిర్ణయాత్మక పాలన, స్పష్టమైన అభివృద్ధి లక్ష్యంతో దేశాన్ని బీజేపీ మరింత బలోపేతం చేసిందని కొనియాడారు. బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ సారథ్యంలో పార్టీ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం కొత్త ఉత్సాహంతో, వేగంతో ప్రజలకు సేవలు అందిస్తోందని చంద్రబాబు తెలిపారు. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తికి ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. దేశసేవలో అంకితభావంతో పనిచేస్తూ, 'వికసిత్ భారత్' వైపు సాగుతున్న మన ప్రయాణాన్ని బీజేపీ మరింత బలోపేతం చేయాలని ఆశిస్తున్నట్లు చంద్రబాబు తన సందేశంలో పేర్కొన్నారు.

# రాయలసీమను ప్రపంచ హార్టికల్చర్ హబ్ చేస్తాం

మొదటి పేజి తరువాయి



'నీటి భద్రత-రైతు సంఘాల బాధ్యత' కార్యాచరణ ప్రారంభ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంద రోజుల ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన చంద్రబాబు, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు తన వద్ద స్పష్టమైన ప్రణాళిక ఉందని, దానిని సమష్టిగా సాధిద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఒకే రాజధాని అమరావతి.. మూడు ముక్కలాట వద్దు

రాష్ట్రానికి ఒకే రాజధాని ఉంటుందని, అదే అమరావతి అని చంద్రబాబు మరోసారి పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వ మూడు రాజధానుల విధానాన్ని 'మూడు ముక్కలాట'గా అభివర్ణించారు. "గతంలో మీ రాజధాని ఏదని బయట అడిగితే చెప్పలేక నామోషీ పడే పరిస్థితి ఉండేది. ఇప్పుడు గర్వంగా నా రాజధాని అమరావతి అని చెప్పుకునే ధైర్యం వచ్చింది" అని అన్నారు. దేవతల రాజధాని అయిన అమరావతి పేరు పలకడానికి కూడా ఇష్టం లేని వాళ్లు రాష్ట్రాన్ని నాశనం చేశారని, ప్రత్యర్థి పార్టీ నేత అమరావతిని 'మావిగన్' అనడం ఆయన పిచ్చికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇలాంటి రాజకీయాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

అధికారుల పనితీరుపై సీఎం సమీక్ష.. అక్కడికక్కడే క్లాస్

ఈ సభలో చంద్రబాబు తనదైన శైలిలో రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్) ద్వారా సేకరించిన ప్రజాభిప్రాయం ఆధారంగా వివిధ ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షించారు. తాడిపత్రి నియోజకవర్గంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (76 శాతం), హౌసింగ్ (72 శాతం) వంటి శాఖలు ఉత్తమ పనితీరు కనబరచాయని అభినందించారు. అదే సమయంలో, జిల్లా స్థాయిలో పనితీరు బాగాలేని అధికారులను వేదికపైనే నిలదీశారు. ముఖ్యంగా పంచాయతీ రాజ్, కాలేజీ ఎడ్యుకేషన్, రోడ్లు, విద్యుత్, వ్యవసాయం వంటి శాఖల్లో జిల్లా స్థాయి రేటింగ్స్ తక్కువగా ఉండటంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. డీపీఓ, ఆర్‌అండ్‌బీ, ఎలక్ట్రికల్ అధికారులను పిలిచి పనితీరు మెరుగుపరచుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. "నేను గౌరవంగా మాట్లాడుతున్నా, మరోసారి రివ్యూకి వచ్చినప్పుడు గట్టిగా మాట్లాడతా, పనితీరు మెరుగుపడాలి" అని స్పష్టం చేశారు. ఉచిత ఇసుక విధానంలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఉద్యోగం ఊడుతుందని మైనింగ్ అధికారులను హెచ్చరించారు.

జల భద్రతే లక్ష్యం.. భూగర్భ జలాలే సంపద

నీటి విలువ తనకు పూర్తిగా తెలుసని, నీటి భద్రత కోసం మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్నానని చంద్రబాబు గుర్తుచేశారు. "పరిగెత్తే నీటిని నడిపించాలి, నడిచే నీటిని నిలబెట్టాలి, నిలబడిన నీటిని భూగర్భ జలాలుగా మార్చాలి, భూమిని ఒక జలాశయంగా చేసుకోవాలి" అనే తన నినాదాన్ని పునరుద్ఘాటించారు. గతంలో టీడీపీ ప్రభుత్వం నీరు-చెట్టు, పంట కుంటలు, ఇంకుడు గుంతలు, సూక్ష్మ సేద్యం, రైన్ గన్లు వంటి అనేక కార్యక్రమాల ద్వారా భూగర్భ జలాలను పెంచిందని వివరించారు. కేవలం గత 21 నెలల్లోనే రాష్ట్రంలో భూగర్భ జలమట్టం 1.92 మీటర్లు పెరిగిందని, ఒక్క అనంతపురం జిల్లాలోనే 2.1 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయని గణాంకాలతో సహా వివరించారు. అన్నమయ్య జిల్లాలో 'జలసిరి' కార్యక్రమం కింద ఒకే ఏడాదిలో 8 మీటర్ల భూగర్భ జలాలు పెంచిన విజయాన్ని ఉదాహరణగా చూపారు. వర్షాకాలం ముగిసేసరికి రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ జలమట్టాన్ని 3 మీటర్ల లోపునకు తీసుకురాగలిగితే, కరవు అనే మాటే ఉండదని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

రాయలసీమను ప్రపంచ హార్టికల్చర్ హబ్ చేస్తాం

రాయలసీమను రత్నాల సీమగా మార్చడంలో భాగంగా ఈ ప్రాంతాన్ని ప్రపంచస్థాయి హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే బృహత్ ప్రణాళికను చంద్రబాబు ఆవిష్కరించారు. రాబోయే ఆరేడు సంవత్సరాల్లో రూ.30 వేల కోట్ల ప్రభుత్వ పెట్టుబడి, రూ.70 వేల కోట్ల ప్రైవేట్ పెట్టుబడులతో మొత్తం లక్ష కోట్ల రూపాయలతో ఈ ప్రాజెక్టును అమలు చేస్తామని ప్రకటించారు. దీని ద్వారా ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచి, ఉత్పత్తిని రెట్టింపు చేయడమే లక్ష్యమని తెలిపారు. "దేశంలో పండ్లు, కూరగాయల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్ స్థానంలో ఉంటే, దానికి చిరునామా రాయలసీమ" అని ఆయన గర్వంగా ప్రకటించారు. మైక్రో ఇరిగేషన్‌కు 90 శాతం సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహించడం వల్లే ఇది సాధ్యమైందని గుర్తుచేశారు.

నదుల అనుసంధానంతో కరవుకు చెక్

రాష్ట్రంలోని నదుల అనుసంధానం తన జీవితాశయమని చంద్రబాబు పేర్కొన్నారు. "శ్రీకాకుళంలో కురిసిన వర్షపు నీరు అనంతపురానికి రావాలి" అనే తన స్వప్నాన్ని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును 2027 గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ఈ వేదికగా హామీ ఇచ్చారు. పోలవరం పూర్తయితే గోదావరి నీళ్లు గ్రావిటీ ద్వారా కృష్ణా డెల్టాకు చేరతాయని, తద్వారా ఆదా అయిన శ్రీశైలం నీటిని పూర్తిగా రాయలసీమకు తరలించి ప్రతి ఎకరాకు సాగునీరు అందించవచ్చని వివరించారు. గోదావరి నుంచి నాగార్జున సాగర్, అక్కడి నుంచి నల్లమల సాగర్ ద్వారా శ్రీశైలానికి నీటిని తీసుకొచ్చి సీమ కరవును శాశ్వతంగా తీర్చే ప్రణాళికను వెల్లడించారు. వంశధార-నాగావళి, వెలిగొండ, చింతలపూడి వంటి పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు.

అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, సూపర్ సిక్స్ పథకాలను సమయానికి అందిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, మహిళల జోలికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా, తెలుగుజాతిని ప్రపంచంలో నంబర్ వన్‌గా నిలబెట్టడమే తన లక్ష్యమని ప్రకటించారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా మూడు ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమష్టిగా పనిచేసి సుపరిపాలన అందించి రాష్ట్ర భవిష్యత్తును బంగారుమయం చేద్దామని కోరారు.

# త్వరలోనే ఆదిలాబాద్‌కు విమానాశ్రయం

మొదటి పేజి తరువాయి

పాదయాత్రకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా పిప్రిలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిపై ఆయన వరాల జల్లు కురిపించారు. గత ప్రభుత్వంలో ప్రతిపక్షాలను నిర్బంధించే సంస్కృతి ఉండేదని, కానీ తమ 'ప్రజాపాలన'లో ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కూడా వేదికలపై మాట్లాడే అవకాశం కల్పిస్తున్నామని సీఎం తెలిపారు. పార్టీలకు అతీతంగా, తమ ఎమ్మెల్యేలు లేని నియోజకవర్గాల్లో కూడా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. త్వరలోనే ఆదిలాబాద్‌కు విమానాశ్రయం రాబోతోందని, వీలైతే జూన్ 2వ తేదీన దీనికి శిలాఫలకం వేస్తామని ప్రకటించారు. వేలాది ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పారిశ్రామికవాడను ఇక్కడ ఏర్పాటు చేయబోతున్నామని, దీని ద్వారా స్థానిక యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. తమ్మిడిహెట్టి నుంచి ప్రాణహిత ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తామని, ఇందుకు సంబంధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వేలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో త్వరలోనే యూనివర్సిటీని నిర్మిస్తామని, అలాగే బాసర క్షేత్రాన్ని దేశంలోనే గొప్పగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం ఇప్పటివరకు రూ. 10 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు పథకం వేగంగా కొనసాగుతోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2027 మార్చి వరకు జిల్లాల సరిహద్దు మార్పులకు అవకాశం లేదని, ఆ తర్వాత జ్యుడీషియల్ కమిషన్ వేసి బోథ్ రెవెన్యూ డివిజన్ వంటి డిమాండ్లను పరిష్కరిస్తామని చెప్పారు.

# ప్రభుత్వాలు రైతుల కోసం పనిచేయాలి తప్ప దళారుల కోసం కాదు

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ శివారులోని కోహెడ పండ్ల మార్కెట్ భూములపై ముఖ్యమంత్రి కన్నుపడిందని ఆరోపించారు. ఎక్కడైనా భూములు కనిపిస్తే చాలు వాటిని అమ్మివేయడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాలోని కోహెడ పండ్ల మార్కెట్ స్థలాన్ని సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వాలు రైతుల కోసం పనిచేయాలి తప్ప దళారుల కోసం కాదని అన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో మార్కెట్ భూసేకరణలో భాగంగా రూ.10 కోట్లు రైతులకు ఇప్పించామని, కోహెడలో ప్రపంచ అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ కట్టాలని భావించామని తెలిపారు. వెయ్యి కోట్ల రూపాయలతో డీపీఆర్ తయారు చేశామని, వందేళ్లను దృష్టిలో పెట్టుకుని మార్కెట్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు.

# ప్రతిపక్షం పాకిస్థాన్‌తో సంబంధాలు నెరపుతోంది

మొదటి పేజి తరువాయి

ప్రధాని నరేంద్రమోదీ ఆరోపించారు. ప్రతిపక్షం పాకిస్థాన్‌తో సంబంధాలు నెరపుతోందని ఆరోపించారు. అసోంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, దేశ భద్రతపై ప్రతిపక్షం వ్యవహరిస్తున్న తీరుకు ఇప్పటికే పలుమార్లు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా కాంగ్రెస్ పాకిస్థాన్ పాటనే పాడిందని మండిపడ్డారు. ఈ సంబంధం ఎప్పటి నుంచో సాగుతోందని అన్నారు. జాతీయ భద్రతకు ఇది పెను ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఇటీవల రెండు ప్రెస్ కాన్ఫరెన్స్‌లు నిర్వహించారని, ఇందుకు సంబంధించిన సమాచారాన్ని వారు పాకిస్థాన్ సామాజిక మాధ్యమాల నుంచి తీసుకున్నట్లు గుర్తించామని ఆరోపించారు. నిన్న పవన్ ఖేరా, గౌరవ్ గొగోయ్ ఢిల్లీలో, గౌహతిలో రెండు మీడియా సమావేశాలు నిర్వహించారని తెలిపారు. ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ సందర్భంగా వారు మాట్లాడిన సమాచారం పాక్ సోషల్ మీడియా నుంచి తీసుకున్నదేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసోంలో ఎన్నికలను ప్రభావితం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు పడుతున్న సమయంలో పాకిస్థాన్ ఛానల్ 11 టాక్ షోలు నిర్వహించిందని, ఇలా ఇంతకుముందు ఎప్పుడూ జరగలేదని తెలిపారు. ఈ ప్రతి టాక్ షోలోనూ కాంగ్రెస్ గెలవాలని పాకిస్థాన్ మీడియా కోరుకుందని వెల్లడించారు.

కాంగ్రెస్ ఆరోపణలపై ముఖ్యమంత్రి ఆగ్రహం

హిమంత బిశ్వశర్మ భార్యకు మూడు దేశాల పాస్‌పోర్టులు ఉన్నాయని, దీనితో పాటు ఆమె ఆస్తులను అఫిడవిట్‌లో పేర్కొనలేదని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఈ ఆరోపణలపై హిమంత బిశ్వ శర్మ తీవ్రంగా స్పందించారు. సాక్ష్యం లేకుండా తప్పుడు ఆరోపణలు చేసినందుకు కేసు నమోదు చేయవచ్చని అన్నారు. ఎన్నికల సమయంలో కావాలని ఇలాంటి ఆరోపణలు చేశారని మండిపడ్డారు. ఇందుకు కాంగ్రెస్ శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు. తనపై చేసిన ఆరోపణలకు గాను తన భార్య కేసు పెట్టినట్లు హిమంత బిశ్వశర్మ తెలిపారు. పోలీసులు చట్టప్రకారం చర్యలు తీసుకుంటారని అన్నారు.

# సీఎం విజయన్ ఏమైనా దైవాంశ సంభూతుడా?

త్రిస్సూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన రాహుల్.. కేరళలో బీజేపీ, వామపక్షాల (ఎల్డీఎఫ్) మధ్య రహస్య అవగాహన ఉందని సంచలన ఆరోపణలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీని విమర్శించినందుకు తనపై కేంద్ర ఏజెన్సీలు చర్యలు తీసుకున్నాయని, కానీ సీఎం విజయన్‌ను గానీ, ఆయన కుటుంబాన్ని గానీ ఎందుకు ప్రశ్నించడం లేదని రాహుల్ నిలదీశారు. ఈ పరిణామం బీజేపీ, లెఫ్ట్ నేతల మధ్య ఉన్న రాజకీయ ఒప్పందాన్ని బలపరుస్తోందని పేర్కొన్నారు. కేరళ పర్యటనల్లో ప్రధాని మోదీ మతపరమైన అంశాలు మాట్లాడతారని, కానీ శబరిమల స్మగ్లింగ్ వ్యవహారంపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆయన ప్రశ్నించారు. వామపక్షాలకు సహాయం చేసేందుకే మోదీ ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా కేవలం విజయన్ ఫొటోలతో ఉన్న పోస్టర్లను ప్రస్తావిస్తూ, పాలన అంతా ఒక్కరే చేస్తున్నారనే అభిప్రాయాన్ని కల్పించడం రాజకీయ అహంకారమని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ తరహా ఏకవ్యక్తి నాయకత్వం ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, అసోం సీఎం హిమంత బిశ్వ శర్మల పాలనలో కనిపిస్తుందని అన్నారు. కేరళలో పాలన సాగించేందుకు విజయన్ ఒక్కరే సమర్థుడని ప్రచారం చేసుకోవడం ప్రజలను అవమానించడమేనని రాహుల్ అన్నారు. వినయం, ప్రజల సానుభూతి ఉన్న ఎందరో నాయకులు రాష్ట్రంలో ఉన్నారని, ప్రజాస్వామ్య నాయకత్వానికి అణకువ అవసరమని హితవు పలికారు. కేరళలో అసలైన పోరాటం యూడీఎఫ్‌కు, బీజేపీ-ఎల్‌డీఎఫ్ కూటమికి మధ్యేనని ఆయన స్పష్టం చేశారు.

# టెహ్రాన్‌పై భీకర దాడులు.. 13 మంది మృతి!

మొదటి పేజి తరువాయి

పలువురు తీవ్రంగా గాయపడ్డారు. తమ సైనిక స్థావరాలపై ఇరాన్ చేసిన దాడికి ప్రతీకారంగానే అమెరికా ఈ చర్యకు దిగినట్లు తెలుస్తోంది. టెహ్రాన్‌లోని కీలక ప్రభుత్వ భవనాలు, మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని ఈ వైమానిక దాడులు జరిగాయి. ఈ ఘటనలో ప్రఖ్యాత షరీఫ్ యూనివర్సిటీ భవనంతో పాటు సమీపంలోని గ్యాస్ పైప్‌లైన్ కూడా ధ్వంసమైంది. దాడుల సమయంలో యూనివర్సిటీలో విద్యార్థులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో దేశంలోని విద్యా సంస్థలన్నీ ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించాలని ఇరాన్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. హార్మూజ్ జలసంధిని తెరవకపోతే ఇరాన్‌లోని విద్యుత్ ప్లాంట్లు, వంతెనలను నామరూపాల్లేకుండా చేస్తామని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. 'నరకం అంటే ఏంటో చూపిస్తాం' అని ఆయన వ్యాఖ్యానించిన కొద్ది రోజులకే ఈ దాడులు జరగడం గమనార్హం. ఈ దాడులపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. తమ పౌరులను లక్ష్యంగా చేసుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇరాన్ సెంట్రల్ మిలిటరీ కమాండ్ హెచ్చరించింది. ట్రంప్ మాట మీద నిలబడే వ్యక్తి కాదని ఇరాన్ సాంస్కృతిక మంత్రి రెజా సాల్హీ అమిరీ విమర్శించారు. ప్రస్తుతం టెహ్రాన్‌లో హై అలర్ట్ కొనసాగుతోంది. ఇంధన సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

# అధికారం అంటే గొప్ప బాధ్యత: మల్లు భట్టి

హైదరాబాద్: తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా పిప్రి బహిరంగ సభలో మాట్లాడుతూ, 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నామని, తమకు అధికారం అంటే హోదా కాదు, బాధ్యత అని ఆయన అన్నారు. కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లను రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. ప్రతి కుటుంబానికి వర్తించేలా రూ. 5 లక్షల ఇందిరమ్మ బీమా పథకాన్ని తీసుకువచ్చామని, ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వేగంగా సాగుతోందని చెప్పారు. సామాజిక అంతరాలు లేని సమాజం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్' నిర్మిస్తున్నామని తెలిపారు. ఆదాయాన్ని సృష్టించి, ఆ సంపదను ప్రజలకే పంచడం తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నాడు పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నూటికి నూరు శాతం అమలు చేస్తామని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా ప్రజలకు భరోసా ఇచ్చారు.

# ఏపీలో భిన్న వాతావరణం.. ఒకవైపు ఎండలు.. మరోవైపు వర్షాలు

విశాఖపట్నం: రానున్న రెండురోజుల్లో రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొననున్నాయి. కొన్ని జిల్లాల్లో తీవ్ర ఎండలు, మరికొన్ని చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాంధ్ర - పశ్చిమమధ్య బంగాళాఖాతం మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుండగా.. రాయలసీమ పరిసర ప్రాంతాలపై మరో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. వీటి ప్రభావంతో సోమ, మంగళవారాల్లో.. మేఘావృతమైన వాతావరణంతో పిడుగులతో కూడిన వర్షాలు పడొచ్చని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది.

శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. సోమవారం పోలవరం జిల్లా చింతూరు, ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లో వడగాలుల ప్రభావం ఉండనుంది.

సుర్రుమంటున్న ఎండలు

రాష్ట్రంలో ఎండలు సుర్రుమంటున్నాయి. పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం, నెల్లూరు జిల్లా నెల్లూరుపాలెంలో అత్యధికంగా 42.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తిరుపతి జిల్లా రేణిగుంటలో 42.3, మార్కాపురం జిల్లా నందనమారెళ్లలో 41.8, వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్టలో 41.5, కృష్ణా జిల్లా పెదపారుపూడిలో 41.3, చిత్తూరు జిల్లా పలమనేరు, ప్రకాశం జిల్లా చెరువుకొమ్ముపాలెంలో 40.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# ఆంక్షలు ఎత్తివేయగానే.. జిల్లాల హద్దుల్లో మార్పు

ఆదిలాబాద్: గత ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని, ఈ జిల్లాను పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. " ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అమాయకులే కాదు. నిరంకుశత్వం మీద పోరాడిన వీరులు. కుమురంభీం వంటి ఆదివాసీ వీరులు నిజాం నిరంకుశత్వంపై పోరాడారు. ఆదిలాబాద్ జిల్లాకు ఆధునిక విద్య, వైద్యం వంటి సదుపాయాలు ఇంకా దక్కలేదు. ఎన్నో ఒత్తిళ్లు, బెదిరింపులు తట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలు పోరాడారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా చూసే ప్రభుత్వం కాదు ఇది. గతంలో సీఎం వస్తుంటే.. ప్రతిపక్ష నేతలను అరెస్టులు, గృహనిర్బంధాలు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినా.. అన్ని నియోజకవర్గాలకు నిధులు ఇస్తున్నాం. అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను కూడా పిలిచాం. బీఆర్‌ఎస్, భాజపా నేతలు మాకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే.. శత్రువులు కాదు. 2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం చెప్పింది. కేంద్రం ఆంక్షలు ఎత్తివేయగానే.. ప్రజల ఆకాంక్షల మేరకు హద్దులు మారుస్తాం. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటికే రూ.5,400 కోట్లను పేదల ఖాతాల్లో వేశాం. సన్నబియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన గత పాలకులకు వచ్చిందా? రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రం.. దేశంలో మరొకటి లేదు. యువత మత్తుబాట వదిలి.. మైదానాల బాట పట్టాలని ప్రయత్నం చేస్తున్నాం. ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలి అనే ఆశయంతో ఈ ప్రభుత్వం పని చేస్తోంది" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన నగర

---మేయర్




ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం నగరంలోని 55వ డివిజన్ ఎన్టీఆర్ సర్కిల్ వద్ద వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు ఈ చలివేంద్రం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మరియు హార్ట్ ఆఫ్ లివింగ్ ఖమ్మం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా నడకదారులు, ప్రయాణికులు మరియు స్థానిక ప్రజలకు ఉచితంగా శుద్ధి చేసిన చల్లని తాగునీరు అందించబడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్ అన్నం ఫౌండేషన్ అన్నం శ్రీనివాస్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీ సీ రోడ్స్ కు శంకుస్థాపన చేసిన సర్పంచ్ వీసం మోతి వీరస్వామి

-కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 06 : సోమవారం నాడు రేగుల గూడెం గ్రామ పంచాయతీలోనీ చీమలవారిగూడెం లో సీ సీ రోడ్లకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ వీసాం మోతి వీరస్వామి, ఉప సర్పంచ్ ఆవుల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, పాలకవర్గ సభ్యులు గ్రామ పంచాయతీ లా అభివృద్దే ప్రధాన లక్ష్యం అనీ పేర్కొన్నారు. అభివృద్ధి కోసం స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ , పార్లమెంటు సభ్యులు రామస్వామి రఘురాం రెడ్డి నిధులు నుండి సుమారు 20 లక్షల రూపాయల నిధులను సీ సీ రోడ్ల కోసం సాంక్షన్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. మిగతా శివారు గ్రామాలకు కూడా త్వరలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిధులు తీసుకొచ్చి మిగతా గ్రామాల్లో నీ రహదారులన్నీ పూర్తి చేస్తామని అన్నారు. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా మరమ్మాతులకు నోచుకోని రోడ్డుకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవతో గేట్ కారేపల్లి గేటు నుండి అనంతరం వరకు బీటీ రోడ్డు సాంక్షన్ చేయడం జరిగిందని , దానికోసం నిధులు కోటి 20 లక్షలు ఎమ్మెల్యే శాంక్షన్ చెయ్యడం జరిగింది తొందర్లోనే పనులను ప్రారంభించడం జరుగుతుంది అన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ లో మిగిలిన సైడ్ డ్రైనేజీలు , సీ సీ రోడ్లు పూర్తి చేయాలని విన్నవించడం జరిగిందని సర్పంచ్ , కాంగ్రెస్ నాయకుడు ప్రజలకు వివరించడం జరిగింది . ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాలకవర్గం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రికొత్తగూడెం, లోకల్ గైడ్ : సోమవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ అంకిత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో అమలులో ఉన్న భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ విధానాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎంల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రతినెలా నిర్దిష్టంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా గోదాములోని భద్రతా ప్రమాణాలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. తనిఖీలో భాగంగా సీసీ కెమెరా నియంత్రణ గదిని సందర్శించిన కలెక్టర్, కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థలను స్వయంగా పరిశీలించారు. అన్ని కెమెరాలు నిరంతరం సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని, ఎటువంటి లోపాలు ఉన్నా వెంటనే సరిదిద్దాలని సంబంధిత అధికారులకు సూచించారు. గోదాం పరిసర ప్రాంతాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, భద్రతా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. అనుమతి లేకుండా ఎవరినీ గోదాములోకి అనుమతించకూడదని, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. అనంతరం గోదాం తనిఖీకి సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు. ఈ తనిఖీలో ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## హఫీజ్ పేట్ డివిజన్‌లో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చలివేంద్రాల ప్రారంభం..రవి కుమార్ యాదవ్




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హఫీజ్ పేట్ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఓల్డ్ హఫీజ్ పేట్‌లోని బిఎల్ వై హోమ్స్ వద్ద బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు ప్రజలకు సేవగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం హఫీజ్ పేట్ చెరువు వద్ద, మాధవ్ నగర్ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ..భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా నిలిచిందని, పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలను ప్రజలలోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి అందరూ కట్టుబడి పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నాగుల గౌడ్, జిల్లా కార్యదర్శి మాణిక్ రావు, మనోహర్, శ్రీశైలం కురుమ, డివిజన్ అధ్యక్షులు జితేందర్, సీనియర్ నాయకులు రవి గౌడ్, వరప్రసాద్, శ్రీధర్ రావు, శ్రీనివాస్ యాదవ్, పవన్, సలీం, పద్మ, జగన్ గౌడ్, మనోజ్ యాదవ్, విజేందర్, సుబ్బారావు, కుమార్, రమేష్, రామారావు, నరసింహ, శివ, తదితరులు పాల్గొన్నారు.

## మూడు కోట్ల 25 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్పూర్ డివిజన్ పరిధిలోని సాయి అంబికా కాలనీ నుండి ఐలాపూర్ తాండ వరకు, లాలా బాయి కాలనీ నుండి బొల్లారం ఇండస్ట్రియల్ ఏరియా వరకు మూడు కోట్ల 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు, బిటి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ఉదయం పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేసిన అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి. నూతన రహదారుల నిర్మాణం ద్వారా ఆయా కాలనీల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నిర్దేశించిన గడువులోగా రహదారుల నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఈఈ సురేష్,మాజీ కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ఆలయ పునర్నిర్మాణానికి అంకురార్పణ

- శంకుస్థాపన చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి
- క్రైకొండాయిగూడెంలో ఆధ్యాత్మిక కోలాహలం

ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం కల్చరల్ : ఖమ్మం నగరం ఒకటో డివిజన్ క్రైకొండాయిగూడెంలో వెలిసిన ముత్యాలమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ పనులకు సోమవారం ఘనంగా శ్రీకారం చుట్టారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.

### శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు..

ప్రముఖ వేద పండితుడు బాదంపూడి రామలింగేశ్వర శర్మ పర్యవేక్షణలో గణపతి పూజ, పుణ్యాహవాచనం తదితర క్రతువులను వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణం నిర్విఘ్నంగా పూర్తి కావాలని, ఈ ప్రాంత ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పురోహితులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగటి శ్రీను, నాగటి ఉపేందర్, తుళ్లూరి మాధవరావు - కోటేశ్వరి దంపతులు, మద్దినేని ప్రసాద్, ఆళ్ల రమేష్, గద్దల నాగేశ్వరరావు, గద్దల చిన్నప్ప, తుళ్లూరి కృష్ణయ్య, కొల్లు వెంకటేశ్వర్లు, పందుల తిరుపతిరావు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాద వితరణ జరిగింది.



## యాదవుల రాజకీయ సాధికారత దిశగా ఏప్రిల్ 13 హైదరాబాద్ ఘనంగా మహాసదస్సు

-యాదవ జేఏసీ ఆధ్వర్యంలో సమాజ అభివృద్ధి, అన్యాయాలపై చర్చ

-నాయకులు, సంఘాల ప్రతినిధులకు ఆహ్వానం




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): యాదవ జేఏసీ ఆధ్వర్యంలో యాదవ సమాజ అభివృద్ధి, రాజకీయ సాధికారత, సమాజానికి జరుగుతున్న అన్యాయాలపై సమగ్ర చర్చ జరిపేందుకు ఒక ముఖ్యమైన యాదవ రాజకీయ సదస్సు నిర్వహించబడుతున్నది. ఈ సదస్సుకు యాదవ రాజకీయ నాయకులు, యాదవ్ సంఘాల నాయకులు, యాదవ సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక ఆహ్వానం తెలియజేయబడింది. ఈ సదస్సులో యాదవుల అభివృద్ధి కోసం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం, సమాజానికి జరుగుతున్న అన్యాయాలను వెలుగులోకి తీసుకురావడం, యాదవులు ఐక్యతతో ముందుకు సాగి రాజ్యాధికార దిశగా పయనించాల్సిన అవసరంపై విశ్లేషణాత్మక చర్చలు జరగనున్నాయి. అదేవిధంగా, సమాజంలోని ప్రముఖుల నుంచి విలువైన సలహాలు, సూచనలు స్వీకరించి యాదవ జాతిని మరింత చైతన్యవంతం చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించబడుతోంది. ఈ ముఖ్యమైన సదస్సు ఏప్రిల్ 13న సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్ లింగంపల్లి వద్ద జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని యాదవ జేఏసీ నాయకులు కోరుతున్నారు. యాదవ సమాజ భవిష్యత్తు కోసం నిర్వహించబడుతున్న ఈ సదస్సులో పెద్ద ఎత్తున పాల్గొని, మీ అభిప్రాయాలు, సూచనలతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అదే విధంగా, బీసీల ఆరాధ్య దైవంగా భావించబడే బిపి మండల్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. మండల్ కమిషన్ ద్వారా వెనుకబడిన వర్గాలకు అందించిన న్యాయం యాదవ సమాజానికి మార్గదర్శకంగా నిలిచిందని నాయకులు పేర్కొన్నారు.

## మాదాపూర్‌లో అక్రమ నిర్మాణాలు, మంజీరా రోడ్‌పై కల్వర్టు సమస్య..ప్రజావాణి ఫిర్యాదులు

-పట్టించుకోకపోతే సైబరాబాద్ కమిషనర్‌కు వెళ్లనున్న మిద్దెల మల్లారెడ్డి

-అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు..తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాలు, మదినగూడ డివిజన్‌లో మంజీరా రోడ్డుపై కల్వర్టు సమస్యలపై పలుమార్లు ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అయ్యప్ప సొసైటీలో ప్లాట్ నంబర్లు 218, 223లలో ఎలాంటి అనుమతులు లేకుండా దాదాపు 8 అంతస్తుల అక్రమ నిర్మాణాలు కొనసాగు తున్నాయని ఆయన తెలిపారు. ఈ విషయంపై గత సోమవారం ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్, మాదాపూర్ సర్కిల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. దీంతో మళ్లీ రిమైండర్ ఫిర్యాదు సమర్పించినట్లు పేర్కొన్నారు. ఇంకా ప్రాంతంలో అనేక అక్రమ కట్టడాలు కొనసాగుతున్నాయ ని, ఇవి భవిష్యత్తులో పెద్ద ప్రమాదాలకు దారితీయవచ్చని హెచ్చరించారు. పట్టణ ప్రణాళిక విభాగంలో లోపాలు ఉన్నాయని, గతంలో పనిచేసిన కొంతమంది అధికారుల ప్రభావంతో అక్రమ నిర్మాణదారుల నుంచి వసూళ్లు జరుగుతున్నాయనే పుకార్లు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేస్తే అసలు నిజాలు బయటపడతాయని అన్నారు. మరోవైపు, మదినగూడ డివిజన్ పరిధిలోని మంజీరా రోడ్డుపై కల్వర్టు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార ని మల్లారెడ్డి తెలిపారు. ఈ సమస్యపై ఇప్పటికే దాదాపు 19 సార్లు మియాపూర్ మున్సిపల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖ రెడ్డికి ఫిర్యాదు చేసినప్పటికీ, ఇంజనీరింగ్ విభాగం అధికారులు స్పందించడం లేదని విమర్శించారు. పై ప్రాంతాల నుంచి వచ్చే మురికి నీరు నిలిచిపోయి ఇళ్లలోకి చేరుతున్నదని తెలిపారు. ఈ రెండు ప్రధాన సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే వచ్చే ప్రజావాణిలో సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తానని మిద్దెల మల్లారెడ్డి హెచ్చరించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు.

## రక్షకులే భక్షకులయ్యారు నాదర్‌గుల్‌లో రూ.7 వేల కోట్ల భూకుంభకోణం..హరీశ్‌రావు ఆరోపణలు

-కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

: రైతుల భూముల కబ్జాపై ఆందోళన హెచ్చరిక




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రంగారెడ్డి జిల్లా నాదర్‌గుల్ పరిధిలో సర్వే నెంబర్ 613 (కొత్త నెంబర్ 119)లో ఉన్న 373 ఎకరాల ప్రభుత్వ భూములపై రూ.7 వేల కోట్ల విలువైన అక్రమాలు జరిగాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఈ భూములను కాపాడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కబ్జాలు ప్రారంభమయ్యాయని విమర్శించారు. దళితులు, బలహీన వర్గాల భూములను అధికార పార్టీ నాయకులు ఆక్రమిస్తున్నారని, కంపెనీల పేర్లతో భారీ భూకుంభకోణం జరుగుతోందన్నారు. 2007లో ఈ భూములను ప్రభుత్వ భూములుగా ప్రకటించి ఏపిఐఐసి కి అప్పగించారని, 2017లో సుప్రీంకోర్టు, 2022లో హైకోర్టు కూడా ఇవి ప్రభుత్వానివేనని స్పష్టం చేశాయని గుర్తుచేశారు. దాదాపు 600 మంది పేద రైతులు సాగు చేస్తున్న భూములలోకి వారిని అనుమతించకుండా బౌన్సర్లతో బెదిరింపులు జరుగుతున్నాయని తెలిపారు. లచ్చమ్మకుంట నుంచి పలు చెరువుల వరకు నీటి ప్రవాహ వ్యవస్థ ప్రమాదంలో పడిందన్నారు. హైడ్రా సంస్థ పేదల ఇళ్లపై చర్యలు తీసుకుంటూ పెద్దల కబ్జాలపై మౌనం పాటిస్తోందని విమర్శించారు. ఈ వ్యవహారంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని ఆరోపించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెంటనే చర్యలు తీసుకోకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నాదర్‌గుల్‌లో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే జోక్యం చేసుకుని అక్రమ నిర్మాణాలను కూల్చి, కబ్జాదారులను అరెస్ట్ చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## జూలూరుపాడు పీహెచ్సీ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రికొత్తగూడెం, లోకల్ గైడ్ : సోమవారం జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలను, విభాగాల పనితీరును సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, అందిస్తున్న వైద్య సేవల నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. మొదటగా ఇన్‌పేషెంట్ వార్డును సందర్శించిన కలెక్టర్, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న చికిత్స, వైద్య సిబ్బంది స్పందనపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఔట్‌పేషెంట్ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడికి వచ్చిన రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఒక వృద్ధుడు తనకు ఎవరూ లేరని, ప్రమాదంలో కాలు కోల్పోయినట్లు తెలియజేస్తూ సహాయం కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వెంటనే సంబంధిత అధికారులకు ఆ వృద్ధుడి పూర్తి వివరాలు సేకరించి, కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి అవసరమైన మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇన్‌పేషెంట్ విభాగంలో వడదెబ్బ కేసులు నమోదవుతున్నట్లు గుర్తించిన కలెక్టర్, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలలో భాగంగా మండల పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఎంపీడీవోకు ఆదేశించారు. ఇప్పటికే ఆలస్యమైనందుకు కారణాలు అడిగి తెలుసుకుని, తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఆసుపత్రి లో ఔషధ నిల్వ గదిని సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, స్టాక్ రిజిస్టర్‌లో నమోదైన ఔషధాల వివరాలు మరియు వాస్తవ నిల్వలను సరిపోల్చి పరిశీలించారు. ఔషధాల నిల్వలు సరిపడా ఉన్నాయా లేదా అనే విషయంపై అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్న మందులు ఎంతో విలువైనవి అని , వాటిని పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని, బహిరంగ మార్కెట్లో విక్రయాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను కూడా తనిఖీ చేసిన కలెక్టర్, విధుల్లో ఉన్న సిబ్బంది హాజరు, వారి బాధ్యతలు, సేవల సమయపాలనపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించే ముఖ్య కేంద్రాలని, ఇక్కడ అందించే సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి రోగులకు సమయానుకూలంగా సేవలు అందించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అవసరమైన అన్ని ఔషధాలు, వైద్య పరికరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. వేసవి కాలంలో వడదెబ్బలు, నీరసం వంటి సమస్యలు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున అవసరమైన మందులు ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రజలకు తగిన జాగ్రత్తలు సూచించాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, మెడికల్ అధికారి వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్స్, సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఠాపురం లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం


కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన రైతులు



నేలకొండపల్లి:లోకల్ గైడ్ :నేలకొండపల్లి మండలం ముఠాపురం లో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరిదయాకర్ రెడ్డి ప్రారంభించారు.రైతుల కోరిక మేరకు మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారని ఆయన చెప్పారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న కు మద్దతు ధర లభిస్తుందని దళారులకు అమ్మితే రైతులు నష్టపోతారని ఆయన అన్నారు.ఇప్పుడున్నది రైతు ప్రభుత్వం అని ఇప్పటికే ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు,బొడ్డు బొందయ్య,నెల్లూరి భద్రయ్య,దండా పుల్లయ్య,మామిడి వెంకన్న,వేగినాటి లక్ష్మీనరసయ్య,నంబూరు రామారావు, గుడిమళ్ల మధు,బొలినేని వెంకటేశ్వర్లు, సర్పంచ్ లు ఏలూరి రామారావు, కట్టెకొల నాగార్జున,బట్టపోతుల నాగమణి,సీపీఐ నాయకులు భాగం హేమంతరావు తదితరులు పాల్గొన్నారు

## పూలే అంబేడ్కర్ జన జాతరను జయప్రదం చేయండి.

## కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పిలుపు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 6. (లోకల్ గైడ్)ఏప్రిల్ మాసంలో మహా నీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా ఏప్రిల్ 19న నిర్వహించనున్న పూలే అంబేడ్కర్ జన జాతరను జయప్రదం చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో పూలేఅంబేద్కర్ జన జాతర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహానీయుల ఆశయ సాధన కోసం కేవిపిఎస్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.కుల వివక్ష, అంటరానితనం నిర్మూలించి, మనుషులంతా సమానమనే భావనను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. కులం, మతం ఆధారంగా సమాజాన్ని విభజించడం సరికాదని స్పష్టం చేశారు. దళితుల సమగ్ర అభివృద్ధి కోసం కేవిపిఎస్ అనేక ఉద్యమాలు నిర్వహించిందని, జస్టిస్ పున్నయ్య కమిషన్, ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు, స్మశానవాటికల భూముల కేటాయింపు వంటి అంశాలలో విజయాలు సాధించిందని తెలిపారు.ఇంకా ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినదళిత నిరుద్యోగుల కోసం ఎస్సీ స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయాలి.ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలి. దాడుల బాధితులకు ఇవ్వాల్సిన పరిహారం వెంటనే చెల్లించాలి సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ బిల్లులను ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేయాలి.హాస్టల్‌లకు పక్కా భవనాలు నిర్మించాలి.ఈ సమస్యల సాధన కోసం భవిష్యత్తులో ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు. పూలేఅంబేద్కర్ ఆశయాల సాధన కోసం ఏప్రిల్ 19న నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో ఉదయం 11 గంటలకు ఆటపాటమాట కార్యక్రమాలతో జన జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమిడాల పరుషరాములు, జిల్లా సహాయ కార్యదర్శులు గాదె నరసింహ, బొల్లు రవీందర్, శ్రీరాములు, వెంకన్న, మణికుమార్, సైదులు, బాలస్వామి, సంజీవ, రమేష్, నరసింహ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రుద్రరం గ్రామంలో మానవత్వం చాటిన సర్పంచ్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 06:అక్బర్‌పేట-భూంపల్లి మండలం రుద్రరం గ్రామానికి చెందిన పారా నర్సిములు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ శ్రీమతి ఇదారి చంద్రకళ కనకయ్య గారు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ బి.ఆర్.ఎస్ నాయకులు పాడల రాజు, రాజేశ్వర్ రెడ్డి, కోటగాళ్ల రాములు, ఆంజనేయులు, ఇదారి లక్ష్మణ్, నేరెళ్ల నవీన్, మండల నాగరాజు, రామిన్లా నవీన్, మంగలి కానుకయ్య, సాకాలి సతీష్, శేరి బిక్షపతి, పడాల బిక్షపతి, కలల నర్సిములు, లడ్డు బాబు, దీపంపల్లి కానుకయ్య తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు సర్పంచ్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

## ఉద్యోగ, ఉపాధి కై యువత ఉద్యమించాలి.

## డ్రగ్స్, మాదకద్రవ్యాలు, బెట్టింగ్ యాప్ లను అరికట్టాలి.

పివైఎల్ రాష్ట్ర కోశాధికారి డి. రవి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 6 . (లోకల్ గైడ్).నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో, డ్రగ్స్ మాదకద్రవ్యాలు, మద్యపానం, బెట్టింగ్ యాప్ లు అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర కోశాధికారి డి రవి విమర్శించారు. నకిరేకల్ పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవన్లో సోమవారం జరిగిన పివైఎల్ నల్గొండ జిల్లా కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి రవి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి నేడు నిరుద్యోగులను మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కోచింగ్ సెంటర్లో వేలకు వేల రూపాయలు ఫీజులు కట్టి కోచింగ్లు తీసుకుంటూ పట్టణాలలో రూమ్ లు అద్దెకు తీసుకొని నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నిరాశ మిగిలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులను భర్తీ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్, మాదకద్రవ్యాల చలామణి రోజురోజుకు పెరిగిపోతుందని వాటిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం, నిఘా పోలీస్ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల మూలంగా యువత చెడు వ్యసనాల బారిన పడి నేరాలు, హత్యలు,అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. బెట్టింగ్ యాప్ ల మూలంగా అప్పుల పాలై యువత ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఇలాంటి యాప్ లను వెంటనే నియంత్రించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, డ్రగ్స్, మాదకద్రవ్యాలు, బెట్టింగ్ యాప్లను నియంత్రించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు మామిడోజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బి.వి. చారి, సభ్యులు బండారు వెంకన్న, గంగనబోయిన వీరాంజనేయులు, అనిల్ సైదులు పాల్గొన్నారు.

## గత సంవత్సరం పదవతరగతి మూల్యాంకనం రెన్యూమరేషన్ బకాయిలను వెంటనే చెల్లించాలి.

ఉపాధ్యాయ సంఘాల డిమాండ్.

స్పాట్ వాల్యుయేషన్ కేంద్రంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం .

డీఈవో కు వినతి పత్రం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 6. (లోకల్ గైడ్).నల్లగొండ జిల్లాలో గత సంవత్సరం ఏప్రిల్ నెలలో ఎస్.ఎస్.సి. స్పాట్ వాల్యుయేషన్ లో ఏఈ, సీఈ, స్పెషల్ అసిస్టెంట్, ఇతర విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు వెంటనే రెన్యుమరేషన్ బకాయిలు చెల్లించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశాయి. సోమవారం లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లోని ఎస్ ఎస్ సి స్పాట్ మూల్యాంకన కేంద్రంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడిగా నిరసన చేపట్టి, జిల్లా విద్యాశాఖాధికారి బి.భిక్షపతి కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాది గడుస్తున్నా నేటికీ గత సంవత్సరపు మూల్యాంకన రెమ్యూనరేషన్ , టి.ఏ. డి.ఏ.లు చెల్లించలేదని, ఈ విద్యాసంవత్సరానికి సంబంధించిన ఎస్ఎస్‌సి పరీక్షలు కూడా ఈనెలలో పూర్తి కానున్నాయని, మూల్యాంకనం కూడా ప్రారంభం అయిందని, కానీ గత సంవత్సరపు రెమ్యూనరేషన్ కూడా ఇప్పటికీ ఇంకా చెల్లించని కారణంగా స్పాట్ విధులు నిర్వహించడం పట్ల చాలామంది ఉపాధ్యాయులు ఆవేదనలో, అనాసక్తితో ఉన్నారని అన్నారు. ఈ నేపథ్యంలో రెమ్యునరేషన్ బకాయిలు సత్వరం చెల్లించాలనే డిమాండ్ తో సోమవారం ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన సమయంలో స్పాట్ సెంటర్ నందు నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు.గత ఏడాది ఎస్.ఎస్.సీ స్పాట్ విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు వెంటనే పెండింగ్ లో ఉన్న రెమ్యునరేషన్ బకాయిల డబ్బులు సత్వరం చెల్లించాలని, ఈ సంవత్సరం కూడా ఎస్ ఎస్ సి స్పాట్ వాల్యుయేషన్ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు స్పాట్ వాల్యుయేషన్ ముగిసిన వెంటనే వారి రెన్యుమరేషన్, టీఏ, డీఏ లను చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామని, లేనియెడల ఉపాధ్యాయుల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని ఈ సంవత్సరం ఎస్.ఎస్.సీ. స్పాట్ విధుల బహిష్కరణకు అనివార్యంగా పిలుపు ఇవ్వవలసి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి పి యు ఎస్ , టి ఆర్ టి ఎఫ్, ఎస్ టి యు, డి టి ఎఫ్ , జి టి ఏ, డి టి యు, ఎస్ సి ఎస్ టి యు ఎస్ ఉపాధ్యాయ సంఘాల జిల్లా బాధ్యులు బత్తిని భాస్కర్ గౌడ్, తరాల పరమేశ్ యాదవ్, రేణికుంట్ల రాజశేఖర్, నిమ్మనగోటి జనార్దన్, తండు భానుప్రకాష్ గౌడ్, మురారిశెట్టి రమేష్, బి.వెంకటేశం, పి.వెంకులు, దూదిగామ స్వామి, వెంకటేశ్వర్లు, ఈసం రాంబాబు, మండల బాధ్యులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అధునాతన ఔషధ పరిశోధనపై గీతంలో నాలుగు రోజుల“ఫార్మాఎక్స్‌ప్లోర్-2026” శిక్షణ ప్రారంభం






పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో బి.ఫార్మ్ చివరి సంవత్సరం విద్యార్థుల కోసం ఏప్రిల్ 6 నుంచి 9 వరకు “ఫార్మాఎక్స్‌ప్లోర్-2026: అధునాతన ఔషధ పరిశోధన అంతరంగం” పేరుతో నాలుగు రోజుల సమగ్ర ప్రయోగశాల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు అత్యాధునిక పరిశోధనా సదుపాయాలు, ఫార్మా స్యూటికల్ సైన్సెస్‌లో వినియోగించే హెచ్పీఎల్సీ, ప్రిపరేటివ్ హెచ్పీఎల్సీ, హై-ప్రెజర్ హోమోజనైజర్స్, రియోమీటర్ల వంటి పరికరాలపై ప్రత్యక్ష అనుభవం పొందుతున్నారు. కంప్యూటేషనల్ డ్రగ్ డిజైన్, 3డీ ప్రింటింగ్ ఆధారిత ఔషధ పంపిణీ వ్యవస్థలపై ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తున్నారు.ల్యాబ్ టూర్లు, అధ్యాపకులు- పరిశోధకులతో సంభాషణల ద్వారా ఔషధ అభివృద్ధి నుంచి పారిశ్రామిక తయారీ వరకు జరిగే ప్రక్రియ, నాణ్యత హామీ, నియంత్రణ ప్రమాణాలపై అవగాహన కల్పిస్తున్నారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి శివకుమార్ పర్యవేక్షణలో డాక్టర్ ప్రతీక్, డాక్టర్ పూజా మిట్టల్ తదితరులు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తున్నారు. కార్యక్రమం గురువారం వరకు కొనసాగుతుంది.

# బాబు గారి గ్యాస్

అదేంటో గానీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ ఉంటారు. ఎప్పుడో ఓసారో..రెండో సారో..అనుకుంటే సరిపెట్టుకోవచ్చు గాని తరచూ విచిత్ర వ్యాఖ్యలు చేస్తూ చర్చల్లో ఉంటున్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబునాయుడు వ్యాఖ్యలు టీడీపీ కేడర్ ను సైతం ఆశ్చర్యంలో పడేస్తున్నాయి. సెల్ఫ్ డబ్బా కొట్టుకోవడంలో తనను మించినవారు లేర న్నట్టు ప్రగల్భాలు పలుకుతున్నారని విపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు విమర్శలకు దిగుతున్నారు. తాజాగా గ్యాస్ తో వంట తన ఘనతే అన్న బాబు వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ హాట్ గా చర్చ జరుగుతున్నది. నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గ్యాస్ సిలిండర్ తో వంట చేయొచ్చని చెప్పింది నేనే అని వ్యాఖ్యానించారు. ఆడబిడ్డలకు వంట చాలా కష్టంగా ఉండేదని, దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్తో వంట చేయొచ్చన్నది తానేనని అన్నారు. ఈ వ్యాఖ్యల వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీనిపై సెటైర్లు, మీమ్స్ పేలుతున్నాయి. ట్రెండింగ్లో ఏ టాపిక్ ఉంటే.. దాన్ని కనిపెట్టింది.. మీరే..అంటూ చంద్రబాబుకు నెటిజన్లు చురకలు అంటిస్తున్నారు. మరికొందరు గ్యాస్ సిలిండర్పై వంట చేయడం చంద్రబాబు నేర్పకుంటే ఏమై పోయే వాళ్లమో అంటూ సెటైర్లు వేస్తున్నారు. క్రూడ్ ఆయిల్ నుంచి ఎల్పీజీ గ్యాస్ తీయొచ్చని గల్ఫ్ దేశాలకు సలహా ఇచ్చింది తానే.. అని చంద్రబాబు చెప్తారంటూ వ్యంగ్యంగా కామెంట్లు పెడుతున్నారు. ఏపీలోని అన్నమయ్య జిల్లా దేవగుడి పల్లిలో గృహ ప్రవేశాల కార్యక్రమంలో మాట్లాడుతూ డాక్టర్లకు హాఫ్ నాలెడ్జ్.. రోగం ఒకటైతే చికిత్స ఒకటి చేస్తున్నారు. డాక్టర్ల వల్ల లేనిపోని సమస్యలు వస్తున్నాయి. వైద్యులు సరిగ్గా చికిత్స చేయకున్నా.. సరైన మందులు ఇవ్వక పోయినా ప్రమాదంలో పడతాం... అని వ్యాఖ్యానించారు. అంతటితో ఊరుకున్నారా అంటే... అదీ లేదు. రానున్న రోజుల్లో అందరినీ ఆన్‌లైన్‌లో పెట్టి, పేషెంట్ల సమస్యలను కృత్రిమ మేధ ద్వారా సరైన వైద్య సౌకర్యాలు అందిస్తాం అన్నారు.హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో పెట్టానంటూ ఊదరగొట్టినప్పుడే బాబు మానసిక పరిస్థితిపై సందేహాలు కలిగాయని కొందరు విమర్శిస్తున్నారు. హైదరాబాద్ బిర్యానీని ప్రమోట్ చేసింది తానెన్నారు. ఓల్డ్‌సిటీ లో ముత్యాల షాపింగ్‌ను ప్రమోట్ చేసింది కూడా తానేనని చెప్పుకున్నారు. తనవల్లే హైదరాబాద్ ముస్లింలు కోటీశ్వరులయ్యారని తనకు తానే ప్రశంసించుకున్నారు. హైదరాబాద్ ఐటీ రంగం అభివృద్ధి తనవల్లె అంటారు. ప్రజలు సెల్‌ఫోన్‌లు వాడటానికి తానే కారణమని చెప్పుకునే దశ నుంచి.. డాక్టర్లకు తెలివి లేదనే దశకు బాబు మానసిక పరిస్థితి దిగజారిందని, చికిత్స అత్యవసరమని వినిపిస్తున్న సెటైర్లు వింటూ..చూస్తూ...హతవిధీ..! అనుకోవాల్సి వస్తున్నది. ఉవ్వెత్తున సాగిన మలిదశ తెలంగాణ ఉద్యమంలో రెండుకళ్ళ సిద్ధాంతంతో తన వ్యక్తిగత అభిప్రాయాన్ని చెప్పలేక, ప్రజల్లో, పార్టీ కేడర్ లో బలంగా ఉన్న తెలంగాణ రాష్ట్ర ఏరా ౖ ట ం



ఆకాంక్షలను అవలీలగా దాటేసిన బాబు.. ఇప్పుడు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ తన ప్రతిష్ఠను తానే మసకబార్చుకుంటున్నారు. వరల్డ్ వైడ్ టాప్ లీడర్లలో ఒకరైన ప్రధాని మోడీ సైతం చంద్రబాబు మాటలను వింటారు. చెప్పింది చేస్తారు...అలాంటి బాబు గారి విచిత్ర వ్యాఖ్యలు ను మోడీ గారైన కంట్రోల్ చేస్తే బాగుందు అనుకునే వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతున్నది. 2017 సంవత్సరం జులైలో చిత్తూరు జిల్లా కుప్పం పరిధిలోని గుడుపల్లె లో ఎస్టీలు అడవుల్లోనే ఉంటారు.. ఎక్కెడక్కడో తిరుగుతుంటారు.. వారికి తెలివి ఉండదు. వారిని కూడా అభివృద్ధి చేస్తాం. పేదరికాన్ని పారదోలేందుకు యజ్ఞంలా పనిచేస్తున్నా అంటూ చంద్రబాబు వ్యాఖ్యానించారు. సీఎం అయి ఉండీ గిరిజనులను అలా తక్కువ చేసి మాట్లాడవచ్చా ..అని తీవ్ర విమర్శలను చంద్రబాబు ఎదుర్కొన్నారు.తూర్పుగోదావరి జిల్లాలో.. దేశ రాజకీయాల్లో తన కంటే సీనియర్ ఎవరూ లేరన్నారు. అంతకుముందు కోహినూర్ డైమండ్ ను తాను ఎక్కడ తీసుకెళ్లి పోతానో అనే భయంతో లండన్ పోలీసులు తనపై నిఘా పెట్టారనీ హాస్యాస్పద వ్యాఖ్యలు చేశారు. తన వల్లనే హైదరాబాద్ అభివృద్ధి చెందిందని తరచూ చెప్తుంటారు కదా..పైవన్నీ మచ్చుకు కొన్ని మాత్రమే. చంద్రబాబు మానసిక స్థితి సరిగా లేదంటూ వై నేతలు వ్యంగ్యంగా కామెంట్లు చేస్తుంటే... డిడిపి సీనియర్ నేతలు కౌంటర్లు ఇవ్వడానికి పడరాని పాట్లు పడుతుంటారు. బాబు గారి విచిత్ర వ్యాఖ్యలు కొత్తేమీ కావు..ఆఖరువి కూడా కావు.. ఆయన అంటూనే ఉంటారు. సమయ స్ఫూర్తితో మాట్లాడుతున్నారని అనుకున్నా... కొన్ని సార్లు బూమరాంగ్ అవుతున్న సంగతి గ్రహించి పబ్లిక్ మీటింగ్ లలో ఆచితూచి మాట్లాడాలని చంద్రబాబు శ్రేయోభిలాషులు కోరుకుంటున్నారు. సెల్ఫ్ ప్రమోషన్ చేసుకోవడం మంచిదే కానీ అతిశయోక్తి ఉండకూడదన్న విషయాన్ని బాబు గారు మరవకూడదు.వంగ మహేందర్ రెడ్డి సీనియర్ జర్నలిస్ట్

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలంటే క్రీడలే మార్గం..సీఎం రేవంత్ రెడ్డి

-ఫుట్‌బాల్ వైభవాన్ని పునరుద్ధరిస్తాం

-యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు..సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): 74వ బి.ఎన్.మల్లిక్ ఆల్ ఇండియా పోలీస్ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ ముగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి యువత డ్రగ్స్ బారిన పడకుండా క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..ఒకప్పుడు హైదరాబాద్‌ను, నర్సరీ ఆఫ్ ఇండియన్ ఫుట్‌బాల్ గా పిలిచేవారని గుర్తుచేశారు. 1956 ఒలింపిక్స్‌లో భారత జట్టులో హైదరాబాద్‌కు చెందిన 7 మంది క్రీడాకారులు ఉండటం గర్వకారణమన్నారు. హైదరాబాద్ పోలీస్ ఫుట్‌బాల్ టీమ్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన బీఎన్ మల్లిక్ పాత్రను కొనియాడారు. ప్రస్తుత టోర్నీలో దేశం నలుమూలల నుంచి 34 జట్లు పాల్గొనడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన సీఎం, యువత క్రీడలకు దూరమవడం ఆందోళనకర మన్నారు. సౌత్ కొరియా ఉదాహరణగా చూపుతూ, మన దేశం క్రీడలలో మరింత ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ‘యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ’ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. పబ్ కల్చర్, డ్రగ్స్ నుంచి యువతను కాపాడి మైదానాలలోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు. పంజాబ్‌లో డ్రగ్స్ సమస్యను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, తెలంగాణను అలాంటి పరిస్థితికి వెళ్లనివ్వబోమన్నారు.









డ్రగ్స్, సైబర్ నేరాలు పోలీసులకు సవాల్‌గా మారాయని, ఏఐ రెండంచుల కత్తిలా మారిందన్నారు. యువతను ఉత్తేజపరచేందుకు ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీని హైదరాబాద్‌కు తీసుకువచ్చామని తెలిపారు. క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని పేర్కొంటూ, బాక్సర్ నిక్కత్ జరీన్ కు గ్రూప్-1 ఉద్యోగం, రూ.2 కోట్లు, క్రికెటర్ సిరాజ్ కు డీఎస్పీ ఉద్యోగం, పారా ఒలింపియన్ దీప్తి జురాంజి కి గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చినట్లు తెలిపారు. క్రీడలలో రాణించిన యువతకు ఉద్యోగాలు ఖాయం అని హామీ ఇచ్చారు. క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ..సీఎం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. డీజీపీ బి.శివధర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో ఫుట్‌బాల్‌కు గతంలో ఉన్న ప్రాధాన్యం మళ్లీ పెరుగుతోందన్నారు. అర్జున, ద్రోణాచార్య అవార్డు గ్రహీత సయ్యద్ నయీముద్దీన్ పాల్గొనడం సంతోషకర మన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ తెలిపారు. పురుషుల విభాగంలో సీఐఎస్ఎఫ్ జట్టు గోల్డ్, గోవా రన్నరప్, కేరళ మూడో స్థానం సాధించాయి. మహిళల విభాగంలో అస్సాం రైఫిల్స్ తొలి స్థానం, ఒడిశా రెండో స్థానం, సీఐఎస్ఎఫ్ మూడో స్థానం పొందాయి. ఫైనల్ మ్యాచ్‌లో సీఐఎస్ఎఫ్ జట్టు గోవాపై1-0తో విజయం సాధించింది. అనంతరం సీఎం క్రీడాకారులతో కలిసి ఫుట్‌బాల్ ఆడారు, విజేతలకు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శిఖా గోయల్, అభిలాష బిస్త్, విజయ్ కుమార్, అనిల్ కుమార్, సంజయ్ కుమార్ జైన్, గజారావు భూపాల్, శివసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన జీవనశైలితో దీర్ఘాయువు సాధ్యం కలెక్టర్ కే. హైమావతి





సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 06:ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని పాటించడం ద్వారా దీర్ఘాయువును పొందవచ్చని జిల్లా కలెక్టర్ కే. హైమావతి తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ కార్యక్రమాల సందర్భంగా సోమవారం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో “ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే” కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో “ఈట్ రైట్” నినాదంతో విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారంపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాళ్లను సందర్శించి, ఆరోగ్యకర ఆహారాన్ని రుచి చూశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో ప్రతి వారం ఒక ప్రత్యేక అంశంపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ వారం ఆరోగ్యంపై దృష్టి పెట్టామని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, అందరూ పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రకృతి సిద్ధమైన పండ్లు, కూరగాయలు తీసుకోవడం, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండడం అవసరమని చెప్పారు.అలాగే ఆయుర్వేదంతో పాటు ఇతర వైద్య విధానాలను అనుసరించాలని, వైద్యుల సూచనల మేరకు మాత్రమే మందులు వాడాలని సూచించారు. యోగ, వ్యాయామం కూడా రోజువారీ జీవితంలో భాగం కావాలని విద్యార్థులకు తెలియజేశారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ధన్ రాజ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళల్లో రక్తహీనత అధికంగా ఉందని, ప్రతి మహిళ హిమోగ్లోబిన్ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఇంటి ఆహారం తీసుకోవడం, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అవసరమన్నారు.డిస్ట్రిక్ట్ ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రవీణ్ మాట్లాడుతూ అధిక ఉప్పు, నూనె, చక్కెర వినియోగం వల్ల ఊబకాయం, గుండెజబ్బులు, మధుమేహం వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఆహార పదార్థాలపై ఎక్స్‌పైరీ తేదీలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ కిషోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన తల్లులుగా మారతారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం పొందాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ సందర్భంగా ఈట్ రైట్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, వైద్య సిబ్బందికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డిగ్రీ, ఎంబీబీఎస్, నర్సింగ్ విద్యార్థులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# భాగ్యనగర్ తండా , ఉసిరికాయలపల్లి గ్రామాలకు హైమ్లాస్ట్ లైట్స్ మంజూరు



-ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు

ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 06 : భాగ్యనగర్ :-కారేపల్లి మండలం భాగ్యనగర్ తండా గ్రామ పంచాయతీ కీ హైమ్లాస్ట్ వీధి దీపాలను మంజూరు చేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు సర్పంచ్ బానోత్ హిరలాల్, పాలకవర్గం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు. ఈ సందర్భంగా సర్పంచ్ హిరలాల్ మాట్లాడుతూ ఇటువంటి హైమ్లాస్ట్ లైట్స్ ప్రధాన కూడల్లో ఏర్పాటుచేయ్యడం వలన రాత్రి సమయంలో భద్రతను పెంచడం, నేరాలను తగ్గించడం మరియు పాదచారుల కదలికలను సులభతరం చెయ్యడంలో కీలక పాత్ర పోషిస్తాయి అనీ అన్నారు. ఈ కార్యక్రమం



లో వార్డ్ మెంబర్ వీ. గాంధీ , జిల్లా నాయకులు గుగులోత్ భీముడు నాయక్ , హరిలాల్ , రాంసింగ్ , ఖిమ్య, లక్ష్మిదాస్ , రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

### ఉసిరికాయలపల్లి :-

ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయతీ కీ సర్పంచ్ వరలక్ష్మి రాజు ప్రత్యేక చొరవతో హైమ్లాస్ట్ వీధి దీపాలు మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ వరలక్ష్మి రాజు, గ్రామ పంచాయతీ ప్రజలు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపినారు. సోమవారం నాడు హైమ్లాస్ట్ వీధి దీపాలకు సంబందించిన రోడ్ సైడ్ పాయింట్ ను సంబంధిత పర్యవేక్షకులు గ్రామంలో పాయింట్ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది, కార్యదర్శి నిరంజన్ , జగ్గయ్య , శంకర్ , సాంబ , తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో ఘనంగా బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్‌బిఆర్ అపార్ట్‌మెంట్ వద్ద జండా వందనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ అధ్యక్షత వహించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారతీయ జనతా పార్టీ దేశ సేవకు అంకితమైన పార్టీ. ప్రతి కార్యకర్త దేశభక్తి, సేవా భావంతో పనిచేస్తూ పార్టీని మరింత బలపరచాలి. ప్రజల సమస్యల పరిష్కారమే మన ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ గౌడ్, మాణిక్ రావు, మనోహర్, గుండె గణేష్, రాజేష్, అభిరామ్, విజేందర్, జాజిరావు శ్రీను, రాము, పి.నాగులు, వినోద్ తదితరులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జులు, బూత్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశభక్తి నినాదాల మధ్య కార్యక్రమం విజయ వంతంగా ముగిసింది.

# సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజనను సద్వినియోగం చేసుకోవాలి

.....జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రికొత్తగూడెం, లోకల్ గైడ్ : సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజన పథకంపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజనను జిల్లాలో అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకం ద్వారా ఇళ్ల పైభాగంలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవచ్చని, స్వయం విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని తెలిపారు. సోలార్ విద్యుత్ వినియోగం పర్యావరణ పరిరక్షణకు



దోహదపడటంతో పాటు కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు . అదనంగా, వినియోగించని విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసి తిరిగి ఆదాయం పొందే అవకాశాన్ని ఈ పథకం కల్పిస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఒక కోటి కుటుంబాలకు ప్రతి నెల 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం ఈ పథకం లక్ష్యమని వెల్లడించారు సబ్సిడీ వివరాలను తెలియజేస్తూ, 2 కిలోవాట్ వరకు ప్రతి కిలోవాట్‌కు రూ.30,000, 3 కిలోవాట్ మరియు అంతకంటే ఎక్కువ సామర్థ్యంపై అదనంగా రూ.18,000 సబ్సిడీ అందించబడుతుందని తెలిపారు. పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, విద్యుత్ బిల్, బ్యాంక్ పాస్‌బుక్, ఫోటో అవసరమని తెలిపారు. అర్హులైన వినియోగదారులు అధికారిక వెబ్‌సైట్ జూఎంబతీఋస్త్రఘ్నుతీ.స్త్రశీజ.ఱఅ లో నమోదు చేసుకుని రాష్ట్రం, విద్యుత్ పంపిణీ సంస్థ, కస్టమర్ నంబర్ తదితర వివరాలను నమోదు చేసి ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్సీ జి. మహేందర్, టీజీఆర్ఈడీసీఓ జిల్లా మేనేజర్ పి.అజయ్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ఆహార పదార్థాల కొనుగోలు సమయంలో ప్రజలు నాణ్యత ప్రమాణాలను పరిశీలించి కొనుగోలు చేయాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 (లోకల్ గైడ్). ఆహార భద్రత లో భాగంగా ప్రజలు ఆహార పదార్థాల కొనుగోలు సమయంలో నాణ్యత ప్రమాణాలను పరిశీలించి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రజలలో అవగాహన కల్పించే నిమిత్తం సోమవారం జిల్లా ఆహార భద్రత నియంత్రణ శాఖ ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం వరకు "ఈట్ రైట్ స్టే హెల్తీ" పేరున నిర్వహించిన నడక (ఝశ్రీఝ్ఞస్త్రశీఅ) ను క్లాక్ టవర్ వద్ద జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, దైనందిన జీవితంలో ఆహారంతో పాటు, వ్యాయామం చాలా అవసరమని ,అలాగే ప్రజలు కల్తీ ఆహారం బారినపడకుండా ఆహార పదార్థాలు కొనే ముందు జాగ్రత్తగా చూసి కొనుగోలు చేయాలని, నాణ్యతను, ఎక్స్పైరీ డేట్ ను చూడాలని, ఎక్కడైనా ఆహార వస్తువులు కల్తీ అయినట్లయితే తక్షణమే ఫిర్యాదు చేస్తే వెంటనే ఆహారభద్రత అధికారులకు ఫోన్ చేస్తేఆహార భద్రత అధికారులు దాడులు నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రభుత్వం తరఫున ప్రజల ఆరోగ్య సంరక్షణకై నల్గొండ పట్టణంలో సుమారు 100 మంది వీధి వ్యాపారులకు ఫుడ్ సేఫ్టీ శాఖ తరఫున లైసెన్సులు మంజూరు చేసినట్లు ఆయన తెలియజేయడమే కాకుండా వీధి వ్యాపారులకు లైసెన్స్ లు అందజేశారు. ఆహారం కల్తీ కావడం వల్ల ప్రజల ఆరోగ్యానికి హాని కలిగే అవకాశం ఉందని, అందువల్ల ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని కల్తీ లేకుండా ఆహార పదార్థాలు అమ్మాల్సిన అవసరం ఉందని వ్యాపారులకు సూచించారు. ప్రజలు, వ్యాపారులు అందరికీ అవగాహన కల్పించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 6 నుండి 11 వరకు "ఆరోగ్య వారోత్సవం" నిర్వహిస్తున్నదని, అందులో భాగంగానే "ఈట్ రైట్ స్టే హెల్తీ" నడక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, అలాగే ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం ప్రచార వాహనాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు ..ఈ ప్రచార వాహనం పది రోజులపాటు, జిల్లా వ్యాప్తంగా పర్యటించి ప్రజలలో కల్తీ ఆహార వస్తువుల వల్ల జరిగే ప్రమాదాలు, కల్తీ ఆహార పదార్థాలు కొనకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యల పై వివరిస్తుందని తెలిపారు. ఆహార భద్రత జోనల్ అధికారి జ్యోతిర్మయి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శివ శంకర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ నరసింహారావు నేత,డాక్టర్లు, తదితరులు ఈ నడక కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులపై వేగవంతమైన చర్యలు తీసుకోండి:కలెక్టర్ హేమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 6:జిల్లాలో ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. హేమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి సమస్యలపై అర్జీలు స్వీకరించారు.మొత్తం 216 దరఖాస్తులను ప్రజలు సమర్పించగా, వాటిని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించారు. ఈ సమస్యలను వారం రోజులలోగా పరిష్కరించి నివేదికలు అందించాలని స్పష్టంగా సూచించారు.ప్రజావాణి కార్యక్రమానికి ముందు జిల్లా అధికారులతో సమావేశమైన కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆయా శాఖలు తమకు కేటాయించిన పనులను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు.అంతకుముందు, కోహెడ మండలం చెంచల్ చెరువుపల్లి గ్రామానికి చెందిన ఐకెపి కమ్యూనిటీ కోఆర్డినేటర్ జె. శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు శ్రీనిధి ద్వారా రూ.1,50,000 ఆర్థిక సహాయం చెక్కును కలెక్టర్ అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, సిద్దిపేట

# మండల ప్రత్యేక అధికారులు వారి, వారి మండలాల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి.



జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6. (లోకల్ గైడ్)రబీ ధాన్యం సేకరణ ప్రారంభమైనందున మండల ప్రత్యేక అధికారులు వారి మండలాల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలలో యుద్ధ ప్రాతిపదికన టి- ఫైబర్ నెట్ వర్క్ ఏర్పాటు చేయడం పూర్తిచేయాలని అన్నారు. ఈ నెల 10న ఆయా శాఖలలో ఇంజనీరింగ్ అధికారుల ద్వారా చేపట్టిన పనులపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని ,అందువల్ల సంబంధిత శాఖల అధికారులు వారి పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలన్నారు. ఈనెల 14న నిర్వహించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అవగాహన కల్పించేందుకుగాను విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని, అలాగే వివిధ పథకాల కింద లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు ,ఉపాధి హామీ పథకాలపై ఈ వారంలో సోషల్ ఆడిట్ నిర్వహించాలని జెడ్పి సిఈ ఓ ప్రేమ్ కరణ్ రెడ్డిని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల ద్వారా ఫైళ్ళ నిర్వహణను ఈ- ఆఫీస్ ద్వారానే చేయాలని, ఇందుకు సంబంధించి తక్షణమే డిజిటల్ కీ తీసుకోవాలని, ప్రతి కార్యాలయ అధికారి ఫైల్ నిర్వహణకు సంబంధించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులకు యూనిఫార్మ్ రానున్నందున మహిళా సంఘాలు, సెట్విన్ వంటి సంస్థల ద్వారా యూనిఫార్మ్ కుట్టించేందుకు సంసిద్ధంగా కావాలని మెప్మా పిడిని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు సంబంధించిన కేసుల నివేదికలను తక్షణమే సమర్పించాలని అన్నారు. రబీ ధాన్యం కొనుగోలు ప్రారంభమైనందున నిర్దేశించిన కొనుగోలు కేంద్రాలకు అవసరమైన సామాగ్రి ముందే పంపిణీ చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, "ఓ ఆర్ ఎస్" పాకెట్లు ఉంచాలని, ధాన్యం కొనుగోలు సాఫీగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.కాగా ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 61 ,ఇతర శాఖలకు 52 మొత్తం 113 ఫిర్యాదులు వచ్చాయి. స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, డీఎఫ్ఓ రాజశేఖర్, దేవరకొండ , చండూర్ ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# ఆకారం చెక్‌డ్యామ్‌కు బుంగ రైతుల ఆందోళనపై స్పందించిన ఎంపీ రఘునందన్ రావు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) సిద్దిపేట జిల్లా పరిధిలో ఆకారం గ్రామ సమీపంలోని కుడవెల్లి వాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్‌కు బుంగ పడడంతో నీరు వృథాగా పోతున్న సమస్యను బొప్పాపూర్ గ్రామ రైతులు ఎంపీ రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లారు.ఈ విషయంపై వెంటనే స్పందించిన ఎంపీ రఘునందన్ రావు సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసి, సమస్యను తక్షణమే పరిశీలించాలని సూచించారు.ఎంపీ ఆదేశాల మేరకు, నీటిపారుదల శాఖ ఇజు హరికిషన్, బొప్పాపూర్ సర్పంచ్ మాధవనేని భానుప్రసాద్, ఆకారం సర్పంచ్ కాసు నాగభూషణం కలిసి చెక్‌డ్యామ్‌ను పరిశీలించారు. డ్యామ్ అడుగుభాగంలో ఏర్పడిన బుంగ కారణంగా నీరు వృథాగా పోతున్న పరిస్థితిని అధికారులు అంచనా వేశారు.రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా త్వరలోనే మరమ్మతులు చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ పరిశీలనలో ఇరిగేషన్ అధికారులు, రైతులు అరిగే కృష్ణ, గువ్వల సుధాకర్, సల్వాజి నరేష్, ఈదుగళ్ల ప్రభు, వార్డు సభ్యులు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 11వ తేదీ వరకు ఆరోగ్య వారోత్సవాలు




ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్06(లోకల్ గైడ్ న్యూస్): ప్రజలు ఆరోగ్యానికి సంబంధించిన అన్ని అంశములపైన పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి, ముఖ్యంగా తీసుకునే ఆహారం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలినాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 6 నుండి 11వ తేదీ వరకు ఆరోగ్య వారోత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని ఒక్కొక్క రోజు ఒక్కొక్క ఆరోగ్య అంశం పైన అవగాహన కార్యక్రమాలు , శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా సోమవారం రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఫుడ్ సేఫ్టీ విభాగం వారి ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్ నుండి కాళోజీ జంక్షన్ వరకు నిర్వహించిన ర్యాలీని గౌరవ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో ప్రభుత్వం అనేక కార్యక్రమములు చేపడుతున్నదని అందులో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, చదువుకున్న వారు ఇతరులకు అన్ని ఆరోగ్య అంశముల పట్ల అవగాహన కలిగించాలని తినే ఆహారం, మంచినీటి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని , జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఫుడ్ సేఫ్టీ కి సంబంధించిన నినాదాలతో కాలేజీ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య, ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బ్రహ్మాజీ, జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి పోచమ్మ కుంట ,జిఎంహెచ్ లస్కర్ సింగారం ఆరోగ్య కేంద్రాలకు చెందిన , హెల్త్ అసిస్టెంట్లుఏఎన్ఎంలు ,ఆశాలు, రోహిణి స్కూల్ ఆఫ్ నర్సింగ్, ఏకశిలా నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో వంటగదుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి కలెక్టర్ కే. హేమావతి ఆదేశాలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 6: గురుకుల విద్యాలయాలు మరియు సంక్షేమ వసతి గృహాల్లో వంటగదులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ కే. హేమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం రంగదాంపల్లి లోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూలును ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, వంటగది పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థుల కోసం తయారుచేస్తున్న భోజనాన్ని పరిశీలిస్తూ, గ్యాస్‌ను వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని సూచించారు. అలాగే విద్యార్థులకు వేడి వేడి భోజనం అందించాల్సిందిగా తెలిపారు.డైనింగ్ హాల్‌లో విద్యార్థులు భోజనం ముందు, తర్వాత పరిశుభ్రత పాటించాలని, వంటగదిని నిరంతరం శుభ్రంగా ఉంచాలని ప్రిన్సిపాల్ మరియు వంట సిబ్బందికి సూచించారు. కూరగాయలు, ఆకుకూరలను శుభ్రమైన ప్రదేశాల్లో కడిగి వంటకు ఉపయోగించాలని ఆదేశించారు.విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.

# అంత్యోదయ సిద్ధాంతంతో ముందుకెళ్తాశీ.

-బీజేపీ జిల్లా అధ్యక్షులు-డా"నాగం వర్షిత్ రెడ్డి




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 6 .(లోకల్ గైడ్)భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈరోజు నల్లగొండ జిల్లా కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డా"నాగం వర్షిత్ రెడ్డి పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించడం జరిగింది.భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా బీజేపీ పార్టీ జెండా ఆవిష్కరణలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.కార్యక్రమం లో భాగంగా నల్గొండ జిల్లాలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ స్థాపక నేతలు ప్రముఖ నాయకుల చిత్రాపటలకు పుష్పాంజలి ఘటించడం జరిగింది .డా"శ్యామప్రసాద్. ఆశయాలతో,అంత్యోదయ సిద్ధాంతంతో ముందుకు వెళ్తున్న పార్టీ,జనసంఘ్ నుండి అభివృద్ధి చెందిందని . మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజపేయ్..లాల్ కృష్ణ ఆధ్వని గారు పార్టీ నిర్మాణం కోసం తమ జీవితం మొత్తం కష్టపడ్డారని అని అన్నారు .శ్యామా ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై...దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతావాదానికి కట్టుబడి...పంక్తిలో చివరి వ్యక్తికి తొలి ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ స్ఫూర్తితో..."సబ్ కా సాద్,సబ్ కా వికాస్"..,"సబ్ కా విశ్వాస్,సబ్ కా ప్రయాస్..."నినాదమే విధానంగా...అటల్ జీ ,అద్వానీ అగ్రనేతల మార్గదర్శనంతో... నరేంద్ర మోదీ నేతృత్వంలో భరతమాత కీర్తి శిఖరాలను విశ్వావ్యాప్తంగా వ్యాప్తి చేసే యజ్ఞంలో భాగమైన..బిజెపికార్యకర్తలకు,అభిమానులు,మద్దతుదారులకు,భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ సిద్ధాంతాలు జాతీయత, సుశాసనం, అభివృద్ధి ఇవి కేవలం మాటలు మాత్రమే కాదు, మనం నిత్యం పాటించే విలువలు. ఈ విలువలతోనే మన పార్టీ ప్రజల విశ్వాసాన్ని సంపాదించింది. నరేంద్ర మోదీ నాయకత్వంలో, భారతదేశం ప్రపంచ వేదికపై మరింత గౌరవాన్ని పొందుతోంది. డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాల ద్వారా దేశాన్ని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళు_న్నారు.ఈ ఆవిర్భావ దినోత్సవం మనకు ఒక గుర్తింపు మన బాధ్యతలను మరింత నిబద్ధతతో నిర్వర్తించాలని,దేశ సేవే మన ధ్యేయం, ప్రజల సంక్షేమమే మన లక్ష్యమని తెలిపారు . మనమందరం కలిసి బీజేపీ ఆశయాలను ప్రజలల్లోకి బలంగా తీసుకెళ్లి, భారతదేశాన్ని మరింత శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దుదాం అని అన్నారు.బీజేపీ ఆవిర్భావ దినోత్సవం పార్టీ చరిత్రను గుర్తుచేసే రోజు మాత్రమే కాదు, దేశ అభివృద్ధికి తమ కట్టుబాటును పునరుద్ఘాటించే సందర్భం కూడా. నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో, బీజేపీ పార్టీ భారత రాజకీయాల తో పాటు ప్రపంచం లోనే ముఖ్యమైన స్థానం సంపాదించిందని అన్నారు .భారతీయ జనతా పార్టీ మాత్రమే దేశ ప్రజలకు సురక్షితమైన, సూపరిపాలన అందించగలదని, నేడు ప్రపంచ దేశాలన్నీ యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాలతో సతమతమవుతుంటే, మన దేశం మాత్రం గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమర్థవంతమైన పరిపాలనలో శాంతియుతంగా, అన్ని రంగాల్లో అగ్రగామిగా దూసుకువెళుతోంది" అని కొనియాడారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, దేశ ప్రయోజనాలే పరమావధిగా పనిచేస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని, కార్యకర్తలంతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట నాయకులు, జిల్లా నాయకులు,వివిధ మోర్చాల నాయకులు, జాతీయవాదులు, అభిమానులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో చట్టం చుట్టమైందా? అశ్వారావుపేటలో అడ్డగోలుగా 1/70 చట్టం ఉల్లంఘన!

**నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల నిర్మాణం!**

**బినామీల పేర్లతో పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు!**

**మౌనంగా ఉన్న యంత్రాంగం!గిరిజన హక్కులకు తిలోదకాలు!**

**తహసీల్దార్‌కు ఆదివాసీ గిరిజన సంక్షేమ సంఘం వినతి.**

అశ్వారావుపేట, లోకల్ గైడ్ : ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల రక్షణ కవచంలా ఉండాల్సిన చట్టాలు కాగితాలకే పరిమితమవుతున్నాయా? నిబంధనల పేరుతో గిరిజనులను నియంత్రించే యంత్రాంగం, గిరిజనేతరుల అక్రమ నిర్మాణాల దగ్గరకు వచ్చేసరికి కళ్లు మూసుకుంటోందా? అంటే అవుననే అంటోంది అశ్వారావుపేట ఆదివాసీ గిరిజన సంక్షేమ సంఘం. అశ్వారావుపేట మండలంలో 1/70 చట్టం మరియు పీసా చట్టాలను తుంగలో తొక్కుతూ జరుగుతున్న అక్రమాలపై సోమవారం ఆ సంఘం అధ్యక్షులు పాయం దుర్గారావు ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.నిబంధనల ఉల్లంఘనల



పర్వంవినాయకపురం, ఆసుపాక రెవెన్యూ పరిధిలో ఏజెన్సీ చట్టాలను బేఖాతరు చేస్తూ గిరిజనేతరులు భూ క్రయవిక్రయాలు జరపడమే కాకుండా, భారీ ఎత్తున వ్యాపార సముదాయాలను నిర్మిస్తున్నారని సంఘం నేతలు ఆరోపించారు. ఏజెన్సీ ఏరియాలో గిరిజనేతరులు ఇల్లు కట్టుకోవడానికే పరిమితులు ఉండగా, ఏకంగా జి ప్లస్ వన్, జి ప్లస్ టు, జి ప్లస్ త్రీ, తరహాలో బహుళ అంతస్తుల మేడలు ఎలా వెలుస్తున్నాయని వారు ప్రశ్నించారు. ఈ నిర్మాణాలకు పంచాయతీ అధికారులు ఏ ప్రాతిపదికన అనుమతులు ఇచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



## బినామీల రాజ్యమేలుతోంది!

నిరుపేద గిరిజనుల పేర్లను అడ్డం పెట్టుకుని బినామీల ద్వారా పెట్రోల్ బంకులు, ఫంక్షన్ హాళ్లు, రైస్ మిల్లులు నిర్మిస్తూ వ్యాపార సామ్రాజ్యాలను విస్తరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల కళ్లముందే ఇన్ని అక్రమాలు జరుగుతున్నా, వారుచూసీ చూడనట్లు వ్యవహరించడం వెనుక ఉన్న మతలబు ఏమిటని వారు ప్రశ్నించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంలో యంత్రాంగం విఫలమైందని విమర్శించారు.అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలుఏజెన్సీ ఏరియా చట్టాలైన పీసా మరియు 1/70 యాక్టులను గాలికి వదిలేసి, గిరిజనేతరులకు పరోక్షంగా సహకరిస్తున్న అధికారుల తీరుపై గిరిజన లోకం మండిపడుతోంది. మా భూములను రక్షించాల్సిన అధికారులే అక్రమాలకు వంత పాడటం దుర్మార్గం అని పాయం దుర్గారావు మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, ఆయా గ్రామాల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తనిఖీ చేసి, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# రబీ ధాన్యం కొనుగోలు వై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ .

ధాన్యం సేకరణలో సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ లోని ఫోన్ నెంబర్ 99634 0 7064 కు తెలియజేయాలి. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 6. ( లోకల్ గైడ్). 2025- 26 రబీ ధాన్యం సేకరణ ప్రారంభమైనందున ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లోని ఫోన్ నెంబర్ 9963407064 నెంబర్ కు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం ఆయన జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో రబీ ధాన్యం కొనుగోలుపై ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను ప్రారంభించారు.రాష్ట్ర ప్రభుత్వం రబీలో రైతులు పండించిన ధాన్యానికి క్వింటాలకు గ్రేడ్ "ఏ" రకానికి 2389/- రూపాయలు, సాధారణ రకానికి 2369/- రూపాయల కనీసం మద్దతు ధరను ప్రకటించిందని, ఇదే కాకుండా సన్నధాన్యానికి ప్రోత్సాహంగా క్వింటాల్ కు 500/- రూపాయలు బోనస్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, దాన్యంలో ఎలాంటి తాలు,తరుగు, తేమ వంటివి లేకుండా చూసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలతో పాటు, టార్పాలిన్లు, అన్ని రకాల సదుపాయాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ధాన్యం అమ్మకంలో సమస్యలుంటే పైన పేర్కొన్న కంట్రోల్ రూమ్ కు ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని ఆయన రైతులకు సూచించారు.

# ఫిర్యాదుల విభాగానికి వచ్చే ఫోన్ నెంబర్లు

అశ్వారావుపేట, ఏప్రిల్ 06:( లోకల్ గైడ్).ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి, పేద గిరిజనులకు దక్కాల్సిన భూములను గిరిజనేతరులు కాజేస్తున్న వైనం అశ్వారావుపేట మండలంలో వెలుగుచూసింది. తిరుమలకుంట రెవెన్యూ గ్రామ పరిధిలో జరుగుతున్న ఈ భూ అక్రమాలపై అశ్వారావుపేట ఆదివాసీ గిరిజన సంక్షేమ సంఘం మండల కమిటీ సమరశంఖం పూరించింది. సంఘం అధ్యక్షులు పాయం దుర్గారావు నేతృత్వంలో సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసి సంఘం నేతలు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలకుంట రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 631/36 లో సుమారు 10.00 ఎకరాల భూమి ములకలపల్లి మండలం గండిప్రోలు గ్రామానికి చెందిన పాయం వెంకయ్య తండ్రి ముత్తప్ప అను గిరిజనుడికి కేటాయించబడింది. అయితే, ఆ భూమిపై ఎటువంటి హక్కులు లేని ఇతరుల పేర్లతో దొంగ పట్టాలు సృష్టించి, తప్పుడు మార్గాల్లో గిరిజనేతరులకు విక్రయించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. 1/70 చట్టం మరియు ఏజెన్సీ నిబంధనల ప్రకారం గిరిజన ప్రాంతాల్లోని భూమిని గిరిజనేతరులకు విక్రయించడం లేదా బదలాయించడం పూర్తిగా నిషిద్ధం. కానీ, తిరుమలకుంటలో ఈ 10 ఎకరాల భూమిని పాయం వెంకయ్య నుండి గిరిజనేతరుడైన పానుగంటి శ్రీను తండ్రి సత్యనారాయణ అనే వ్యక్తికి అక్రమంగా విక్రయించారని, ఇది చట్ట విరుద్ధమని పాయం దుర్గారావు పేర్కొన్నారు. గిరిజన భూములను కాపాడాల్సిన రెవెన్యూ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. విక్రయాలు నిలిపివేయాల్సింది పోయి, రికార్డుల్లో మార్పులు చేర్పులు జరగడం వెనుక భారీ కుట్ర దాగి ఉందని సంఘం నాయకులు ఆయన దుర్గారావు మండిపడ్డారు. గిరిజనులకు చెందాల్సిన భూములను అక్రమంగా అనుభవిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమంగా జరిగిన భూ క్రయవిక్రయాలను వెంటనే రద్దు చేయాలని, సదరు 10 ఎకరాల భూమిని సర్వే చేయించి, అర్హులైన ఆదివాసీ గిరిజనులకే అప్పగించాలని, 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి, అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదివాసి సంఘం అధ్యక్షులు పాయం దుర్గారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మరియు గిరిజన రైతులు పాల్గొని, తమకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు.

## ప్రజలకు అందించిన నిర్విరామ సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

దీర్ఘకాలంగా ప్రభుత్వ సేవలు అందించి రిటైర్ అయిన వారికి ఘనంగా వీడ్కోలు

మార్చి మాసంలో (8) మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఏప్రిల్ -06:లోకల్ గైడ్ :-ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించి, పదవి విరమణ పొందిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మార్చి నెలలో పదవీ విరమణ పొందిన (8) మంది ఉద్యోగుల కోసం సోమవారం ప్రజావాణి అనంతరం ఏర్పాటు చేసిన రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొని ఉద్యోగుల సేవలను కొనియాడారు.ఖమ్మం బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేసిన బి. అరుణ్ కుమార్, మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేసిన బి. జయదాస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిపిఎంఓగా పని చేసిన ఎండి. అప్జల్ మియా, ఎంపిహెచ్ఈఓ గా పనిచేసిన ఎంవి. నరసింహా రావు, ట్రైబల్ శాఖ పరిధిలో హెచ్ పిగా పని చేసిన ఎస్.కే. ఆసిఫ్ మియా, హౌసింగ్ శాఖ కొణిజెర్ల ఏఈ గా పని చేసిన ఐ. ఉమేశ్వర్, రఘునాథ పాలెం తహసిల్దార్ కార్యాలయం లో చైన్ మ్యాన్ గా పనిచేసిన డి. అమృతమ్మ, ఎస్సి సంక్షేమ శాఖ పరిధిలో ఓఎస్ గా పని చేసిన డి. ఎలిశమ్మ పదవి విరమణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజలకు సేవలు నిర్విరామంగా అందించి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ తర్వాత జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, రిటైర్మెంట్ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం :లోకల్ గైడ్ :ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామానికి చెందిన కే. నరేందర్ ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 58 ప్రకారం ఎస్సీ కాలనీ లో ఇండ్ల స్థలం క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నానని, స్థలం పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మల్లారం గ్రామానికి చెందిన జి. దేవిశ్రీ, సింగరేణి మండలం ఉసిరికాయల పల్లి రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 548 లో తమ అత్తమామకు భూమి ఉందని, అత్తమామల మరణాంతరం తన భర్త కూడా మరణించారని, ఆ భూమి జాతీయ రహదారి నిర్మాణం కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని, తమ భర్తకు రావలసిన నష్టపరిహారం తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ జి విభాగం పర్యవేక్షకులకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఏన్కూరు మండలం బద్రుతండ, ఒంటి గుడిసె గ్రామ ప్రజలు గ్రామ పరిధిలో గుట్టల నుండి అక్రమంగా జరుగుతున్న మట్టి తవ్వకాలను నిలిపివేసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, భూగర్భ శాఖ సహాయ సంచాలకులకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కారుమంచి శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలి

........జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రికొత్తగూడెం, లోకల్ గైడ్ : ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖాధికారి రవీంద్రనాథ్‌లతో కలిసి కలెక్టర్ ప్రజల వినతిపత్రాలను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార



ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు.

### ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు

కొత్తగూడెం సన్యాసి బస్తీకి చెందిన ఉమామహేశ్వరి 54 శాతం వికలాంగతతో పెన్షన్ పొందుతూ ఉండగా, గత కొన్ని నెలలుగా పెన్షన్ నిలిచిపోయినట్లు తెలిపారు. వికలాంగుల సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసినప్పటికీ ఇప్పటివరకు పెన్షన్ పునరుద్ధరణ కాలేదని పేర్కొన్నారు. కుటుంబ పోషణ భారంగా మారిందని తెలియజేస్తూ పునరుద్ధరణ చేయాలని కోరారు. ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల కోసం డీఆర్‌డీఓకు ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన బానోతు తోలచంద్ తనకు కంపార్ట్‌మెంట్ నెం.17లో 5.19 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నప్పటికీ ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా బుక్ ఇప్పటివరకు అందలేదని తెలిపారు. ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల నిమిత్తం జిల్లా అటవీ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. సుజాతనగర్‌కు చెందిన నునావత్ కుమార్ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొని నాలుగు నెలలు గడిచినా మంజూరు కాలేదని, కుటుంబ పోషణ కష్టంగా మారిందని తెలిపారు. ఈ దరఖాస్తును పరిశీలించి తగు చర్యల కోసం జిల్లా పౌర సరఫరాల అధికారికి ఎండార్స్ చేశారు. ఇల్లందు మండలం మర్రిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పది గ్రామాల ఆదివాసీ ప్రజలు ప్రభుత్వ వైద్యశాల లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా రాత్రివేళ వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుపుతూ, గ్రామంలో వైద్యశాల ఏర్పాటు చేయాలని కోరగా, ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఎండార్స్ చేశారు. ఇల్లందు మండలం అశోక్‌నగర్ గ్రామానికి చెందిన ఎల్లబోయిన రాణి పీజీ వరకు చదివి నిరుద్యోగిగా ఉన్నానని, ఔట్‌సోర్సింగ్‌లో ఉపాధి కల్పించాలని కోరారు. ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పాఠశాలలు, వసతి గృహాలలో మెనూ ప్రకారం ఆహారం అందించడం జరగడం లేదని గుర్తించినట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు, పాఠశాలలు మరియు వసతి గృహాల పర్యవేక్షణ అధికారులు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యాసంస్థలపై ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షణ చేపట్టాలని, ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. వారంలోపల జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఉన్న లోపాలను గుర్తించి సరిచేయాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. అలాగే ప్రజావాణి కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారులు హాజరు కాకపోవడంపై గల కారణాలు ఆరా తీసి , ఇకపై తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు తక్షణ చర్యలు తీసుకుని స్పందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారులు ఏప్రిల్ 18న ఛలో హైదరాబాద్ జయప్రదం చేయండి

డాక్టర్ శీలం పాపారావు ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారుకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ శీలం పాపారావు డిమాండ్ చేశారు . ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ శీలం పాపారావు కు ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా కార్యాలయంలో జిల్లా కన్వీనర్ డాక్టర్ పాలకుర్తి కృష్ణ , మీడియా కన్వీనర్ మంద వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో మలిదశ ఉద్యమంలో ఉద్యమ కారులే కీలకమని రాష్ట్ర సాధన కోసం అనేక కేసులు ఎదుర్కొని కేసుల పాలై జైలు జీవితాలు గడిపిన ఉద్యమ కారుల పోరాట ఫలితంగా వచ్చిన తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ కారులను విస్మరించడంతో గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని తెలిపారు . గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తోందన్నారు . ఇప్పటికైనా తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు . ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 18న తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యమ కారులు ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని ఉద్యమ కారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమ కారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ తెలంగాణ ఉద్యమ కారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పగడాల నరేందర్ , శింగు , మొగిలి నాగేశ్వరరావు , కొమ్ము ఉపేందర్ , నాగసాయి , బట్టు నాగేందర్ , నర్సింహారావు , ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరివి ధనలక్ష్మి , కొమ్ము లక్ష్మి , పసుపులేటి సోవమ్మ , నిమ్మతోట రోజా , బొడ్డు గ్లోరీ , దురిసెట్టి స్వప్న తదితరులు పాల్గొన్నారు .

## ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజావాణి కార్యక్రమం



ఖమ్మం :లోకల్ గైడ్ :మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ హాజరయ్యారు.ఈ సందర్భంగా మేయర్ ప్రజల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను ఆత్మీయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ శ్రీనివాస్, సహాయ కమిషనర్ అనిల్ కుమార్, ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్, పబ్లిక్ హెల్త్ ,రెవెన్యూ అధికారులు ఇతర శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం.





మిర్యాలగూడ ఏప్రిల్ 6 (లోకల్ గైడ్ తెలంగాణ ) సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాలుగో వార్డ్ కు సంబంధించిన ఆవుల వెంకన్న 60,000, సంద్ర గిరి 27,500, మేక సరోజ భర్త వీరయ్య 39000 కు సీఎం రిలీఫ్ ఫౌండ్ చెక్కులను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ సుధా బాలు, నాలుగో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చల్లా నాగమ్మ, వెంకన్న యాదవ్ చేతుల మీదగా లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగింది.

## ఇల్లెందు రోడ్డులో ఫుట్‌పాత్ నిర్మాణ పనుల పరిశీలన ---మేయర్.



ఖమ్మం :లోకల్ గైడ్ :కార్పొరేషన్ అభివృద్ధిలో భాగంగా ఇల్లెందు రోడ్డులోని రెండోవ డివిజన్ బల్లెపల్లి ప్రాంతంలో చేపట్టిన ఫుట్‌పాత్ నిర్మాణ పనులను నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ పనుల పురోగతిని పరిశీలించి, నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు సౌకర్యవంతంగా నడిచే మార్గాలు కల్పించడం కోసం ఫుట్‌పాత్ నిర్మాణం ఎంతో అవసరమని పేర్కొన్నారు.మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి సుమారు రూ.2 కోట్ల వ్యయంతో ఈ ఫుట్‌పాత్ నిర్మాణం చేపడుతున్నామని ఏ ఈ యాకూబ్ వలిగో తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈ ధరణి కుమార్ తో పాటు వర్క్ ఇన్స్పెక్టర్ రామయ్య, పాల్గొన్నారు.

## పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిత్యం అందుబాటులో ఉండాలి

డయల్ 100 తో బాధితులకు అండగా ఉండాలి

మణుగూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్



భద్రాద్రికొత్తగూడెం, లోకల్ గైడ్ : జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ సోమవారం మణుగూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని




తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మాణంలో ఉన్న మణుగూరు పోలీస్ స్టేషన్ భవనాన్ని కూడా ఈ సందర్భంగా ఎస్పీ పరిశీలించారు. పాత పోలీస్ క్వార్టర్స్ పరిసరాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సీఐ నాగబాబు, ఎస్సై శ్రావణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ మద్దతు ధర రాకపోవడంతో పడవ రేవు వేలంపాట రెండోసారి విఫలం

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తదుపరి చర్యలు ఎంపీడీవో



చర్ల : లోకల్ గైడ్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలో ఉన్న పెద్దపెల్లి గ్రామపంచాయతీలో శనివారం నిర్వహించిన మొదటి పడవ రేవు వేలంపాట వాయిదా పడగా, సోమవారం రెండోసారి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈదయ్య పాల్గొన్నారు.మొదట నిర్వహించిన వేలంపాటలో పాటదారులు రూ. 7 లక్షల 60 వేల వరకు ధర పలికినప్పటికీ, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రాకపోవడంతో ఆ వేలం వాయిదా పడింది. అనంతరం సోమవారం నిర్వహించిన రెండో వేలంపాటలో భీమరాజు రూ. 7 లక్షల 90 వేల వరకు పాట పాడారు. అయినప్పటికీ, మద్దతు ధరకు చేరుకోకపోవడంతో ఈ వేలంపాట కూడా మళ్లీ వాయిదా పడింది.ఈ సందర్భంగా ఎంపీడీవో ఈదయ్య మాట్లాడుతూ, ఈరోజు అత్యధికంగా పాట పాడిన వ్యక్తి డిపాజిట్‌ను గ్రామపంచాయతీలోనే ఉంచుతామని, మిగిలిన వారి డిపాజిట్లు తిరిగి చెల్లిస్తామని తెలిపారు. అలాగే, ఎక్కువ పాట పాడిన వ్యక్తి వివరాలను రెండు రోజుల్లో డీపీవో అధికారికి పంపిస్తారని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 4వ సారి వేలంపాట నిర్వహించే అవకాశం ఉండదన్నారు. మొదటి, రెండోసారి పాటలలో ఎవరైతే ఎక్కువ ధర పలికారో వారికి రేవు హక్కులు ఇవ్వాలని డీపీవో ఆదేశిస్తే, వారికి కేటాయిస్తామని తెలిపారు. పాటదారులు డీపీఓ సూచనల మేరకు మళ్లీ వేలంపాట 3వ సారి నిర్వహించమని పేర్కొంటే పాట మళ్ళీ పెడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ సామ్రాజ్యం, సర్పంచ్ కనితి రామకృష్ణ, ఉప సర్పంచ్ భూపతి రాజు నరసింహారాజు, భూపతి నారాయణరాజు, వార్డు సభ్యులు, గ్రామస్థులు, పాటదారులు పాల్గొన్నారు.

## కేశంపేటలో ఘనంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్లు, పండ్లు పంపిణీ చేసిన

కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెపిన కేశంపేట్ మండల సర్పంచులు,మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు

( లోకల్ గైడ్ షాద్ నగర్) నిరంతరం ప్రజల్లో ఉండే నాయకుడు ఎమ్మెల్సీ నవీన్ అన్న పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేసి కేశంపేట్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ సర్పంచులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,బిఆర్ఎస్ నాయకులు కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నవీన్ అన్న నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడుగా పేరు సంపాదించుకున్నాడని అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడే నాయకుడని,నవీన్ అన్న బిఆర్ఎస్ అభివృద్ధికి మరియు నాయకుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తాడని వారు అన్నారు.ఈ వేడుకలలోలింగంధన సర్పంచ్ నాగిళ్ల వెంకటేష్,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి, తూర్పుగడ్డ సర్పంచ్ తౌర్య నాయక్, భైరాఖాన్ పల్లి సర్పంచ్ తనయుడు శివ యాదవ్, మాజీ సర్పంచ్ లు తలసాని వెంకట్ రెడ్డి, యారం శేఖర్ రెడ్డి,తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,ఆంజనేయులు యాదవ్,ప్రభాకర్ రెడ్డి,రాములు, కృష్ణయ్య,పాపిరెడ్డి గూడ డిప్యూటీ సర్పంచ్ తాండ్ర జ్యోతి నరేందర్ రెడ్డి,లెమామిడి డిప్యూటీ సర్పంచ్ ప్రమోద్ రెడ్డి,కొత్తపేట డిప్యూటీ సర్పంచ్ దర్శన్,ఇప్పల పల్లి సురమోని పద్మ సహదేవ్,మాజీ ఉపసర్పంచ్ దశరథం మాజీ ఎంపీటీసీలు యాదయ్య, రాంచందర్ నాయక్, జగన్ రెడ్డి,రామ్ రెడ్డి, పల్లాటి కృష్ణయ్య,నాగరాజు నరేందర్.జి, అబ్బి శ్రీను, మ్యాదరి ప్రవీణ్,చిన్న నాయక్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్



లోకల్ గైడ్ కామారెడ్డి ఏప్రిల్ 6ఆరోగ్య వారోత్సవాల్లో మొదటి రోజు కాలేజ్ ఆఫ్ డెయిరీ టెక్నాలజీ నుంచి ఇంధిరా గాంధీ స్టేడియం వరకు ఈట్ రైట్ వకాతాన్ నిర్వహించారు. ఈ వకాతాన్‌కు డిఎంహెచ్ఓ, కాలేజ్ ఆఫ్ డెయిరీ టెక్నాలజీ అసోసియేట్ డీన్, మెడికల్ అఫిసర్స్, ఎఫ్ఎస్డిఓ, ఎఫ్ఎస్ఓ, డెయిరీ టెక్నాలజీ కాలేజీ విద్యార్థులు, సిబ్బంది, అనేకమంది ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు హాజరయ్యారు. మధ్యాహ్నం ాాఅస్త్రుఅఖ్హుఎఅ టీచర్లకు, ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లకు, రెసిడెన్షియల్ హాస్టల్ వంటవాళ్లకు, స్ట్రీట్ ఫుడ్ వెండర్స్‌కు ఐడిఓసి హాలులో ఫోస్టాక్ ట్రైనర్ యశోద ఫోస్టాక్ శిక్షణ నిర్వహించారు. వారికి ఫోస్టాక్ సర్టిఫికెట్లు జారీ చేస్తారు. ాాఅస్త్రుఅఖ్హుఎఅ టీచర్లకు, ఇతర ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లకు రిజిస్ట్రేషన్ మేళా కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్, డిఎంహెచ్ఓ, ఎఫ్ఎస్డిఓ, ఎఫ్ఎస్ఓ హాజరయ్యారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేవైఎం రాష్ట్ర అదనపు కార్యదర్శి వంశీకృష్ణ



(లోకల్ గైడ్ షాద్ నగర్) భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఫరూక్నగర్ మండలం అన్నారం గ్రామం పోలింగ్ బూత్ (193) లో బూత్ అధ్యక్షుడు బొక్క కృష్ణయ్య ఏర్పాటు చేసిన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వంశీకృష్ణ మాట్లాడుతూ... ముందుగా భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తలకు 46వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మనమందరం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలం అయినందుకు గర్వించాలి అని అన్నారు, మరియు పార్టీ ఏ ఆశయాలతో సిద్ధాంతాలతో ఆనాడు శ్యామాప్రసాద్ ముఖర్జీ స్థాపించారో ఆ ఆశయాల కోసం మనం ప్రతి ఒక్కరం కలిసికట్టుగా పార్టీకి పనిచేయాలని పిలుపునిచ్చారు, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని అన్నారు,అలాగే ప్రతి సామాన్య కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడు అయ్యేటటు వంటి పార్టీ ఇది ఒకటే పార్టీ ఉందని చెప్పారు, నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సామాన్య ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందు దేశం తర్వాత పార్టీ చివరికి నేను అన్న ఆలోచనతో పార్టీ పనిచేస్తుందని తెలిపారు, దేశసేవ త్యాగం నిబద్ధతకు నిలువుటద్దం భారతీయ జనతా పార్టీ అని అన్నారు, గత 2014 నుండి ఇప్పటివరకు దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతూ ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్న మన ప్రధానమంత్రిగారిని మనం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు, మన భారతదేశం వైపు ఈరోజు ప్రపంచ దేశాలు చూస్తున్నాయి అంటే దానికి కారణం భారతీయ జనతా పార్టీయే, అందుకోసం మన గ్రామంలో మరియు మన నియోజకవర్గంలో మన తెలంగాణ రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి మనం అహర్నిశలు కష్టపడి పార్టీని పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే కాలంలో తెలంగాణ గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయడానికి ప్రతీ కార్యకర్త సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇన్చార్జి ఎస్సీ మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎస్ శివశంకర్ , ఎస్టి మోర్చా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జె వినోద్ నాయక్ , జిల్లా నాయకులు రొద్ద ప్రశాంత్ గౌడ్, సీనియర్ నాయకులు బొక్క శ్రీను , జె. సురేష్ నాయక్ ,కృష్ణాజి , చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ నెలాఖరులోగా 10 వేల ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి....

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఇందిరమ్మ ఇళ్లపై మిషన్ మోడ్‌లో పని చేయాలి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, ఏప్రిల్ -06:లోకల్ గైడ్ :జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తయిన ఇండ్లను గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం తీసుకుందని, జిల్లాలో మొత్తం 16 వేల 495 గృహాలు మంజూరయ్యాయని తెలిపారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఫీల్డ్ విజిట్స్‌లో అనేక మండలాల్లో ఇందిరమ్మ ఇళ్లపై సరైన దృష్టి లేదని, పనుల పురోగతి తక్కువగా ఉందని గమనించామని తెలిపారు. ప్రజావాణిలో గృహాలపై ఎక్కువ సంఖ్యలో వినతులు రావడం మండలాల్లో పనితీరును సూచిస్తోందని అన్నారు. ఇసుక సమస్య కూడా ప్రస్తుతం పరిష్కారమైందని, ఇక పనుల పురోగతి గణనీయంగా పెరగాలని ఆదేశించారు.ప్రస్తుతం జిల్లాలో 9 వేల 217 ఇళ్లు స్లాబ్ దశలో ఉండగా, సుమారు 2 వేల ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. ఏప్రిల్ నెలాఖరులోగా కనీసం 8 వేలు స్లాబ్ దశలో ఉన్న ఇళ్లను పూర్తిచేసి, మొత్తం 10 వేల ఇళ్ల గృహ ప్రవేశాలు నిర్వహించడం తక్షణ లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు.అన్ని మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు స్లాబ్ దశలో ఉన్న ఇళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ నెలాఖరులోగా 10 వేల ఇళ్ల గృహ ప్రవేశాల లక్ష్యాన్ని సాధించేందుకు వారాల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ఏప్రిల్ 10, 17, 24, 30 తేదీలను సమీక్ష రోజులుగా నిర్ణయించి వారం, వారం జరిగిన పురోగతిని సమీక్షిస్తామని, బిల్లుల చెల్లింపుల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సమన్వయంతో మిషన్ మోడ్‌లో పని చేయాలని సూచించారు.గుడిసెల రహిత తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ, జిల్లాలో గుడిసెలను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండలాల వారీగా గుడిసెల గుర్తింపు సర్వేను థర్డ్ పార్టీ ద్వారా ఆడిట్ చేస్తామని, తప్పులు ఉంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు గుడిసెలపై సరైన సమాచారం వెంటనే సేకరించాలని ఆదేశించారు.గుడిసెలలో నివసిస్తున్న వారిని, టార్పాలిన్ కవర్ల క్రింద నివసించే వారిని, హోమ్ లెస్ వారిని గుర్తించాలని సూచించారు. ఈ సర్వే ఖచ్చితంగా నిర్వహించి 2 రోజుల్లోపు తుది నివేదిక సమర్పించాలని ఆదేశించారు. గుడిసెల గుర్తింపు అనంతరం, మొదటి దశలో ఇళ్లు నిర్మించని లబ్ధిదారుల వద్ద మిగిలిన ఇళ్లను గుడిసెలలో నివసించే వారికి కేటాయించా లని సూచించారు.జిల్లాలో సుమారు 1,943 గృహాలు ఇప్పటి వరకు ప్రారంభం కాలేదని పేర్కొన్న జిల్లా కలెక్టర్, అందులో 252 గృహాలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా పేద లబ్ధిదారులు ప్రారంభించ లేకపోయారని, మొదటి దశలో గృహాలు మంజూరై కూడా ఆర్థిక సమస్యల వల్ల పనులు ప్రారంభించ లేకపోయిన 252 గుడిసెల లబ్ధిదారుల ఇళ్లను ఒక వారం లోపు వెంటనే ప్రారంభించాలన్నారు. ఇందు కోసం రుణాలను మంజూరు చేసి, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, పిడీ హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టు వదలని విక్రమార్కుడిలా ముందుకు సాగుతున్న కెపి జర్నలిస్ట్ (ఖాజా పాషా) కేపీకి నా సినిమాల్లో అవకాశం

ప్రముఖ సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్..



( లోకల్ గైడ్ షాద్ నగర్)జైలులో పెట్టి నిర్బంధించారు.. కేసులు పెట్టి వేధించారు.. అయినా పట్టువదలని విక్రమార్కుడులా ముందుకు సాగుతూనే ఉన్నాడు.. జర్నలిస్ట్ ఖాజపాషా (కేపీ) మొండోడు.. ఎవరి మాట వినడు.. అంటూ సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేష్ ప్రశంసించారు. షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ కేపీ, శ్యామల దంపతుల జన్మదినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన సినీ నిర్మాత బండ్ల గణేష్ జన్మదిన వేడుకల సందర్భంగా మాట్లాడుతూ.. షాద్ నగర్ కంట్రీ సైడ్ క్లబ్ రిసార్ట్ లో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల సందర్భంగా మాట్లాడుతూ.. భవిష్యత్తులో కేపి రాష్ట్ర స్థాయిలో నాయకుడు అయినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదని అన్నారు. భవిష్యత్తులో తన సినిమాలో జర్నలిస్ట్ కేపీకి తప్పకుండా అవకాశం ఉంటుందని అన్నాడు. అనుకున్న లక్ష్యం కోసం ప్రాణాలను కూడా లెక్కచేయని కేపీ లాంటి వ్యక్తులను కాపాడుకోవాల్సిన అవసరం, బాధ్యత అందరి పైన పైన ఉందన్నారు. కేపీలో ఎన్నో కలలు దాగి ఉన్నాయని, అతనికి మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రశంసించారు. కేపీ లాంటి వ్యక్తులకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందని, ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తదితర మిత్ర బృందం ఎల్లప్పుడు తనకు అండగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొనడం విశేషం. జర్నలిస్ట్ కెపికి ఉన్న ప్రతిభ వల్ల అతనికి తన సొంత సినిమాల్లో తప్పకుండా అవకాశం కల్పిస్తానని స్పష్టం చేశారు.

## బీజేపీ బూత్ నూతన కామంటి ఎన్నిక అధ్యక్షులు మామిండ్ల శేఖర్ వాయు కుమార్ గారి అధ్యక్షతన ముల్క శ్రీనివాస్ గారు బీజేపీ జెండా ఆవిష్కరణ చెయ్యటం జరిగింది...



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6:ఈ సందర్భంగా బీజేపీ పట్టణ కార్యదర్శి 6వ వార్డ్ ఇంచార్జ్ ముల్క శ్రీనివాస్ గారు మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీలో కార్యకర్తలే కీలకం అని అన్నారు...దేశంలో అతి పెద్ద పార్టీగా బీజేపీ అవతరించిందని పేర్కొన్నారు...రాష్ట్రంలో 40 లక్షల సభ్యత్వలు చేసి దేశంలో ముందంజలో ఉన్నామని తెలియచేసారు రాష్ట్రంలో 2029లో ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని దిమా వ్యక్తం చేసారు...సబ్బండ వర్గాలు బీజేపీ పార్టీకి అనుగుణంగా పని చేస్తున్నాయని తెలియచేసారు...ప్రతి కార్యకర్త కంకణబద్ధుడై పార్టీ గెలుపు కోసం పని చెయ్యాలని గుర్తు చేసారు...అవసరాల కోసం బీజేపీ పార్టీలోకి వస్తు ఉంటారు పోతు ఉంటారు దేశం కోసం దర్మం కోసం సిద్ధాంతం కోసం పని చెయ్యాలంటే కేవలం బీజేపీలోనే ఉంటారని సూచించారు...యువత రాజకీయాల్లోకి వచ్చి పెను మార్పులు చెయ్యాలని యువతకు పిలిపునిచ్చారు కార్యక్రమంలో బీజేపీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## నిరంతరం సమాజం కోసం పోరాడే వ్యక్తి కేపీ..

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

సీనియర్ జర్నలిస్టు కేపీ జన్మదిన వేడుకల కార్యక్రమం

శ్రీ సరస్వతి కళాపీఠం సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే శంకర్



( లోకల్ గైడ్ షాద్ నగర్)మంచి జర్నలిస్టుగా మాత్రమే కాకుండా మనసున్న వ్యక్తిగా, స్నేహితుడిగా కూడా జర్నలిస్ట్ కెపితో తనకు ఎంతో అనుబంధం ఉందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కేపి దంపతుల జన్మదినోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుగా నిరంతరం సమాజంతో పోరాడే కేపీ లాంటి వ్యక్తులు అవసరమని అన్నారు. వైద్య శాఖలో ఉండి నిరుపేదలకు సేవలు అందిస్తున్న ఆయన సతీమణి శ్యామల పాత్ర కూడా ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇంత చక్కటి కార్యక్రమానికి తనను ఆహ్వానించినందుకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. చక్కని పాటలతో కనువిందు చేస్తున్న శ్రీ సరస్వతి కళా పీఠం నిర్వాహకులను ఆయన మన స్ఫూర్తిగా అభినందించారు. జర్నలిస్ట్ కేపీతో తన రాజకీయ ప్రయాణం విజయవంతంగా కొనసాగిందని, ఇలాంటి వారితో సఖ్యతగా స్నేహంగా ఉండడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతి కళా పీఠం సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ కళాకారులను ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో కళాకారుల కోసం మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. వీరి వెంట మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తో పాటు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## హాస్టల్స్ విద్యార్థులకు ఆహారాన్ని అందించే క్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 06(లోకల్ గైడ్ న్యూస్):ప్రభుత్వం నిర్వహిస్తున్న హాస్టల్స్, రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, పాఠశాలల్లో విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత సంస్థల ఫుడ్ ఇంచార్జులు, కుక్స్, హెల్పర్లకు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సూచించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 6 నుండి 11వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా, ఫుడ్ సేఫ్టీ విభాగం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. “' అనే అంశంపై ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యా సంస్థల ఫుడ్ మేనేజ్‌మెంట్ ఇంచార్జులు, ఫుడ్ హ్యాండ్లర్లకు ఈ శిక్షణ అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఫుడ్ హ్యాండ్లర్లకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ చిన్నచిన్న అజాగ్రత్తల వల్ల ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు జరిగే అవకాశముందని, దీని వలన విద్యార్థుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను నమ్మకంతో హాస్టల్స్, పాఠశాలలకు పంపిస్తున్నారని, వారికి నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందించడం మన బాధ్యతగా భావించాలని అన్నారు.కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నిల్వ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, “ఖీఱతీర్ ×అ ఖీఱతీర్ ూబ” విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఫుడ్ హ్యాండ్లర్లు తరచుగా చేతుల పరిశుభ్రత పాటించడంతో పాటు, వంటగదిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను ఖచ్చితంగా అమలు చేసి, విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో పోషకాహారాన్ని అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య, ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్, ఫుడ్ సేఫ్టీ అధికారి బ్రహ్మాజీ, డెమో వి. అశోక్ రెడ్డి, ట్రైనర్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం, కృషి చేసిన స్వాతంత్ర సమర యోధులు డాక్టర్ బాబు జాగ్జీవన్ రామ్- శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్.

రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ): సమాజంలో అణగారిన అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, స్వతంత్ర సమరయోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. ఆదివారం ఆరాంఘర్ చౌరస్తాలో డాక్టర్ బాబు జగజీవన్ రాం, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమంలో అయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చౌరస్తాలోని విగ్రహానికి పూల మాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ....బాపూజీ చరిత్ర ఎంత చెప్పిన తక్కువేనన్నారు. కేంద్ర మంత్రి గా అనేక పదవులు అనుభవించిన ఆ పదవులకే వన్నె తెచ్చిన గొప్ప మహనీయుడన్నారు. అయన ఆశయ సాధన కోసం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు దాసరి రమేష్, నందిగామ నరసింహ, పోయిల జీవన్ దాస్, వనం నరసింహ మాదిగ, పలుగు చెరువు మహేష్, ఆర్ శ్రావణ్ కుమార్, లలిత్ వర్రీ, ఏ సదాలక్ష్మి, పోతురాజు యాదయ్య, నత్తి ధనుంజయ్, గగన్ పహాడ్ యాదయ్య, జాన్ పాల్, గుడిసె యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సుఖ్ దేవ్ నగర్ లో మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకుని

ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 05( లోకల్ గైడ్ ప్రతినిధి)బంజారాహిల్స్ రోడ్ నెం.4లోని సుఖ్ దేవ్ నగర్ బస్తీలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బస్తీ పంచ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బస్తి కమిటీ నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశంలో వ్యవసాయాన్నిఆధునీకరించటంతో పాటు ఆహార సంక్షోభ సమయంలో దేశాన్ని గట్టెక్కించారని కీర్తించారుపారిశ్రామిక వివాదాల చట్టం, కనీస వేతనాలు, ప్రావిడెంట్ ఫండ్ లాంటి ఎన్నో సంస్కరణలు అమలు చేసిన మహనీయుడని పేర్కొన్నారు. అంతేకాకుండాస్వాతంత్ర సమరయోధుడిగా, రాజకీయవేత్తగా దేశానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా బస్తీప్రతినిధులుస్మరించుకున్నారు. కార్య క్రమంలో బస్తీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అరుంధతి మేధావుల సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు జయంతి

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 5. (లోకల్ గైడ్). నల్లగొండ పట్టణంలోని ఎన్ . జి.కాలేజీ ముందు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,భారత మాజీ ఉప ప్రధాని డా,,బాబు జగజీవన్ రామ్ 119వ,జయంతి కార్యక్రమం సందర్భంగా. అరుంధతీయ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి బాషపాక చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ,వారియొక్క విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లిడా,,బాబు జగజీవన్ రామ్ కార్మికుల కొరకు కర్షకుల కొరకు ఎన్నో గొప్ప సంస్కరణలు తీసుకొచ్చిన గొప్ప మేధావి అని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు వారి ఆశయాలను మా సంఘం ఆధ్వర్యంలో ముందుకు తీసుకెల్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కి నిరంతరం పాటుపడుతామని తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాదారు బాకీ యాదగిరి సభ్యులు శ్రీపతి యాదయ్య ,బర్రె సుదర్శన్ కొంపెల్లి మత్స్యగిరి ,గురుమూర్తి , పాల్గొన్నారు

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com


మంగళవారం - 07 - ఏప్రిల్ - 2026

# డీప్‌ఫేక్స్ కట్టడిపై కేంద్రం కసరత్తు

## ఏఐ కంటెంట్‌కి మార్కింగ్ తప్పనిసరి చేయడంపై దృష్టి

## సోషల్ మీడియాపై బాధ్యత

## ఐటీ నిబంధనలను సవరించేలా ప్రతిపాదనలు




న్యూఢిల్లీ: జెనరేటివ్ ఏఐతో రూపొందించిన కృత్రిమ కంటెంట్ (డీప్‌ఫేక్స్, సింథటిక్ కంటెంట్) నుంచి యూజర్లకు రక్షణ కల్పించే దిశగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) నిబంధనలను సవరించడంపై కేంద్రం దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా 'ఐటీ రూల్స్ 2021'కి కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ పలు సవరణలను ప్రతిపాదించింది. వీటి ప్రకారం అసలు, నకిలీ కంటెంట్‌కి మధ్య వ్యత్యాసాన్ని యూజర్లు సులువుగా గుర్తించేందుకు వీలుగా సింథటిక్ కంటెంట్‌కి లేబులింగ్, స్పష్టంగా తెలిసేలా లేబులింగ్ చేయాల్సి ఉంటుంది. సదరు కంటెంట్‌ను క్రియేట్ చేయడానికి లేదా మార్చడానికి తోడ్పడే సంస్థలకు కూడా ఇది వర్తిస్తుంది. ఇక, 'చట్టవిరుద్ధమైన సమాచారాన్ని' తొలగించాలంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలకు ఆదేశాలు జారీ చేసే అధికారం జాయింట్ సెక్రటరీ అంతకు మించిన స్థాయి గల ప్రభుత్వ సీనియర్ అధికారులు, డీఐజీ అంతకు మించిన స్థాయి గలవారికి మాత్రమే ఉంటుందని కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

మార్కింగ్ చేయాల్సిన బాధ్యత బడా సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలపై (ఎస్ఎస్ఎంఐ) ఉంటుంది. అప్‌లోడ్ చేసిన కంటెంట్.. ఏఐతో తయారు చేసినదా లేదా అనేది యూజర్ల నుంచి ఎస్ఎస్ఎంఐలు డిక్లరేషన్ తీసుకోవాల్సి ఉంటుంది. అంతేగాకుండా,వారిచ్చిన డిక్లరేషన్ నిజమే నా కాదా అనేది కూడా తగు సాంకేతికతను ఉపయోగించి ధృవీక రించుకోవాల్సి ఉంటుంది. విజువల్ అయితే కనీసం 10 శాతం స్థలాన్ని ఆక్రమించేలా, లేదా ఆడియో అయితే ప్రారంభంలోనూ, అది సింథటిక్ కంటెంట్ అని యూజర్లకు

# గ్రోక్ అబద్ధాల్ని బట్టబయలు చేస్తున్న మేధ, వారి పాలిట వరం



కవులు, కళాకారులు, మేధావులు, జర్నలిస్టులు వరుసగా హత్యలకు గురైనందుకు నిరసనగా ఈ దేశంలో పదేళ్ళ క్రితం 'అవార్డు వాపసీ' అనే ఒక కార్యక్రమం జరిగింది. అప్పుడు కూడా ఇదే ప్రభుత్వం అధికారంలో ఉంది. సత్యం కోసం సంఘర్షిస్తున్న ఇలాంటి వారి వెనక ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కూడా నిలబడింది. గ్రోక్ రంగప్రవేశం చేసింది. గ్రోక్ అనే ఇంగ్లిష్ పదానికి అర్థం - ఎవరైనా, ఏదైనా అంశాన్ని లోతుగా అవగతం చేసుకోవడం - అని! ఈ పదాన్ని మొదట రాబర్ట్ ఎ హెన్లీన్ అనే రచయిత, 'అపరిచితుడు ఒక అపరిచిత దేశంలో' అనే తన ఎక్స్ ఏఐ టూల్‌కు 'గ్రోక్' అని పేరు పెట్టుకున్నాడు. మన దేశంలో అబద్ధాలు ప్రచారం చేస్తూ, మత విద్వేషాలు రెచ్చగొడుతూ అధికారంలో కొనసాగుతున్న రాజకీయ పక్షాల బండారాన్ని ఇప్పుడు ఆ గ్రోక్ బయట పెడుతోంది. గత పదకొండేళ్ళలో ఎంతోమంది మేధావులు, రచయితలు, కవులు, కళాకారులు, రైతులు, మహిళలు, బాధ్యత గల పౌరులందరూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉన్నారు. ప్రభుత్వం అణచివేస్తూనే ఉంది. ఇప్పుడు వీరందరి పక్షాన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాట్‌బాట్ రంగంలోకి దిగింది. అధికార పక్షపు అగ్ర నాయకుల అబద్ధాల్ని గ్రోక్ బయటికి తీస్తోంది. ఇప్పుడు గ్రోక్ వారికి ఒక ఛాలెంజ్‌గా మారింది. ప్రతి విషయాన్నీ వక్రీకరించి, అబద్ధపు కథనాలతో దేశ ప్రజల్ని ముఖ్యంగా యువతను తప్పుదారిన నడిపించే కార్యక్రమానికి అడ్డుకట్ట పడింది. గాంధీ, నెహ్రూ కుటుంబాలపై అల్లిన తప్పుడు కథనాలన్నీ పటాపంచలయ్యాయి. కల్పిత కథలు, కుహనా దేశభక్తి జనం తెలుసుకోగలుగుతున్నారు. ఇన్నేళుగా కొందరు కవులూ, రచయితలూ, వక్తలు, చరిత్రకారులు, స్వతంత్ర జర్నలిస్టులు మర్యాదగా, మెత్తగా చెబుతూ ఉంటే జనాల మెదడుకు ఎక్కడం లేదు. ఇప్పుడీ గ్రోక్ ఏం చేస్తుందీ అంటే... దెబ్బకు దెబ్బ అన్నట్లు-సమాచారమందిస్తోంది. నిజాల్ని కుప్పబోస్తోంది. మనిషి కేంద్రంగా సాధిస్తున్న విజయాల ముందు-వైజ్ఞానిక ప్రగతి ముందు- మతం కేంద్రంగా నడిచే దురహంకారుల పాలన ఎంత కాలం సాగగలదూ? తమలోని కుట్రల్ని, కుతంత్రాల్ని రాల్చేసుకుని - మనుషుల్ని ప్రేమించే, గౌరవించే 'మనుషులు' గా మారక తప్పదు! ఒకవేళ ఈ గ్రోక్‌ను బ్యాన్ చేసి నోరు మూయించి అధికారంలో ఉన్నవారు మరిన్ని అరాచకాలకు దిగితే ఎలా? అని బెంబేలు పడాల్సిన పనే లేదు. అప్పుడు సత్యాన్ని సత్యంగా నిక్కచ్చిగా చెప్పే గ్రోక్ లాంటి వెర్షన్లు రూపం మార్చుకుని, మరో పది వస్తాయి. గ్రోక్ ద్వారా నిజాలేమిటో తెలుసుకుంటున్న జనం అబద్ధాలు చెబుతున్న వారి మీదికి తిరగబడొచ్చు. ప్రజా ఉద్యమాలే వచ్చి ప్రభుత్వాల్ని మార్చుకోవచ్చు. ప్రపంచ దేశాల్లో ఎన్నోచోట్ల చూస్తూనే ఉన్నాం కదా? ఏఐ భవిష్యత్తులో ఎలా రూపుదిద్దుకుంటుందో అవివేకులు ఊహించలేరు. వివేకవంతుడి ఊహను, ప్రణాళికను అందుకోనూ లేరు - రాబోయే యుగం, వైజ్ఞానిక దృక్పథం గల పౌరులదీ, వైజ్ఞానికులదీ కాక తప్పదు.

# సరికొత్త ఏఐ తయారీకి బ్లూప్రింట్ సిద్ధం





విభిన్నమైన మూలాధారాల నుంచి సమాచారాన్ని విశ్లేషించి వాస్తవిక ప్రపంచ సమస్యలను మరింత సమర్థవంతంగా పరిష్కరించగల కృత్రిమ మేథ ఆవిష్కరణకు బాటలువేసే 'బ్లూప్రింట్'సిద్ధమైంది. బ్రిటన్‌లోని షెఫీల్డ్ విశ్వవిద్యాలయం, అలాన్ ట్యూరింగ్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు సంయుక్తంగా ఈ బ్లూప్రింట్‌ను రూపొందించారు. ఈ పరిశోధన తాలూకు వివరాలు ప్రఖ్యాత 'నేచర్ మెషీన్ ఇంటెలిజెన్స్'జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. కంటికి కనిపించని, తనకు అర్థంకాని భాష నుంచి సైతం సమాచారాన్ని ఎలాగోలా రాబట్టి దాని సారాన్ని ఒడిసిపట్టే సామర్థ్యంతో కొత్త ఏఐను సృష్టించేందుకు ఈ బ్లూప్రింట్ అక్కరకొస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రస్తుతమున్న ఏఐలు చిత్రాలు, వీడియోలు, వాక్యాలు, శబ్దాలు, సెన్సార్‌లలో ఏకకాలంలో ఏదో ఒకటి, రెండు అంశాల నుంచి మాత్రమే డేటాను సంగ్రహించగలవు. కానీ అన్నిరకాల డేటాను విశ్లేషించేలా మల్టీమోడల్ ఏఐ వ్యవస్థను రూపొందించనున్నారు. దృశ్య, శ్రవణ, పర్యావరణ, పరిసర, సెన్సార్ డేటాలను ఏకకాలంలో విశ్లేషించగలిగితే స్వయంచోదిత కార్ల వంటి వాటిని మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చు. దీంతోపాటే వైద్య, చికిత్స, జన్యు డేటాలను ఏకకాలంలో విశ్లేషించగలిగితే వ్యాధి నిర్ధారణ పరీక్షలతోపాటు ఏఏ ఔషధాల సమ్మేళనం ఎంత మోతాదులో ఖచ్చితత్వంతో పనిచేస్తుందో సులువుగా కనిపెట్టవచ్చు. "భవిష్యత్ విపత్తులు, సుస్థిర ఇంధనం, వాతావరణ మార్పుల వంటి అంశాలకు పరిష్కారాలు వెతకాలంటే విస్తృతస్థాయి డేటాను లోతుగా విశ్లేషించగలగాలి"అనిఈ పరిశోధనకు సారథ్యం వహించిన ప్రొఫెసర్ హైపింగ్ లూ అన్నారు. షెఫీల్డ్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్, మెషీర్ ఇంటెలిజెన్స్ విభాగంలో ఈయన ప్రొఫెసర్‌గా కొనసాగుతున్నారు.

# ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకు.. మెటా కొత్త సెక్యూరిటీ ఫీచర్..!



సోషల్ మీడియా కంపెనీ మెటా ఆన్‌లైన్ మోసాలు అరికట్టేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా కొత్తగా సెక్యూరిటీ ఫీచర్స్‌తో పాటు అవెర్నెస్ టూల్స్‌ను ప్రారంభించింది. ప్రత్యేకంగా సైబర్ మోసాల బారి నుంచి వినియోగదారులను రక్షించడమే లక్ష్యంగా వీటిని తీసుకువచ్చింది. చూజర్లు ఇప్పుడు వాట్సాప్‌లో తెలియని వ్యక్తితో తమ స్క్రీన్‌ను షేర్ చేసిన సమయంలో వార్నింగ్ మెస్సేజ్ వస్తుందని మెటా కంపెనీ పేర్కొంది. చాలా మంది స్కామర్స్ బ్యాంక్ వివరాలు, ఓటీపీలు వంటి సున్నితమైన సమాచారాన్ని తస్కరిస్తారని కంపెనీ చెబుతున్నది. ఈ కొత్త టూల్ అనుమానాస్పద కార్యకలాపాల గురించి యూజర్లకు హెచ్చరికలు చేస్తుంది. మెసెంజర్‌లో ఏఐ ఆధారిత స్కామ్ డిటెక్షన్ సిస్టమ్ ప్రస్తుతం మెటా పరీక్షిస్తోంది. అనుమానాస్పద మెస్సేజ్‌లు వస్తే.. యూజర్‌ను హెచ్చరిస్తుంది. అవసరమైతే చాట్‌ను ఏఐ స్కానింగ్ కోసం పంపే అవకాశం ఉంటుంది. అదనంగా, పాస్‌కీస్ ఫీచర్‌ను ఫేస్‌బుక్, మెసెంజర్, వాట్సాప్‌లకు సైతం జోడించొచ్చు. దాంతో యూజర్ల ఫింగర్‌ప్రింట్, ఫేస్, పిన్ ఐడీలను భద్రంగా ఉంచుకోవచ్చు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలోని 'సెక్యూరిటీ చెకప్' ఫీచర్ ఇప్పుడు యూజర్ల తమ అకౌంట్ సెక్యూరిటీ సెట్టింగ్స్‌ను సమీక్షించుకోవడానికి అనుమతిస్తుంది మెటా పేర్కొంటున్నది. వాట్సాప్‌లో 'ప్రైవసీ చెకప్' యూజర్లు వారిని గ్రూప్‌లకు ఎవరు చేర్పించాలో నిర్ణయించడంలోనూ సహాయపడుతుంది. ఈ ఏడాది ప్రథమార్థంలో మయన్మార్, లావోస్, కంబోడియా, యూఏఈ, ఫిలిప్పీన్స్ వంటి దేశాల నుంచి పనిచేస్తున్న ఎనిమిది మిలియన్లకుపైగా స్కామ్ అకౌంటర్లను బ్లాక్ చేసినట్లు మెటా వెల్లడించింది. కస్టమర్ సపోర్ట్ పేరుతో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్న 21వేలకుపైగా ఫేక్ పేజీలు, అకౌంట్లను తొలగించామని చెప్పింది.

# ఈ ఆహారాలను రోజూ తినండి.. కంటి చూపు మెరుగు పడుతుంది.. కళ్లద్దాలను వాడాల్సిన అవసరం ఉండదు..



ఒకప్పుడు ప్రజలకు కేవలం వృద్ధాప్యం వస్తేనే కంటి చూపు మందగించేది. వయస్సు మీద పడితేనే కంటి సమస్యలు వచ్చేవి. అద్దాలను కూడా వృద్ధాప్యంలోనే ధరించేవారు. కానీ ఇప్పుడు అలా కాదు. చిన్న వయస్సులో ఉన్నవారు కూడా కంటి సమస్యలతో బాధపడుతున్నారు. కంటి చూపు కూడా సరిగ్గా ఉండడం లేదు. దీంతో చిన్నారులు సైతం కళ్లద్దాలను ధరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఇందుకు ప్రధాన కారణం ఆహారం అని చెప్పవచ్చు. సరైన ఆహారాన్ని తీసుకోకపోవడం వల్లనే ప్రస్తుతం చాలా మందికి కంటి చూపు మందగిస్తోంది. పోషకాహార లోపం వల్ల కంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. కానీ సరైన ఆహారాన్ని వేళకు తీసుకుంటే కంటి చూపును సరి చేసుకోవచ్చని, దీంతో కళ్లద్దాలను వాడాల్సిన అవసరం ఉండదని నేత్ర వైద్య నిపుణులు సూచిస్తున్నారు. కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవడం తప్పనిసరి అని వారు చెబుతున్నారు.

### వీటిని తినాలి..

కళ్లు ఆరోగ్యంగా ఉండేందుకు గాను పలు రకాల విటమిన్లు, మినరల్స్, ఇతర పోషకాలు సహాయం చేస్తాయి. విటమిన్లు ఎ, సి, ఇలతోపాటు జింక్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. వీటి వల్ల కళ్లలోని కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. కంటి సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. క్యారెట్లు, ఎరుపు రంగులో ఉండే క్యాప్సికం, బ్రోకలీ, పాలకూర, స్ట్రాబెర్రీలు, చిలగడదుంపలు, నిమ్మజాతి పండ్లు, యాపిల్స్, టమాటా వంటి ఆహారాలను తీసుకోవడం వల్ల ఆయా పోషకాలు అధికంగా లభిస్తాయి. ఇవి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. దీంతో కంటి సమస్యలు రాకుండా కళ్లను సురక్షితంగా ఉంచుకోవచ్చు. అలాగే చేపలు, అవిసె గింజలు, బాదంపప్పు వంటి ఆహారాలను తింటుండాలి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. కళ్లను రక్షిస్తాయి.

### ఆకుకూరలు, కోడిగుడ్లు..

ఆకుపచ్చని కూరగాయలు లేదా ఆకుకూరలతోపాటు కోడిగుడ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో కెరోటినాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కళ్ల కణాలను రక్షిస్తాయి. వృద్ధాప్యంలో కళ్లలో శుక్లాలు ఏర్పడకుండా చూస్తాయి. అలాగే కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా రోజూ వ్యాయామం చేయాల్సి ఉంటుంది. రోజూ కనీసం 30 నిమిషాల పాటు అయినా వ్యాయామం చేస్తుంటే ఫలితం ఉంటుంది. రోజూ వాకింగ్ లేదా యోగా వంటివి చేస్తుంటే కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ఎండలో ఎక్కువగా తిరిగే వారు కళ్లకు రక్షణగా చలువ కళ్లద్దాలను ధరిస్తే మేలు జరుగుతుంది. దీని వల్ల కళ్లు సుర క్షితంగా ఉంటాయి. ముఖ్యంగా సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారి నుంచి కళ్లకు రక్షణ లభిస్తుంది. కంటి చూపు దెబ్బతినకుండా ఉంటుంది.

### ఈ జాగ్రత్తలను కూడా పాటించాలి..

డయాబెటిస్, హైబీపీ వంటి సమస్యలు ఉంటే సహజంగానే కంటి చూపు మందగించడం లేదా కళ్ల ఆరోగ్యం దెబ్బ తినడం జరుగుతుంది. కనుక ఆయా సమస్యలు ఉన్నవారు తరచూ కంటి పరీక్షలు చేయించుకోవాలి. ఏదైనా సమస్య ఉన్నట్లు తేలితే వైద్యుల సూచన మేరకు మందులను వాడుకోవాలి. దీంతో కళ్లను సురక్షితంగా ఉంచుకోవచ్చు. అలాగే రోజూ గంటల తరబడి కంప్యూటర్ల ఎదుట కూర్చుని పనిచేసేవారు కచ్చితంగా మధ్య మధ్యలో విరామం తీసుకోవాలి. అందుకు గాను 20-20-20 అనే నియమాన్ని పాటించాల్సి ఉంటుంది. అంటే ప్రతి 20 నిమిషాలకు ఒకసారి 20 అడుగుల దూరంలో ఉండే వస్తువులను కనీసం 20 సెకన్ల పాటు చూడాలి. ఈ నియమాన్ని పాటిస్తుంటే కళ్లపై పడే ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. దీని వల్ల కళ్ల ఆరోగ్యం దెబ్బ తినకుండా చూసుకోవచ్చు. అలాగే పొగ తాగడం, మద్యం సేవించడం మానేయాలి. వీటి వల్ల కళ్ల ఆరోగ్యం దెబ్బ తింటుంది. కళ్లద్దాలు, కాంటాక్ట్ లెన్స్‌ను ధరించే వారు వాటిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలి. ఈ విధంగా ఆయా ఆహారాలను తింటుంటూ ఆయా జాగ్రత్తలను పాటిస్తుంటే కంటి చూపు మెరుగు పడుతుంది. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

# మన మెదడే.. కంప్యూటర్ చిప్!?

## చిప్ స్థానంలో 'మినీ బ్రెయిన్స్'

## ఏఐకి మానవ మస్తిష్క బలం

## స్విట్జర్లాండ్‌లో ప్రయోగాలు

కంప్యూటర్ చిప్‌ల స్థానంలో మానవ మస్తిష్కంలోని కణ సముదాయాలను (మినీ బ్రెయిన్స్) ఉంటే.. మన జీవశక్తితో కంప్యూటర్లు పనిచేయడం మొదలుపెడితే.. అసాధ్యం అనిపిస్తోంది కదూ! కానీ, ఇది సాధ్యం కావచ్చు అంటున్నారు శాస్త్రవేత్తలు. ఇదే జరిగితే జీవశక్తితో కంప్యూటర్లు నడుస్తాయి. దీన్నే 'బయోకంప్యూటింగ్' లేదా 'వెట్‌వేర్' అంటున్నారు. స్విట్జర్లాండ్, వెవీలోని 'ఫైనల్‌స్పార్క్' స్టార్టప్ ప్రయోగశాల శాస్త్రవేత్తలు.. మినీ బ్రెయిన్స్ సజీవంగా ఉంచటానికి అవసరమైన పోషకాలతో కూడిన ద్రవాన్ని తయారు చేయటంతో ఈ పరిశోధనలో మరొక ముందడుగు పడింది. జీవమున్న 'మినీ బ్రెయిన్స్'ను ప్రాథమిక కంప్యూటర్ ప్రాసెసర్‌లుగా ఉపయోగించటానికి అవి 'బతికి' ఉండటం ఎంతో అవసరం. మినీ బ్రెయిన్స్ నిర్జీవం అయిపోతే ల్యాప్‌టాప్‌లోని ప్రాసెసర్‌ల మాదిరిగా వాటిని రీబూట్ చేయలేం. అయితే వీటిని ల్యాబ్‌లో అనంతంగా పునరుత్పత్తి చేయగల అవకాశం ఉండటం 'వెట్‌వేర్'పై పనిచేస్తున్న శాస్త్రవేత్తల్లో ఆశలు రేకెత్తిస్తోంది.

### వెట్‌వేర్‌ను ఎలా సృష్టిస్తారు?


అజ్ఞాత మానవ దాతల చర్మం నుంచి మూల కణాలు కొనుగోలు చేసి న్యూరాన్‌లుగా మారుస్తారు. చర్మ కణాలను మిల్లీ మీటరు వెడల్పులో 'బ్రెయిన్ ఆర్గానాయిడ్‌లు' అనే సమూహాలుగా సేకరిస్తారు. అవి 'పండు ఈగ' లార్వా మెదడు ఎంత సూక్ష్మంగా ఉంటుందో అంత సూక్ష్మంగా ఉంటాయి. ప్రయోగశాలలో ఈ ఆర్గానాయిడ్‌లకు ఎలక్ట్రోడ్‌లు (విద్యుత్ వాహకాలు) జత చేస్తారు. ఇవి ఆర్గనాయిడ్‌ల పనితీరును అధ్యయనం చేస్తాయి. ఆర్గనాయిడ్‌లను కొద్దిపాటి విద్యుత్తుతో ప్రేరేపిస్తారు. అవి స్పందిస్తే సంప్రదాయ కంప్యూటింగ్ విధానమైన '1',గానూ, స్పందించకపోతే '0'గానూ గుర్తిస్తారు. అంటే కంప్యూటర్‌లకు జీవం వచ్చినట్లే! 'ఫైనల్ స్పార్క్' చెబుతున్న ప్రకారం ఆర్గానాయిడ్‌లు ఆరు నెలల వరకు జీవిస్తాయి.

### 'ఏఐ'కి ఏనుగు బలం!

చాట్‌జీపీటీ వంటి భారీ ఏఐ ఇంజిన్‌లను నడిపిస్తున్న సూపర్ కంప్యూటర్‌లు.. మానవ మెదడులోని కణాలను, నాడీ వ్యవస్థను పోలిన సిలికాన్ సెమీ కండక్టర్‌లను ఉపయోగించటం తెలిసిందే. అయితే మెదడు కణాలను లేదా 'మినీ బ్రెయిన్స్'ను ఉపయోగించి తయారు చేసే ప్రాసెసర్‌లు ఏదో ఒక రోజు, ప్రస్తుతం కృత్రిమ మేధ విజృంభణకు శక్తిని ఇస్తున్న చిప్‌ల స్థానాన్ని ఆక్రమిస్తాయని ఫైనల్‌స్పార్క్ ల్యాబ్ సహ%-%వ్యవస్థాపకులు ఫ్రెడ్ జోర్డాన్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అదే జరిగితే.. ఏఐ వల్ల పర్యావరణ కాలుష్యమూ తగ్గిపోతుంది.

### 'వెట్‌వేర్' సాధ్యమేనా!

ఆర్గానాయిడ్‌లతో ప్రాసెసర్‌ను సృష్టించటం అసంభవమని కొందరు శాస్త్రవేత్తలు వాది స్తున్నారు. 'మానవ మెదడులోని 10,000 కోట్ల న్యూరాన్‌లతో పోలిస్తే ఆర్గానాయిడ్‌లో ఉండేవి పది వేల న్యూరాన్లే. పైగా వీటిల్లో 'నొప్పి గ్రాహకాలు' ఉండవు. అలాగే మాన వ మెదడు.. 'స్పృహ'ను ఎలా కలిగిస్తోందనే విషయం, ఇంకా మెదడు పనితీరుకు సంబంధించిన అనేక అంశాలు నేటికీ మిస్టరీగానే ఉన్నాయి' అనేది వారి వాదన. ప్రపంచ వ్యాప్తంగా.. ఫైనల్‌స్పార్క్ సృష్టించిన ఆర్గానాయిడ్స్‌తో ప్రపంచ వ్యాప్తంగా 10 వర్సిటీలు పరిశోధనలు చేస్తున్నాయి. ఇంగ్లండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ బ్రిస్టల్‌లోని పరిశోధకులు.. ఒక ఆర్గానాయిడ్‌ను రోబో మెదడుగా ఉపయోగించి బ్రెయిలీ అక్షరాల మధ్య తేడాను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. అమెరికాలోని జాన్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఆటిజం, అల్జీమర్స్ వంటి సమస్యలతో బాధపడేవారి మెదడు పనితీరును తెలుసుకునేందుకు, తద్వారా వాటికి కొత్త ట్రీట్‌మెంట్లు కనుక్కునేందుకు ఫైనల్‌స్పార్క్ ఆర్గానాయిడ్స్‌నే ఉపయోగించారు.



### హార్డ్‌వేర్

కంప్యూటర్‌లలో: లోహ భాగాలు, చిప్స్
మానవులలో: మెదడు కణాలు, నాడీ వ్యవస్థ

### సాఫ్ట్‌వేర్

కంప్యూటర్‌లలో : ప్రోగ్రామ్‌లు, యాప్‌లు
మానవులలో: ఆలోచనలు,జ్ఞాపకాలు, అభ్యాసం

### వెట్‌వేర్

కంప్యూటర్‌లలో : ఇంకా తయారు కాలేదు.
మానవులలో : సేంద్రియ, జీవమున్నహార్డ్‌వేర్

### వెట్‌వేర్ ప్రయోజనాలు

రోగ నిర్ధారణ : శరీరంలో నిర్దిష్ట రకాల కణాల గుర్తింపు.
ప్రోస్థెటిక్స్: కృత్రిమ అవయవాల సృష్టిలో తోడ్పాటు
డేటా నిల్వ: డీఎన్‌ఏ దీర్ఘకాలిక డేటా నిల్వకు స్థిరమైన ఏర్పాటు.
హైబ్రిడ్ బయో ఎలక్ట్రానిక్ పరికరాలు: ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్‌తో కలపటం ద్వారా కొత్త బయో పరికరాల సృష్టి

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

:కలెక్టర్ ప్రతీక్ జైన్.



నారాయణపేట ఏప్రిల్ 6:(లోకల్ గైడ్)ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదుల ను సత్వరమే పరిష్కరించా లని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. కలెక్టర్ సోమవారం ప్రజావా ణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారు లకు సూచించారు. సోమవా రం నాటి ప్రజావాణి కార్యక్ర మంలో మొత్తం 29 ఫిర్యా దులు వచ్చాయి. ఈ కార్య క్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,వివిధ శాఖల జిల్లా అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

## మక్తల్ 6వ వార్డు కు నామినేషన్ వేసిన బిజెపి అభ్యర్థి సత్యమ్మ



నారాయణపేట ఏప్రిల్ 6:(లోకల్ గైడ్)మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డ్ చందాపూర్ ఉప ఎన్నికల్లో ఆత్మహత్య చేసుకున్న అభ్యర్థి మహదేవ్ భార్య సత్యమ్మ సోమవారం భారతీయ జనతా పార్టీ తరపున నామినేషన్ దాఖ ఆలు చేశారు. ఈ కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజశేఖర్ రెడ్డి , లక్ష్మణ్, చందాపూర్ రాము కొండయ్య, నరసింహు లు,అశోక్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## భారత కార్మిక ఉద్యమానికి మార్గదర్శి బీటీ రణదీవె -కార్మిక వర్గం తోనే కడవరకు ఎర్ర శ్రీకాంత్

ఖమ్మం జిల్లా, కారేపల్లి :లోకల్ గైడ్, ఏప్రిల్ 06 : భారతదేశ కార్మిక ఉద్యమానికి దిశా నిర్దేశం చేసి సిఐటియు నిర్మాణానికి ఆహరహం కృషి చేసిన కార్మిక ఉద్యమ మార్గదర్శి బీటీ రణ దివే అని సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర కొనియాడారు. సోమవారం బీటీ రణధీవె, ఎర్ర శ్రీకాంత్ వర్ధంతి సభ స్థానిక హమాలి అడ్డాలో హమాలి మేస్త్రి ఆరేళ్ల శ్రీరాములు అధ్యక్షతన జరగగా కే నరేంద్ర మాట్లాడుతూ ఐక్యత పోరాటం నినాదంతో 1970లో ఏర్పడిన సిఐటియు సంఘటిత సంఘటిత రంగ కార్మికుల సమస్యలపై నిత్యం పోరాడుతూ కార్మికోద్యమం దశదిశల వ్యాపింప చేయడానికి బి టి ఆర్ చేసిన కృషి అమోఘమని, అన్ని రకాల కార్మిక సంఘాలను ఐక్యం చేసి కార్మిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన బి టి ఆర్ జీవితం ధన్యమని కొనియాడారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి పని గంటల పెంపు, కనీస వేతనం అమలు, సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కులను కాలరాస్తూ కార్మికులను దోపిడీ చేసుకునే విధంగా కార్పొరేట్ అధిపతులకు కార్మికులను బలి పశువులుగా చేయడం దుర్మార్గమని వీటికి వ్యతిరేకంగా పోరాడిన బి టి ఆర్,యర్ర శ్రీకాంతుల బాటలో నడిచి ముందుకుపోయి కార్మిక కర్షక మైత్రితో సమరశీల పోరాటాలు నిర్వహించి పాలకుల మెడలు వంచి కార్మిక కర్షక రాజ్యం తేవడమే అమరులకు ఇచ్చే నిజమైన నివాళి అని అందుకు సిఐటియు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కే నరేంద్ర పిలుపునిచ్చారు. బి టి ఆర్, ఎర్ర శ్రీకాంత్ల చిత్రపటాలకు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కే లోతు రవి, ఆ రెల్లి శ్రీరాములు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ గౌరవాధ్యక్షులు ముక్కా సీతారాములు, రైతు సంఘం మండల అధ్యక్షులు ముండ్ల ఏకాంబరం, తురక సంపత్, తిరపయ్య, సైదులు, బాబు, కోటయ్య, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు అనుకల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కలప రవాణాపై దాడి మామిడి కర్రల లోడ్ లారీ స్వాధీనం

-కారేపల్లి అటవీ రేంజ్ అధికారుల చర్యలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 06 : అనుమతులు లేకుండా అటవీ సంపదను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని కారేపల్లి రేంజ్ అధికారులు హెచ్చరించారు. అక్రమంగా మామిడి కర్ర తరలిస్తున్న లారీని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కారేపల్లి అటవీ రేంజ్ పరిధిలోని పాటిమీద గుంపు బీట్ ప్రాంతంలో సోమవారం గస్తీ నిర్వహిస్తున్న సమయంలో లారీలో మామిడి కర్ర లోడ్ చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సిబ్బందిని చూసి తప్పించుకునే ప్రయత్నం చేసినా చాకచక్యంగా అడ్డుకున్నారు.అటవీ చట్టాల ప్రకారం అవసరమైన వాల్టా అనుమతి పత్రాలు చూపాలని కోరగా లారీ నిర్వాహకుల వద్ద ఎలాంటి పత్రాలు లేవని అధికారులు తెలిపారు. దీంతో సుమారు 60000 విలువైన మామిడి కర్రను స్వాధీనం చేసుకున్నారు. లారీని సీజ్ చేసి కారేపల్లి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి తరలించారు. లారీ యజమానిపై అటవీ చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అటవీ సంపదను కాపాడటంలో రాజీ పడబోమని అధికారులు స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా చెట్లను నరికినా, కలపను తరలించినా వాహనాలను సీజ్ చేసి భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ దాడిలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ డి శిల్ప, బీట్ ఆఫీసర్లు బి గాంధీ, ఎస్ సిద్ధారావు, ఎం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెలాఖరులోగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందించాలి.

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 6 .(లోకల్ గైడ్)మిర్యాలగూడ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఇళ్ల నిర్మాణం, మౌలిక వసతుల పనుల పురోగతిని సమీక్షించారు.పరిశీలన సందర్భంగా మిగిలి ఉన్న అన్ని పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, విద్యుత్ సదుపాయం, ప్లంబింగ్ పనులు, టాయిలెట్లు, కిచెన్ ఏర్పాట్లు, రోడ్లు మరియు డ్రైనేజ్ వంటి మౌలిక వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.ఇళ్లన్నీ పూర్తిస్థాయిలో సిద్ధం చేసి ఈ నెలాఖరులోగా లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.లబ్ధిదారులకు నాణ్యమైన వసతులు కల్పించడంలో ఎటువంటి రాజీ ఉండదని తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా గృహ నిర్మాణం పిడి రాజ్ కుమార్, తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి,కలెక్టర్ వెంట ఉన్నారు .

## యువతకు విదేశాలలో ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోండి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



నారాయణపేట ఏప్రిల్ 6:(లోకల్ గైడ్)మైనారిటీయువత విదేశీ ఉపాధి అవకాశాలను సద్వి నియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయణపేట ప్రతీక్ జైన్ సూచించారు. రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరే షన్, హైదరాబాద్, తెలంగా ణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ సంయుక్తంగా నిరుద్యోగ మైనారిటీ యువతకు విదేశీ ఉపాధి అవకాశాలు కల్పిం చుటకు పలు దేశాలలో ఉద్యోగావకాశాలు అందు బాటులో ఉంచినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా లోని అర్హత గల మైనారిటీస్ యువతీ యువకులు ఈ అవకాశాలను సద్వినియో గం చేసుకొని తమ భవి ష్యత్తును అభివృద్ధి చేసుకో వాలని కోరారు.జర్మనీ దేశంలో రిజిస్టర్డ్ నర్సుల పురుషులు,మహిళలు కోసం అవకాశాలు ఉన్నట్లు జి ఎం ఎం,లేదా బి ఎస్సీ నర్సింగ్ అర్హతతో పాటు సంబంధిత అనుభవం అవసరమని, సంవత్సరానికి సుమారు 1.99 లక్షల నుండి 2.26 లక్షల వరకు వేతనం, అదనంగా ఓవర్‌టైమ్ ఇతర అలవెన్సులు కల్పించబడ తాయని తెలిపారు. అలాగే జర్మనీలో ఎలక్ట్రిషియన్ ల ట్రాన్స్మిషన్ లైన్ టెక్నీషియన్ ఉద్యోగాలకు ఐ టి ఐ, డిప్లొమా, బి టెక్ వంటి సాంకేతిక అర్హతలు అవసర మని, నెలకు సుమారు 2910 (భారత కరెన్సీలో సుమారు 3 లక్షలు వేతనం, ఉచిత వసతి సౌకర్యం కల్పించబడుతుందని పేర్కొన్నారు.ఖతర్ దోహాలో నర్సింగ్ ఉద్యోగాలకు జి ఎం ఎం లేదా బి ఎస్సీ నర్సింగ్ అర్హతతో పాటు కనీసం 2 సంవత్సరాల అనుభవం తప్పనిసరిగా ఉండాలని, నెలకు 5000 ఖర్ సుమారు 1,21,000 వేతనం, ఉచిత వసతి, రవాణా, విమాన టికెట్, మెడికల్ ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు కల్పించబ డతాయని తెలిపారు. గ్రీస్ దేశంలో హాస్పిటాలిటీ,ఇతర రంగాలలో హౌస్ కీపింగ్, వెయిటర్లు, బార్టెండర్లు, కుక్స్, హోటల్ రిసెప్షనిస్టులు, స్పా థెరపిస్టులు, ఎలక్ట్రిషి యన్లు, ప్లంబర్లు, లైఫ్ గార్డులు, గార్డెనర్లు, బెల్ బాయ్స్, ఫిషర్‌మెన్ వంటి పలు ఉద్యోగాలు అందుబా టులో ఉన్నాయని, నెలకు సుమారు 97,000 నుండి 1,22,000 వరకు వేతనం కల్పించబడుతుందని తెలిపారు.ఇతర దేశాలలో కూడా అవకాశాలు అందుబా టులో ఉన్నట్లు, ఒమాన్ దేశంలో డైరెక్టర్ స్టడీస్ డెలి వరీ, చీఫ్ ప్రాజెక్ట్ టెక్నికల్ ఆఫీసర్ వంటి ఉన్నతస్థాయి పోస్టులు నుండి లాండ్రీ స్టాఫ్, అగ్రికల్చరల్ ఇంజనీర్, కోకోనట్ హార్వెస్టర్, 3డి ప్రింటర్ ఆపరేటర్, అగ్రికల్చర ల్ వర్కర్ వంటి ఉద్యోగాలు 38,000 నుండి 22,81,000 వరకు వేతనాలతో లభిస్తు న్నాయని తెలిపారు. అలాగే ఆస్ట్రేలియా దేశంలో వెల్డర్, స్ప్రే పెయింటర్, ప్యానల్ బీటర్, కార్ మెకానిక్ వంటి టెక్నికల్ ఉద్యోగాలకు నెలకు సుమారు 3,66,000 నుండి 4,00,000 వరకు వేతనం కల్పించబడుతుందని వివ రించారు.ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేయదలచిన అభ్యర్థులు సాధారణంగా 21 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండా లి, ఇంగ్లీష్ భాషపై పట్టు ఉండాలి, సంబంధిత రంగం లో 2 నుండి 3 సంవత్సరాల అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యతఇవ్వబడుతుందని తెలిపారు. వసతి, ఆహా రం మరియు మెడికల్ ఇన్సూరెన్స్ వంటి సౌక ర్యాలు సంబంధిత కంపెనీల ద్వారా కల్పించబడతాయని కూడా పేర్కొన్నారు.అర్హత ఆసక్తి కలిగిన మైనారి టీస్ అభ్యర్థులు తమ బయోడేటా / సీవీని వెంటనే శీఎశీఎస్త్రశ్రీశీమొశ్రీఎస్త్రమొఖఅశ్రీ.ఎశీఎ్‌ శీఎశీఎ.తీవంబఎఎఎస్త్రమొఖఅశ్రీ.ఎశీఎ కు పంపించవల సిందిగా తెలిపారు.మరిన్ని వివరాలకు 94400 48590, 94400 49937, 94400 51452, 89190 47600 నంబర్లను సంప్రదించవల సిందిగా జిల్లా కలెక్టర్ నారాయణపేట ప్రతీక్ జైన్ తెలిపారు.

## తెలంగాణ ముఖ్యమంత్రి ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో ఖానాపూర్ ఎమ్మెల్యే :-





నిర్మల్ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 6 . (లోకల్ గైడ్):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కలిసి బాసర సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ :-తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ ఆలయ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ఐతిహ్యక కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు, మంత్రులు శ్రీమతి కొండా సురేఖ గారు, శ్రీ జూపల్లి కృష్ణారావు గారు , నిర్మల్ డీసీసీ , ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గారు పాల్గొన్నారు.దక్షిణ భారతదేశంలోని ఏకైక శ్రీ జ్ఞాన సరస్వతీ క్షేత్రాన్ని అధునాతన స్థాయికి ఎదగనున్నట్లు రూ. 225 కోట్లతో పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. భక్తులకు అత్యుత్తమ సౌకర్యాలు అందించే ఈ చర్య హర్షణీయం.ప్రభుత్వ సలహాదారులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొన్నారు.బాసర క్షేత్ర అభివృద్ధి ఆధ్యాత్మిక పర్యాటకానికి గణనీయ ఊతమిస్తూ, ప్రాంతీయ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుంది.

## ఈ నెలాఖరులోగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందించాలి.

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 6 .(లోకల్ గైడ్)మిర్యాలగూడ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఇళ్ల నిర్మాణం, మౌలిక వసతుల పనుల పురోగతిని సమీక్షించారు.పరిశీలన సందర్భంగా మిగిలి ఉన్న అన్ని పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, విద్యుత్ సదుపాయం, ప్లంబింగ్ పనులు, టాయిలెట్లు, కిచెన్ ఏర్పాట్లు, రోడ్లు మరియు డ్రైనేజ్ వంటి మౌలిక వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.ఇళ్లన్నీ పూర్తిస్థాయిలో సిద్ధం చేసి ఈ నెలాఖరులోగా లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.లబ్ధిదారులకు నాణ్యమైన వసతులు కల్పించడంలో ఎటువంటి రాజీ ఉండదని తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా గృహ నిర్మాణం పిడి రాజ్ కుమార్, తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి,కలెక్టర్ వెంట ఉన్నారు .





## తొర్రూరులో కళ్యాణలక్ష్మిషాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూర్ (లోకల్ గైడ్ )పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి మరియు షాది ముబారక్ పథకాల కింద చెక్కులను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మొత్తం 135 మంది లబ్ధిదారులకు కలిపి రూ.1,35,15,666 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేదకుటుంబాల అమ్మాయిల వివాహాలకు ఆర్థికంగా అండగా నిలవడం కోసం ప్రభుత్వం కళ్యాణలక్ష్మి మరియు షాది ముబారక్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకాల ద్వారా పేద కుటుంబాలపై పడే వివాహ ఖర్చు భారాన్ని తగ్గించడం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులు తమ కుటుంబాలను సంతోషంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, వివిధ గ్రామ సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏప్రిల్ నెలాఖరులోగా 10 వేల ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఇందిరమ్మ ఇళ్లపై మిషన్ మోడ్‌లో పని చేయాలి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఏప్రిల్ -06:లోకల్ గైడ్ :జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తయిన ఇండ్లను గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం తీసుకుందని, జిల్లాలో మొత్తం 16 వేల 495 గృహాలు మంజూరయ్యాయని తెలిపారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఫీల్డ్ విజిట్స్‌లో అనేక మండలాల్లో ఇందిరమ్మ ఇళ్లపై సరైన



దృష్టి లేదని, పనుల పురోగతి తక్కువగా ఉందని గమనించామని తెలిపారు. ప్రజావాణిలో గృహాలపై ఎక్కువ సంఖ్యలో వినతులు రావడం మండలాల్లో పనితీరును సూచిస్తోందని అన్నారు. ఇసుక సమస్య కూడా ప్రస్తుతం పరిష్కారమైందని, ఇక పనుల పురోగతి గణనీయంగా పెరగాలని ఆదేశించారు.ప్రస్తుతం జిల్లాలో 9 వేల 217 ఇళ్లు స్లాబ్ దశలో ఉండగా, సుమారు 2 వేల ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. ఏప్రిల్ నెలాఖరులోగా కనీసం 8 వేలు స్లాబ్ దశలో ఉన్న ఇళ్లను పూర్తిచేసి, మొత్తం 10 వేల ఇళ్ల గృహ ప్రవేశాలు నిర్వహించడం తక్షణ లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు.అన్ని మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు స్లాబ్ దశలో ఉన్న ఇళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ నెలాఖరులోగా 10 వేల ఇళ్ల గృహ ప్రవేశాల లక్ష్యాన్ని సాధించేందుకు వారాల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ఏప్రిల్ 10, 17, 24, 30 తేదీలను సమీక్ష రోజులుగా నిర్ణయించి వారం, వారం జరిగిన పురోగతిని సమీక్షిస్తామని, బిల్లుల చెల్లింపుల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సమన్వయంతో మిషన్ మోడ్‌లో పని చేయాలని సూచించారు.గుడిసెల రహిత తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ, జిల్లాలో గుడిసెలను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండలాల వారీగా గుడిసెల గుర్తింపు సర్వేను థర్డ్ పార్టీ ద్వారా ఆడిట్ చేస్తామని, తప్పులు ఉంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు గుడిసెలపై సరైన సమాచారం వెంటనే సేకరించాలని ఆదేశించారు.గుడిసెలలో నివసిస్తున్న వారిని, టార్పాలిన్ కవర్ల క్రింద నివసించే వారిని, హోమ్ లెస్ వారిని గుర్తించాలని సూచించారు. ఈ సర్వే ఖచ్చితంగా నిర్వహించి 2 రోజుల్లోపు తుది నివేదిక సమర్పించాలని ఆదేశించారు. గుడిసెల గుర్తింపు అనంతరం, మొదటి దశలో ఇళ్లు నిర్మించని లబ్ధిదారుల వద్ద మిగిలిన ఇళ్లను గుడిసెలలో నివసించే వారికి కేటాయించా లని సూచించారు.జిల్లాలో సుమారు 1,943 గృహాలు ఇప్పటి వరకు ప్రారంభం కాలేదని పేర్కొన్న జిల్లా కలెక్టర్, అందులో 252 గృహాలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా పేద లబ్ధిదారులు ప్రారంభించ లేకపోయారని, మొదటి దశలో గృహాలు మంజూరై కూడా ఆర్థిక సమస్యల వల్ల పనులు ప్రారంభించ లేకపోయిన 252 గుడిసెల లబ్ధిదారుల ఇళ్లను ఒక వారం లోపు వెంటనే ప్రారంభించాలన్నారు. ఇందు కోసం రుణాలను మంజూరు చేసి, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, పిడీ హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 60వ డివిజన్లో ఘనంగా జెండా ఆవిష్కరణ

కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 06(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ:భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని 60వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ దాస్యం అభినవ భాస్కర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అభినవ్ భాస్కర్ మాట్లాడుతూ జాతీయ వాదాన్ని నరనరాన నింపుకొని దేశంకోసం, ధర్మం కోసం పార్టీ సిద్ధాంతం కోసం, ప్రాణాలర్పించిన, కార్యకర్తలను స్మరించుకుంటూ ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించేందుకు కృషి చేసిన బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, మద్దతుదారులందరికీ పేరుపేరునా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1980లో దీన్ దయాళ్ ఉపాధ్యాయ, శ్యామ ప్రసాద్ ముఖర్జీ, అటల్ బిహారీ వాజ్ పాయ్ లాంటి మహోన్నత మైన మహనీయుల మార్గదర్శనం లో నడుస్తూ, ఈ దేశంలోని చిట్టచివరి వ్యక్తికి ప్రభుత్వ ఫలాలు అందించాలనే అం త్యోదయ లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఏకైక జాతీయ వాద పార్టీ భారతీయ జనతా పార్టీ అని, ఈ పార్టీలో పనిచేస్తున్న కార్య కర్తలు అంతా కూడా గర్వంగా ముందుకు నడు స్తున్నారని, ఇదే స్ఫూర్తితో రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రంలో సైతం బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, తెలంగాణ ప్రజలు రాష్ట్ర సాధన సమయంలో ఏవైతే కలలు కన్నారో గత 12 ఏళ్లుగా అవన్నీ అందించడంలో రెండు ప్రభు త్వాలు విఫలమయ్యాయి అన్నారు. రాష్ట్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని, అందుకే ఇటీవల జరుగుతున్న అన్ని ఎన్నికల్లో బిజెపికి మంచి ఫలితాలు వస్తున్నాయని,ఇదే స్ఫూర్తితో, కార్యకర్తల బలంతో నాయకులందరూ ముందుకు వెళ్లి వచ్చే వరంగల్ మేయర్ ఎన్నికల్లో బిజెపిని విజయతీరాలకు చేర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 60వ డివిజన్ అధ్యక్షుడు రోకుల భాస్కర్, పులి సర్వోత్తమ్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, అడ్వకేట్ పోలేపల్లి నరోత్తం రెడ్డి, కటకం యాదగిరి, గుండె అశోక్, మహిళా మోర్చా నాయకులు వనదేవి, వనిత, రాధిక, కీర్తి,సునీత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల నిర్మాణాలు వేగవంతం చేయాలి:
## జిల్లా కలెక్టర్ కే. హేమావతి ఆదేశాలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 06: సిద్దిపేట జిల్లా సమీకృత కార్యలయం సమీక్ష సమావేశంలో ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం చేపట్టిన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కే. హేమావతి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో విద్యాశాఖ మరియు



ఈడబ్ల్యూఐడిసి అధికారులతో కలిసి 2017-18 సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్లలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఇందులో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, ప్రయోగశాలలు, ఇంకుడు గుంతలు సహా మొత్తం 92 నిర్మాణ పనులు మరియు వివిధ రిపేర్ పనులు ఉన్నాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చివరి దశలో ఉన్న పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, మిగిలిన పనులను మే నెల చివరి వారంలోగా ముగించాలని సూచించారు. జూన్లో పాఠశాలలు పునఃప్రారంభం అయ్యే నాటికి ఎలాంటి పనులు పెండింగ్లో ఉండకుండా పూర్తిచేసి, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈడబ్ల్యూఐడిసి ఈఈ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి మరియు విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్
## జయంతి వేడుకలు అన్నదాన కార్యక్రమం ..





లోకల్ గైడ్ శేరిలింగంపల్లి :యువజన భక్తమండలి కమిటీ ఖాజాగూడ విలేజ్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎం ఆర్ పి ఎస్ గ్రామ అధ్యక్షులు ఎం రాజేష్ గ్రామ పెద్దలు బి ఈశ్వరయ్య, కే రాజు, ఎం సుధాకర్, డి అరుణ్, ఆర్ నరేష్, ఎన్ నరేష్, డి వినోద్, డి బాలకృష్ణ కమిటీ సభ్యులు అందరూ పాల్గొని బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకల ను నిర్వహించారు. అనంతరం.అన్నదాన కార్యక్రమం ను పెద్ద ఎత్తున నిర్వహించారు.

## అంగన్వాడి సెంటర్ లో సామూహిక అన్నప్రాసన..



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి శాసనసభ్యుల గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు బెల్లంపల్లి మున్సిపాలిటీ16వ వార్డులోని అంగన్వాడీ సెంటర్ లో నిర్వహించిన సామూహిక అన్న ప్రాసన కార్యక్రమానికి15వ వార్డు కౌన్సిలర్ చింతల వసంత,16వ వార్డు కౌన్సిలర్ సతీమణి మత్తమారి సరస్వతి లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారిని అంగన్వాడీ టీచర్ ముత్యాలు,పద్మ శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా15వ వార్డు కౌన్సిలర్ మాట్లాడుతు అంగన్వాడి కేంద్రంలో బాలింత తల్లులకు,పిల్లలకు అందించే ఆరోగ్యకరమైన,పౌష్టికరమైన భోజనాన్ని,ఇతర కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అంగన్వాడి కేంద్రాలలో చిన్నపిల్లలకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం ఎంతో



బలమైన ఆహార పదార్థాలను ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కాకుండా వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం15వ వార్డు టేకుల బస్తీలోని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సమావేశానికి హాజరయ్యారు.పిల్లలకు టేక్ హోమ్ రేషన్ బాలామృతం కోడిగుడ్లు అందజేసారు.బాలింతలకు గర్భిణీ స్త్రీలకు పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని అంగన్వాడి టీచర్ ని కోరారు.ఆయా కమల,ఆశా వర్కర్ సుజాత,బస్తి వాసులు పాల్గొన్నారు.

## అభివృద్ధే మా లక్ష్యం ప్రజల రక్షణే మాధ్యేయం
## ఆర్ కొత్తగూడెం సెక్రటరీ సర్పంచ్ లకు
## ఘనంగా శాలువాతో సత్కరించిన గ్రామ ప్రజలు



చర్ల : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లం పరిధిలో ఉన్న ఆర్ కొత్తగూడెం గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సర్పంచ్ తుర్రం రవికుమార్, ఉపసర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, పంచాయతీ కార్యదర్శి శోభారాణి సంయుక్తంగా విశేష కృషి చేసారు. ఇందుకు గ్రామ ప్రజలు సోమవారం శాలువాతో వారిని ఘనంగా సత్కరించారు. గ్రామంలోని ప్రతి వీధికి సిమెంట్ రోడ్డు ఉండాలనే లక్ష్యంతో ఉపాధి హామీ (ఎం జీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్) నిధులతో ఇప్పటికే 11 సిమెంట్ రోడ్లను నిర్మించారు. ఇందులో ఐతం రాజు ముత్తమ్మ ఇంటి నుండి మల్లం నర్సింహ ఇంటి వరకు గుంతలతో విపరీతం ఇబ్బంది పడుతున్న ప్రజలకు సుమారు 103 అడుగుల సిమెంట్ రోడ్ వేయటం విశేషం. అదనంగా పంచాయతీ నిధులతో మరో రెండు రోడ్ల పనులను పూర్తి చేసి, గ్రామ రవాణా సౌకర్యాలను మెరుగుపరిచారు. గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, నిరంతరం పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వీధి దీపాల ఏర్పాటు ద్వారా గ్రామాన్ని వెలుగుల మయం చేస్తూ, ప్రజలకు సురక్షిత వాతావరణాన్ని కల్పిస్తున్నారు. ఈ మార్పులతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. దశాబ్దాలుగా ఉన్న రోడ్ల సమస్యలు తీరడం, గ్రామం శుభ్రంగా మారడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేసి, గ్రామ ప్రాముఖ్యతను పెంచడంతో పాటు, పంచాయతీకి శాశ్వత ఆదాయ వనరులను సమకూర్చే దిశగాచర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా గ్రామంలో వారపు సంత ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇటీవల నిర్వహించిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' సభలో సర్పంచ్ రవికుమార్, కార్యదర్శి శోభారాణి ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామానికి సంత అవసరాన్ని వివరించి, అవసరమైన అనుమతుల కోసం వేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో వార్డు సభ్యుడు కారం సుధాకర్ అందిస్తున్న సహకారాన్ని సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు. పాలకమండలి, అధికారుల సమన్వయం మరియు ప్రజల మద్దతుతో ఆర్. కొత్తగూడెం గ్రామం అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా మారుతోంది. ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్
## జయంతి సందర్భంగా, హైదరాబాద్లోని
## బషీర్బాగ్ చౌరస్తాలో విగ్రహానికి
## పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు




కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 05 (లోకల్ గైడ్ ప్రతినిధి)ఏప్రిల్ 05 న మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా, హైదరాబాద్లోని బషీర్బాగ్ చౌరస్తాలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ప్రతి సంవత్సరం ఇక్కడికి వచ్చి నివాళులు అర్పించడం ఆనవాయితీగా వస్తుందిబాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో బషీర్బాగ్ వద్ద నిర్వహించారు.ముఖ్య అతిథులు: రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మరియు నూతనంగా ఏర్పాటైన మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్లు కో చైర్మన్లు ఇతర రాజకీయ నాయకులు ప్రైవేటు ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు, మున్సిపల్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్యార శ్రీనివాస్ బహుజన మహిళ నాయకురాలు బెల్లంకొండ జ్యోతి, దళిత మహిళా నాయకురాలు పోత సునీత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్యార శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ దేశ చరిత్రలో సుదీర్ఘకాలం కేబినెట్ మంత్రిగా సేవలందించిన వ్యక్తిగా జగ్జీవన్ రామ్ గుర్తింపు పొందారని దళిత హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటాలను గుర్తు చేశారు.దళితుల సంక్షేమం కోసం మా ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్యార్థుల కోసం ఆయన పేరుతో హాస్టల్ నిర్మిస్తామని ఈ సందర్భంగా మంత్రులు హామీ ఇచ్చిన విషయం గుర్తు చేశారు.

## బాబు జగ్జీవన్ రామ్
## 119వ జయంతి ఘనంగా నిర్వహించిన రాములమ్మ



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 05 (లోకల్ గైడ్ ప్రతినిధి)మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఘనంగా నిర్వహించిన రాములమ్మఏప్రిల్ 5వ తారీఖున బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమకారుని వెండితెర నటి టైగర్ ఒసేయ్ రాములమ్మ విజయశాంతి నివాసంలో తెలంగాణ ఉద్యమకారుల సమక్షంలో బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా విజయశాంతి మాట్లాడుతూ భారతదేశానికి అతిపిన్న వయసులో పార్లమెంటు మెంబర్గా మొదలై అనేక మంత్రి పదవిని పోషించి భారతదేశంలో ఆర్థిక వ్యవస్థని మరియు రక్షణ వ్యవస్థని సరిదిద్దునటువంటి మహా నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు అంతే కాకుండా చిన్న వయసు నుంచి అప్పట్లో ఉన్నటువంటి అంటరానితనాన్ని వ్యతిరేకించి సమసమాజ నిర్మాణం కోసం అహర్నిశలు పోరాడినటువంటి మహా నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అంతే కాకుండా అంబేద్కర్ గారు రాజ్యాంగ రచనలు ముందుంటే ఆ రాజ్యాంగాన్ని అమలుపరిచే బాధ్యత పార్లమెంట్లో మెజారిటీ పార్లమెంటు సభ్యులను ఒప్పించి ఆ రాజ్యాంగాన్ని అమలుపరచినటువంటి మహా నాయకుడు అని కొనియాడారు ఇలాంటి మహా నాయకుల జయంతులు వర్ధంతి సందర్భంగా నే కాకుండా మిగతా సమయాలలో కూడా వాళ్ళ ఆలోచనలని వాళ్ళ ఆశయాలని ముందుకు తీసుకుపోవాలని ఆ బాధ్యత మనందరి మీద ఉందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ప్రైవేటు ఉద్యోగ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు మరియు మున్సిపల్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు గ్యాస్ శ్రీనివాస్ సీనియర్ రాష్ట్ర నాయకులు రామగిరి ప్రకాశ్ కందుల ధనలక్ష్మి వ్రత సునీత బెల్లంకొండ జ్యోతి లలితమ్మ బక్క జాన్సన్ లావణ్య తదితరులు పాల్గొన్నారు

## పంట నష్టం అంచనా వేసి.. నష్ట పరిహారం చెల్లించండి

-కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్

ఆకుల స్వామి వివేక్ పటేల్



పెద్దపల్లి మార్చి 6:(లోకల్ గైడ్) ఇటీవల కురిసిన అకాల వర్షం, ఈదురుగాలలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జాతీయ బిసి సంఘం నేషనల్ కోఆర్డినేటర్ స్వామి డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కోయ శ్రీహర్షకి రైతులను ఆదుకోవాలని వినతిపత్రం అందించారు. వ్యవసాయ అధికారులతో వెంటనే మండలాల్లో పంట నష్టాన్ని అంచనా వేసి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించి, రైతులకు నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. చేతికొచ్చిన పంట కళ్ళముందే రాలిపోతుంటే ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో రైతన్నలు కన్నీరు మున్నీరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోతకు సిద్ధంగా ఉన్న వరి, మక్కజొన్న, పప్పుధాన్యాలు నేలకూలిపోవడం, తడిసిపోవడం, మామిడి రాలిపోవడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక నష్టపోయారని, ముఖ్యంగా మిర్చి, పత్తి వంటి వాణిజ్య పంటలు నాణ్యత కోల్పోయి రైతులు నష్టపోయారని కలెక్టర్ కి వివరించారు. ప్రధానంగా కాల్వ శ్రీరాంపూర్ మండలంలో దాదాపుగా 1000 ఎకరాలకు మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లిందని, నష్టపరిహారం క్రింద రూ.40 వేల రూపాయలు ప్రభుత్వం తరఫున అందజేయాలన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించాలి
## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలి
## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 06 (లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సంబంధించిన వివిధ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్,హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ప్రసూతి, టీబీ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్య ఆరోగ్య సేవలు, 102, 108 వాహనాలు, బ్లడ్ బ్యాంక్, తదితర అంశాల గురించి కలెక్టర్ కు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, అధికారులు వివరించారు. ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించిన వివరాలతో పాటు వైద్యులు, సిబ్బంది పనితీరును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలని, సీ సెక్షన్ తగ్గించి సాధారణ ప్రసవాలు అయ్యే విధంగా చూడాలన్నారు. టీబీ నియంత్రణకు చర్యలు చేపట్టాలని, విస్తృత స్క్రీనింగ్స్ చేయాలన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ అనుమానిత స్కానింగ్ సెంటర్లపై నిఘా పెంచాలని అన్నారు. ఆరోగ్య మహిళా కేంద్రాలలో మహిళలకు అవసరమైన స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు, ఫాలో అప్ చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓపీ తక్కువగా ఉందని, ఓపి సేవలను పెంచాలన్నారు. ఎన్సీడీ స్క్రీనింగ్ వంద శాతం పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, డీసీహెచ్ఎస్ డాక్టర్ గౌతమ్ చౌహన్, టీబీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవి, అడిషనల్ డీఎంహెచ్ వో మదన్ మోహన్ రావు, డిప్యూటీ డీఎంహెచ్ వో డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ నిఖిల్, డెమో అశోక్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు,ఆర్ బీ ఎస్ కె వైద్యులు, తదితరులు పాల్గొన్నారు

## పిజి కళాశాల భవనం కేటాయింపు గర్వనీయం...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)పీజీ కళాశాల భవనానికి బడ్జెట్ కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ లకు ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఆదర్శ్ వర్ధన్ రాజు కృతజ్ఞతలు తెలిపారు.బెల్లంపల్లి నియోజకవర్గంలోని ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు డిగ్రీ అనంతరం చదువు ఆగిపోకుండా,వారి ఉన్నత విద్యకు మార్గం సుగమం చేయడానికి 39సంవత్సరాల కళాశాల చరిత్రలో మొట్టమొదటిసారిగా పీజీ కళాశాల భవనాన్ని మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు.పీజీ కళాశాలతో పాటుకాసిపేట తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్,కాలేజీ హాస్టల్ భవనానికి 2కోట్లు,పాత బెల్లంపల్లిలో అదనంగా 4తరగతి గదుల నిర్మాణానికి 60లక్షలు,చమనపల్లి మండల ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో అదనంగా 2తరగతి గదుల నిర్మాణానికి 25లక్షలు,కోనంపేట మండల ప్రజా పరిషత్ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 5లక్షలు మంజూరు చేయడం గర్వనీయమని ఆయన పేర్కొన్నారు.ఆనాటి సి ఎల్ పి నాయకులు,నేటి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిర్వహించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా 31-03-2023న బెల్లంపల్లి వచ్చిన వేళ నియోజకవర్గంలో నెలకొన్న విద్యా సమస్యలన ఆయన దృష్టికి తీసుకువెళ్లగా ఇచ్చిన మాట ప్రకారం తన హామీలు నెరవేర్చుకున్నారని పేర్కొన్నారు.నాడు భట్టి విక్రమార్కకు సమస్యలు వివరించిన వారిలోయువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రోహిత్,ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు ముద్దం శివ ప్రసాద్,నియోజకవర్గ ఉపాధ్యక్షులు చిలుముల సాయికుమార్,మండల అధ్యక్షులు అనవేణి రాజలింగు,ఉపాధ్యక్షులు రఘు,తాండూర్ మండల అధ్యక్షులు కొయ్యాడ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం
## సర్పంచ్ అంజమున్ని బాల్ రాజ్ ,
## డిప్యూటీ సర్పంచ్ శ్రీరంగాపురం నాగేష్,

ఎమ్మెల్యే ఆదేశంతో 54 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ.



లోకల్ గైడ్, పరిగి. :బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమార్థం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, సీఎం రిలీఫ్ ఫండ్ పథకంతో ఎంతో మంది నిరుపేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని నరసయ్య గూడెం గ్రామ సర్పంచి అంజమున్ని బాలరాజ్ ,డిప్యూటీ సర్పంచ్ నాగేష్ అన్నారు. పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ఆదేశంతో పరిగి మండల పరిధిలోని నరసయ్య గూడెం గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ అంజమున్ని బాల్ రాజ్ డిప్యూటీ సర్పంచ్ శ్రీరంగాపురం నాగేశ్ మద్దూరి లక్ష్మమ్మకు 54 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామస్తుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే నిరుపేదలు ఎంతో భరోసాగా భావిస్తారని వారన్నారు. ప్రభుత్వడ

## సిసి రోడ్డు నిర్మాణ పనులు
## పరిశీలించిన మాజీ కౌన్సిలర్..






బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహకారంతో 13వ వార్డు కుంట రాములు బస్తీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను టిపిసిసి ఓబీసీ సెల్ స్టేట్ వైస్ చైర్మన్ మాజీ కౌన్సిలర్ సోమవారం పరిశీలించారు.డి ఎం ఎఫ్ టి నిధులు10లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించి సంబంధిత కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు.అదేవిదంగా కాంట్రాక్టర్ తో మాట్లాడి ఎటువంటి నాణ్యత లోపం లేకుండా రోడ్డు నిర్మించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కుంట రాములు బస్తీ నివాసులు ప్రవీణ్,రాజు,రాజయ్య,విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రజా సమస్యల పరిష్కారానికి, పనిచేస్తున్న సిపిఐ కి విరాళాలు ఇవ్వండి

హనుమకొండ లో ప్రారంభించిన సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు




హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్06(లోకల్ గైడ్ న్యూస్):ప్రజా సమస్యల పరిష్కారానికే రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటా సీపీఐ కార్యక్రమాన్ని చేపట్టినట్లు, పేద ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఐ కి విరివిగా విరాళాలు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం హనుమకొండ నగరంలోని బాలసముద్రంలో ఇంటింటా సీపీఐ కార్యక్రమాన్ని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ ప్రచారాన్ని ప్రధానంగా ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడానికి చేపడుతున్నామన్నారు. ఈ ప్రచారంలో పార్టీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సాధకబాధకాలను స్వయంగా అడిగి తెలుసుకుంటారని చెప్పారు. ముఖ్యంగా పేదల ఇండ్లు, ఇండ్ల స్థలాలు, గుడిసె వాసులకు పట్టాలు, రేషన్ కార్డులు, పెన్షన్ లు, సాగునీరు వంటి స్థానిక సమస్యలపై దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులను సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యంగా ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలో ఆలస్యం జరుగుచున్నదని అన్నారు. దీంతో ప్రజలు హామీల అమలుపై ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యురాలు మండ సదాలక్ష్మి , పార్టీ నాయకులు ఎన్ ఎ స్టాలిన్, మునిగాల బిక్షపతి, ఎదునూరి వెంకట్రాజం, కొట్టేపాక రవి, యేశబోయిన శ్రీనివాస్, వేల్పుల సారంగపాణి, మాలోత్ శంకర్ నాయక్, కండె నర్సయ్య, బరిగేల కుడిస్వామి, రాజరాపు రత్నం, సలకుల స్వరూప, రాజరాపు శ్రీను, బోడిగే కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు ధర్నాలు, ర్యాలీలపై నిషేధం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 6:సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతలు కాపాడేందుకు సిటీ పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ ఎస్. రశ్మీ పెరుమాళ్, ఐపీఎస్ తెలిపారు. ఈ మేరకు ఏప్రిల్ 8 ఉదయం 6 గంటల నుండి ఏప్రిల్ 23 ఉదయం 6 గంటల వరకు నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. ఈ కాలంలో కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలంటే ముందుగా సంబంధిత ఏసిపి అనుమతి తీసుకోవాలని సూచించారు. బంద్‌ల పేరుతో సంస్థలు, కార్యాలయాలను బలవంతంగా మూసివేయించేందుకు ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు డీజే సౌండ్ వినియోగంపై కూడా నిషేధాజ్ఞలు విధించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అవసరమైతే మైక్ వినియోగానికి సంబంధిత అధికారుల అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

## ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారిస్తున్నాం.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ప్రజా వాణిలో అందిన ప్రతి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి రెవిన్యూ అధికారి డి ఆర్ ఓ సంగీత తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (56) ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా రెవెన్యూ అధికారి సంగీత కి విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ సంగీత మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ 9 , ఇతర శాఖలు - 47, మొత్తం 56 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు పటిష్ట శిక్షణ

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్06(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ కలెక్టరేట్ లో దామెర మండలం ల్యాదెల్ల లో మహిళా సంఘాలకు శిక్షణ అంశం పై డీఆర్డీవో, వి-హబ్ సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష,దామెర మండలం ల్యాదెల్లలోని పరకాల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు శిక్షణ కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ జిల్లా దామెర మండలం ల్యాదెల్ల లో మహిళలకు స్వయం ఉపాధి అందించే వివిధ శిక్షణ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై డిఆర్డిఏ, వి -హబ్ సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు. కాగా అంతకుముందు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని డి ఆర్ డి ఏ అధికారులు, వీ హబ్ ప్రతినిధులు కలిశారు. మినీ కాన్ఫరెన్స్లో త్వరలో ప్రారంభించనున్న శిక్షణ కార్యక్రమాల గురించి జిల్లా కలెక్టర్ తో సమావేశమయ్యారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో మహిళలకు త్వరలో ప్రారంభించనున్న ఫుడ్ ప్రాసెసింగ్, సారీ రోలింగ్ యూనిట్లకు శిక్షణకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించి వచ్చినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ డిఆర్డిఏ, వీహబ్ ఆధ్వర్యంలో మహిళా స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కు సంబంధించి ఎఫ్ఎస్ఎస్ఏఐ పత్రాలను తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ మేన శ్రీను, అడిషనల్ డిఆర్డిఓ వెంకటేశ్వర్లు, డీపీఎం రాజేంద్రప్రసాద్, వి -హబ్ సంస్థ సోషల్ ఇంపాక్ట్ అండ్ ఎంటర్ప్రెన్యూర్ డైరెక్టర్ జాయేద్ అక్తర్ షేక్, అసోసియేట్ డైరెక్టర్ ఊహ సజ్జా , ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో బీ ఎస్ పీ ప్రచార కరపత్రం ఆవిష్కరణ

అంబేద్కర్ జయంతి సందర్భంగా భారీ బహిరంగ సభకు సన్నాహాలు

'ఓరుగల్లు పోరు గర్జన' సభను విజయవంతం చేయాలని పిలుపు



భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాచలం పట్టణ కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో బహుజన్ సమాజ్ పార్టీ (బీ ఎస్ పీ ) జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షులు కోళ్లపూడి ప్రవీణ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఈనెల 14న హనుమకొండలో జరగనున్న 'ఓరుగల్లు పోరు గర్జన' బహిరంగ సభకు సంబంధించిన ప్రచార కరపత్రాన్ని నాయకులు ఆవిష్కరించారు. డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని బహుజనుల హక్కుల సాధన కోసం వరంగల్ జిల్లా హనుమకొండలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి తాండ్ర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, భద్రాచలం నియోజకవర్గంతో పాటు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు, పార్టీ శ్రేణులు వేల సంఖ్యలో తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలో పార్టీ బలోపేతం, రాబోయే కార్యక్రమాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా బహుజనుల గళాన్ని వినిపించేందుకు నిర్వహిస్తున్న ఈ పోరు గర్జన సభ చారిత్రాత్మకంగా నిలుస్తుందని తెలిపారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీ ఎస్ పీ జిల్లా సీనియర్ నాయకులు, మాజీ జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధార్థ పూలే, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా చరణ్, జిల్లా ఈసీ మెంబర్ కేసుపాక కృష్ణ, సీనియర్ నాయకులు కొప్పుల నారాయణ, భద్రాచలం నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు ఎస్ కే భాషా, చెన్నం మోహన్, పట్టణ అధ్యక్షులు మైనం ఉమామహేశ్వరరావు, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు కొండ ప్రమోద్, పట్టణ మండల నాయకులు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 154 దరఖాస్తులు



లోకల్ గైడ్ కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 6:ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజవాణి కార్యక్రమం లో కలెక్టరేట్ లోని సమావేశం మందిరం లో ఏర్పాటు చేసిన ప్రజవాణి లో 154 దరఖాస్తు లు వచ్చాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు ఆయా శాఖల కు సంబందించిన దరఖాస్తు లు సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే పరిష్కరించాలని అన్నారు.

## దొరపల్లి సురేష్ కి దళిత రత్న అవార్డు ప్రధానం చేశారు

బిఆర్అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 05 (లోకల్ గైడ్ ప్రతినిధి)బి ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ ఉత్సవాల కమిటీ బంజారాహిల్స్ ఘనంగా నిర్వహించారు దేవరకొండ ప్రాంత నివాసి దొరపల్లి సురేష్ కి దళిత రత్న అవార్డు ఇవ్వడం జరిగింది బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 3.లేబర్ అడ్డాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలు ఏర్పాటు చేసి వారం వారం పూల హారం అనే కార్యక్రమాన్ని గత 54 వారాలుగా నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా అవార్డు వారికి అవార్డు ప్రధాన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిటీ కో చైర్మన్ సురేందర్ బాబు డాక్టర్ అల్లి బిల్లి మహేందర్ వైస్ చైర్మన్ తాలూకా అనిల్ ఈ కార్యక్రమంలో పాల్గొని దళిత రత్న అవార్డును అందజేయడం జరిగింది ఈ వేడుకలలో దళిత రత్న అవార్డు అందుకున్న దొరపల్లి సురేష్ మాట్లాడుతూ ఈ అవార్డు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని నా బాధ్యతను మరింత పెంచిందని వారు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో దళిత బంధువులు బంధుమిత్రులు స్నేహితులు పాల్గొని అవార్డు గ్రహీత దొరపల్లి సురేష్ కు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు ఈ సభ అత్యంత ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరిగింది

## సెయింట్ జోసెఫ్ హై స్కూల్ బెస్ట్ అవైలబుల్ పథకం ద్వారా చదువుతున్న విద్యార్థుల డబ్బులు రిలీజ్




ఖమ్మం :లోకల్ గైడ్ : ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నందు ప్రజావాణి లో సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు గత నాలుగు & ఐదు సంవత్సరాల నుండి నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం కల్పించిన బెస్ట్ అవైలబుల్ పథకం ద్వారా మా పిల్లలు ఆ స్కూల్ నందు చదువుతున్నారు స్కూల్ మేనేజ్మెంట్ వారికి గత ఐదు ఆరు సంవత్సరం నుండి ప్రభుత్వం ద్వారా వారికి రావలసిన డబ్బులు రావడంలేదని 2025 - 2026 ద్యా సంవత్సరం నందు సెయింట్ జోసెఫ్ హై స్కూల్ యాజమాన్యం అప్పుడున్న పరిస్థితులను బట్టి మా పిల్లల తరఫున మా తల్లిదండ్రులకు ఫీజులు, బుక్స్, యూనిఫామ్, షూస్ కొనుగోలు చేయాలి అని చెప్పారు. అప్పుడు మేము అందరం కలిసి కలెక్టర్ వద్దకు వచ్చి విన్నవించుకోవడం జరిగింది అప్పుడు విద్య ఉన్నత అధికారులు స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి అతి త్వరలో మీ స్కూల్ కి రావలసిన పాత డబ్బులు బకాయి మొత్తం క్లియర్ చేస్తాము అని చెప్పినారు. అయినప్పటికీ తర్వాత మా పిల్లల విషయంలో స్కూలు యాజమాన్యం ఎటువంటి ఇబ్బంది పెట్టకుండా చూసుకోవడం జరిగింది. కానీ ఇప్పటివరకు ఎటువంటి పాత బకాయి ఒక రూపాయి కూడా స్కూల్ కి ఇవ్వలేదు. మరల మాకు ఈ సమస్య పునరావృతం అయ్యే అవకాశం ఉంది కాబట్టి సదరు అధికారులు మా యందు మా పిల్లల భవిష్యత్తులో దృష్టిలో పెట్టుకొని దయవుంచి స్కూలుకు రావలసిన డబ్బులు త్వరగా ఇప్పించి మా పిల్లల భవిష్యత్తు తోడ్పడగలరని పిల్లల తల్లిదండ్రులుగా తమరిని దయార్ద్ర హృదయంతో వేడుకుంటున్నాము . అనంతరం ఎస్సీ కార్పొరేషన్ డిడి కి కూడా వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మాతంగి అనిల్ కుమార్, విజయ్ కుమార్ , రాంబాబు , రామకృష్ణ , గోపి, రూప, సావిత్రి, వెంకన్న, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాసర దేవాలయ అభివృద్ధికి శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి













నిర్మల్ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 6 . (లోకల్ గైడ్): నిర్మల్ జిల్లాలోని బాసరలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం పర్యటించి, శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.225 కోట్ల వ్యయంతో అమలు చేయనున్న సమగ్ర అభివృద్ధి మాస్టర్ ప్లాన్‌కు శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా బాసరకు చేరుకోగా, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎక్సైజ్ & ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు (జిల్లా ఇన్చార్జి మంత్రి), దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎస్పీ జానకి షర్మిల తదితరులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి మనవడికి అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం సమీపంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు సమర్పించారు. దేవాలయ సమీపంలో రూ.225 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించిన ముఖ్యమంత్రి, అదనంగా రూ.200 కోట్లతో ముధోల్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి కూడా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన 'కాఫీ టేబుల్ బుక్'ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఇందులోని అంశాలను కలెక్టర్ వివరిస్తూ ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, మంత్రులకు నిర్మల్‌కు ప్రసిద్ధిగాంచిన కొయ్య బొమ్మలు, పెయింటింగ్స్‌ను జ్ఞాపికలుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు సుదర్శన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు పవార్ రామారావు పటేల్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, వెడ్మ బొజ్జు పటేల్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, నిర్మల్, బైంసా మున్సిపల్ చైర్మన్లు అప్పాల కావ్య, దత్తాత్రి, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\